ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు | fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM 12-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 312, పేజీలు : 12 వెల : 6.50

తెలంగాణ నుంచి ఏపికి వచ్చిన వారి
**స్థానికత పదేళ్లకు పొడిగింపు**
2లో

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి జనసేన కసరత్తు**

## ఇంటి ముంగిటే

# పేదలకు వైద్యం

**250 మంది ప్రత్యేక వైద్యులు వాకిన్ ఇంటర్వ్యూల ద్వారా నియామకం**

**రూ. 125 కోట్లతో కర్నూలులో రాష్ట్రస్థాయి కేన్సర్ ఆసుపత్రి: సిఎం జగన్**



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** పేదవాళ్ళకు నాణ్యమైన ఆధునిక వైద్యాన్ని ఇంటి ముంగిటనే అందించేందుకు తమ ప్రభుత్వం కార్యాచరణను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న అనేక సంస్కరణల అమలుపై సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నతాధికారులకు కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసారు.ఈ సందర్భంగా అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో వైద్యాధికారులు, పారా మెడికల్ వైద్య సిబ్బందిని సుమారు 48వేలవరకు నియమిస్తున్నట్లు తెలిపారు. పల్లెలు, పట్టణాలు,నగరాల్లో అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యనిపుణత(స్పెషలిస్టు)గల డాక్టర్లను నియమిస్తున్నారు.వీరిని పూర్తిగా ఒప్పంద పద్ధతిన తీసుకుంటారు. పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు నెలకు రూ.1.30లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు నెలకు రూ.2లక్షలు, గిరిజన ప్రాంతాల్లో పని చేసే వైద్యులకు రూ.2.50లక్షలు అందిస్తారు.వైద్యులు డిమాండ్ చేసిన మేరకు వేతనాన్ని ఇవ్వాలని నిర్ణయించినట్లు సిఎం జగన్ వెల్లడించారు. వైద్యులకు వారికి ఎంత జీతం కావాలో అడిగే అవకాశం కల్పించారు.ఈ నెల 14 నుండి ఉదయం 10గంటల నుంచి అన్ని స్థాయిల పోస్టులకు నేరుగా మౌఖిక పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఈ పోస్టుల భర్తీకి సంబంధించి గరిష్ట వయోపరిమితిని 70 ఏళ్ల నిర్ణయించారు.

జనరల్ మెడిసిన్‌లో 51 మంది,రేడియాలాజీలో 34 మంది, అనస్థీషియాలో 34మంది, గైనకా లాజీలో 32మంది, ఈఎన్‌టిలో 14 మంది, ఆప్తాల్మాలజీ 16,పిడియాట్రిక్ (పిల్లల) వైద్యంలో 29 మంది, జనరల్ సర్జరీ విభాగంలో 20మంది, పాథాలాజీలో 7గురిని, డెర్మటాలాజీలో ముగ్గురు, ఎముకల వైద్య విభాగంలో 10మంది,ఫోరెన్సిక్ వైద్యంలో ఇద్దరిని, మైక్రోబయాలాజీలో ఒక్కరి వైద్యులను నియమిస్తారు.ఈ పోస్టుల కోసం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఈ నెల 14వ తేది ఉదయంనుంచి వాకిన్ ఇంటర్వ్యూలు ఆరంభ మవుతాయి. తొలిరోజు జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలాజీ, మైక్రో ≫11



ఆదివారం నాగ్‌పూర్‌లో వందేభారత్ రైలు ప్రారంభించి ప్రయాణీకులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## ఆరో వందేభారత్ రైలు

**నాగ్‌పూర్‌లో ప్రారంభించిన ప్రధాని మోడీ**

**ముంబయి, డిసెంబరు 11:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ మధ్య ఆరవ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. మహారాష్ట్ర, గోవా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం మోడీ నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, రాష్ట్రగవర్నర్ భగత్‌సింగ్ కోష్యారీ, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు ప్రధాని ≫2

తుఫాను ప్రాంతాలకు
## భారీ సాయం

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారానికి నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**

**విజయవాడ, డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల బాధితులకు సహాయక చర్యలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహకారంతో పాటు,నిత్యావసర వస్తువులను అందించేందుకు వీలుగా నిధులను విడుదల చేసింది. మండూస్ తుఫాను ఆరు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ తుఫాను కారణంగా ఈదురు గాలులతో కూడిన భారీవానలకు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప తదితర జిల్లా భారీ నష్టం జరిగింది. తుఫాను కారణంగా కురిసిన భారీవర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల అరటితోటలు, ఇతర పంటలకు తీవ్ర నష్టం జరిగింది,లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొన్నిచోట్ల పాక్షికంగా వానలకు నాని ఇళ్లు దెబ్బతిన్నాయి. కడప జిల్లా ఒంటిమిట మండలంలో ఒక ఇళ్లు కూలిపోవడంతో పద్మావతి అనే మహిళ మరణించింది.ఈ కుటుంబానికి ప్రభుత్వం భారీగా నష్టపరిహారాన్ని అందించనున్నది.వర్షంతో నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం పునరావాసం కల్పించింది. పునరావాస శిబిరాల్లో మంచి ఆహారంతో పాటుగా పలు మౌలిక సదుపాయాలు కల్పించారు.ఈ శిబిరాల్లో ఆశ్రయం పొందిన వారికి వర్షం తగ్గుముఖం పడుతుండటంతోను,వరద నీరు ≫2








సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన మంత్రి ఉషాశ్రీచరణ్, జెసి కేతన్‌గార్గ్, ఎమ్మెల్యేలు

## తుఫాను బాధితులకు సత్వర సాయం అందించండి

### చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పెద్దిరెడ్డి

**అనంతపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో:** తుఫానుబాధితప్రజలకు సత్వరమే సాయం అందించాలని చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. మండూస్ తుఫాను కారణంగా రాయలసీమ జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మూడు జిల్లాల కలెక్టర్లతో మంత్రులతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీ చరణ్‌లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతోపాటు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మంజుల, ఉర్దూ అకాడమి చైర్‌పర్సన్ నదీమ్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారివారి జిల్లాల నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీశా, చిత్తూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ..పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు వెంటనే రూ.1000 ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించాలన్నారు. పంట నష్టం, పశు నష్టంతోపాటు ఇతర ఆస్తినష్టం వివరాలు నమోదు చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్‌అంతరాయం లేకుండాచూడాలని, దెబ్బతిన్న రోడ్లను తాత్కాలిక మరమ్మత్తులకు బదులుగా శాశ్వత పునరుద్ధరణ చేపట్టాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించారు. మండూస్ తుఫానులో అధికారులు అప్రమత్తంగా పనిచేశారని అభినందించారు.

# సుస్థిర అభివృద్ధే మా అజెండా

## దేశానికి షార్ట్‌కట్ రాజకీయాలు పనికిరావు

### నాగ్‌పూర్ పర్యటనలోప్రధానిమోడీ

**నాగ్‌పూర్, డిసెంబరు 11:** దేశానికి షార్ట్‌కట్ రాజకీయాలు అవసరంలేదని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలే అవసరమవుతాయని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు దేశ ఆర్థికవ్యవస్థను విచ్ఛిన్నంచేసే కుట్రలుచేస్తున్నాయని అన్నారు. 75 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం జరిగినసభలోప్రధాని మాట్లాడుతూ సంకుచిత విధానాలు అభివృద్ధి ప్రణాళికల్లో చూపిస్తే పరిమిత అవకాశాలే అందుబాటులోకి వస్తాయని మోడీ గుర్తుచేసారు. గడచిన ఎనిమిదేళ్లలో దేశంలో మౌలికవనరుల వృద్ధి మానవతా దృక్పథంతోకూడా జరిగింది ఉందని అన్నారు. నాగ్‌పూర్ ముంబై సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టును ప్రారంభించారు. ఈప్రాజెక్టుద్వారా నాగ్‌పూర్‌నుంచి నేరుగా అహ్మద్‌నగర్ జిల్లాలతోని షిరిడి నగరాన్ని అనుసంధానంచేస్తుంది. అలాగే నాగ్‌పూర్ బిలాస్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలును కూడా ప్రారంభించారు. నాగ్‌పూర్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించిన మోడీ అక్కడే అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థను కూడా ప్రారంభించారు.

అభివృద్ధిచెందిన భారత్ అంటేనే సమిష్టికృషితో సాధ్యం అవుతుందని, శక్తి, ప్రగతి, అభివృద్ధి అన్ని రాష్ట్రాల్లోను జరగాలన్నదే తమ అభిమతమన్నారు. ఎప్పుడైతే సంకుచిత స్వభావం వచ్చిందో అభివృద్ధిలో పరిమిత అవకాశాలు లక్ష్యాలు సాధించగలుగుతామని మోడీచెప్పారు. గడచిన ఎనిమిదేళ్లలో సబ్‌కా సాత్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదంతో ప్రజల వైఖరిని, ఆలోచనా విధానాలను కూడా సానుకూలంచేసుకోగలిగామని అన్నారు. అభివృద్ధి లక్ష్యసాధనలోభాగంగానే నాగ్‌పూర్‌లో ప్రాజెక్టులు ప్రారంభించామని, కొన్నింటికి శంకుస్థాపనలుచేసామన్నారు. షార్ట్‌కట్ రాజకీయాలు అవలంభించే నాయకులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు చెల్లించేసొమ్మును దోచుకునే వ్యక్తులను కంటకనిపెట్టాలని, కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చేవారిని నమ్మవద్దంటూ పిలుపునిచ్చారు. దేశం అభివృద్ధి షార్ట్‌కట్ రాజకీయాలవల్ల సాధ్యం కాదని ఆయన చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తున్నాయని, ప్రజలను పక్కదారిపట్టిస్తున్నాయని ఇలాంటి పార్టీలు, రాజకీయనేతల భరతం పట్టాలని ఆయన అన్నారు.అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు కూడా సుస్థిర అభివృద్ధిపై లక్ష్యం పెట్టాలని ఇలాంటి షార్ట్‌కట్ రాజకీయాలు మానుకోవాలని సూచించారు. సుస్థిర అభివృద్ధితోనే మీరు ఎన్నికల్లో గెలవగలుగుతారన్నారు. అంతకుముందు పన్నుచెల్లింపుదారుల సొమ్ము అవినీతితో వృథాగా మారిందని, వోటుబ్యాంకు రాజకీయాలు కూడా తోడయ్యాయని అన్నారు. తమ ప్రభుత్వం ఆదునిక మౌలిక వనరులతో కూడిన అభివృద్ధి, భవిష్యత్ నిర్దేశిత ప్రాజెక్టులను చేపడుతోందని అన్నారు.

ముందున్న ప్రభుత్వాలను మోడీ విమర్శిస్తూ మూడుదశాబ్దాలపాటు గోసిఖుర్గ్ డ్యామ్‌ప్రాజెక్టును జాప్యం చేసారనిఅన్నారు. డబుల్ ఇంజన్‌ప్రభుత్వం రాగానే గోసిఖుర్గ్‌ప్రాజెక్టును పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి బిజెపి ప్రధాన లక్ష్యమని, సుస్థిర అభివృద్ధి కారణంగానే గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో గెలిచామని మోడీ పేర్కొన్నారు. ఆయుష్‌మాన్ భారత్ స్కీం సామాజిక మౌలికవనరుల వృద్ధిలో కీలకమని, జన్‌ధన్‌యోజన ఆర్థికమౌలికవనరుల వృద్ధిలో కీలకమని అన్నారు. ఆదివారం సంకష్టచుర్థి అని అన్ని మంచిపనులు కూడా గణేశుని ప్రార్థనతోనే ప్రనారంభం అయ్యాయని చెప్పిన మోడీ ఈసందర్భంగా టేక్డి గణపతి బాప్పాకు ప్రణామాలు అని పేర్కొన్నారు. నాగ్‌పూర్ మెట్రోరైల్‌ప్రాజెక్టును ప్రారంభించి రైలులో కొద్దిదూరం ప్రయాణించారు. జీరోమైలునుంచి ఫ్రీడమ్ పార్క్‌వరకూ ఆ తర్వాత ఖాప్రి స్టేసన్లవరకూ ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్భంగా ఎయిమ్స్ విద్యార్థులతోకూడా ముఖాముఖి నిర్వహించారు. రైల్వేప్రాజెక్టులో జీరోమైల్ స్టేషన్‌వద్ద ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించారు. హిందూ హృదయ సమారత్ బాలాసాహెబ్‌థాకరే మహారాష్ట్ర సమృద్ధి మహామార్గ్ అని ఈ మెట్రోరైలుకు పేరుపెట్టారు. మొత్తం 701 కిలోమీటర్ల నిడివికలిగిన ఈప్రాజెక్టు మొదటిదశ 520 కిలోమీటర్లపొడవున ఉంది. అలాగే నాగ్‌పూర్, అజ్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ఆయన శంకుస్థాపనచేసారు. నాగ్‌పూర్‌స్టేషన్‌లో పార్కింగ్, సీటింగ్ కెపాసిటీ, వేచి ఉండే విశాల ప్రాంగణాలు తయారవుతాయి. 30 లిఫ్టులు, 31 ఎస్కలేటర్లు కూడా ఏర్పాటుచేస్తూ అంతర్జాతీయ స్థాయికి వృద్ధిచేస్తున్నట్లు రైల్వే అధికారులు మోడీకి వివరించారు. నాగ్‌పూర్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వన్ హెల్త్, నాగ్‌నదీ కాలుష్య నివారణ ప్రాజెక్టుకుకూడా ఆయన శంకుస్థాపనచేసారు. అలాగే రిమోట్‌తో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్)ను చంద్రాపూర్‌లో ప్రారంభించారు. సెంటర్‌ఫర్ రీసెర్చి మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్ ఆఫ్ హెమోగ్లోబినోపథీస్ సంస్థనుకూడా వర్చువల్‌గా ప్రారంభించారు.



ఆదివారం నాగపూర్‌లో కళాకారులతో కలిసి ధోలి వాయిస్తున్న ప్రధాని మోడీ

## విజయవాడలో వేలాది మంది విద్యార్థుల 5కె,10కె రన్

**విజయవాడ,డిసెంబర్11, ప్రభాతవార్తప్రతినిధి:** నడక ప్రాధాన్యత,క్యాన్సర్ సహా వివిధ సంక్లిష్ట వ్యాధుల నియంత్రణ అంశాలను వివరిస్తూ విజయవాడ వేలమంది విద్యార్థులు 5కె,10కె రన్ నిర్వహించారు. విద్యార్థులు డ్రమ్స్, డప్పు వాయిద్యాలను వాయిస్తూ ఈ పోటీలో పాల్గొన్నారు.మంచి ఆరోగ్యానికి నడక మంచిదని వారు నినాదాలు చేసారు.నిత్యం ఉదయం,సాయంత్రం పూటల్లో వెసులుబాటు సమయాల్లో నడకను నిర్వహించాలని వారు ఈ సందర్భంగా వెల్లడించారు.కేన్సరే కాదు ఎలాంటివైద్యమైనా ఆత్మస్థయిర్యంతో ఎదుర్కోవాలని,మంచి చికిత్సతో నివారణ పొందాలని వారు వెల్లడించారు.విజయవాడ నగర శివారుల్లో మణిపాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈరన్స్‌ను నిర్వహించారు.ఈ రన్స్‌లో సుమారు నాలుగువేల మంది విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నట్లు ఆ ఆస్పత్రి సంచాలకులు సుధాకర్ తెలిపారు.పలు రకాల వ్యాధుల నివారణకు రన్ చక్కటి ఔషధంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఒక ఈవెంట్‌గా ఈ రన్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ రన్ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే తగిన శారీరక వ్యాయమం ఉంటే ఈ జబ్బులు దరి చేరవన్నారు.నడక,మంచి ఆహారం తీసుకోవడం ఆరోగ్యాన్నిస్తోందన్నారు.ఈవెంట్‌లో విజేతలకు ఆయన బహుమతులు అందించారు.

## భారీ సాయం

≫ తీయటంతో వారి ఇళ్లకు సురక్షితంగా చేర్చే పనిలో అధికారులు పడ్డారు.బాధిత కుటుంబాలకు వారికి కలిగిన నష్టాన్ని అనుసరించి రూ.1000 నుంచి గరిష్టంగా రూ.2000లు అందిస్తున్నారు.వారికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి బాధిత కుటుంబాలకు 25కిలోల బియ్యం,కేజీ కందిపప్పు, చింతపండు, ఉప్పు, లీటరు వంట నూనె, కారం, పసుపు వంటి వస్తువులు అందిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్యసహాయక చర్యలు చేపట్టారు.వరద తీసిన నివాసిత ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లుతున్నారు.మూడు రోజుల పాటు మండూస్ తుఫాను ప్రజాజీవనానికి ఇబ్బంది కలిగించింది.ఆయా జిల్లాల్లోని నగరాల్లో జనం తుఫానుత ఇబ్బందులు పడ్డారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. ఇళ్లలోకి నీరు రావడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడ్డారు.అధికారులు వారికి అవసరమైన సహాయక చర్యలు అందించడంతో పాటుగా వరద తగ్గుముఖం పట్టేంత వరకు పునారావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించారు.వరద తగ్గుముఖం పట్టిన తరువాత వారందరిని వారి ఇళ్లకు తరిస్తున్నారు.ఈ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా శెలవులు ప్రకటించిన విద్యాసంస్థలు సోమవారం నుంచి తెరుచుకుంటాయి, తుఫాను సహాయక చర్యలపై సిఎం జగన్ తరచు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు,తుఫానుకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని తక్షణం అంచనా వేసి,బాధిత రైతులకు ఈనెల్లోనే నష్టపరిహారం అందించాలని సీఎం జగన్ అధికారులను అందించారు.పడిపోయిన చెట్లను తొలిగించాలని ఆదేశించారు.


**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:11/12/22

DAY - SINGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 749355
2nd Prize Rs.7000/- 66992
3rd Prize Rs.3500/-
04243 09498 12452 14129 21681
29931 33199 42407 43113 76661
4th Prize Rs.200/-
0083 1332 3436 6494 7963 8561 8782
9109 9239 9704
5th Prize Rs.100/-
0346 0884 0901 1050 1707 1708 3035
3804 4029 7542
6th Prize Rs.50/-
0001 0978 2494 3970 6024 7669 9202
0105 1072 2801 4288 6213 7741 9349
0153 1298 2899 4311 6288 7754 9480
0325 1322 2966 4383 6382 7845 9488
0369 1375 3083 4627 6464 7941 9585
0476 1647 3100 4764 6523 7975 9711
0504 1676 3118 4795 6638 8192 9803
0755 1742 3383 4895 6740 8443 9822
0804 1883 3431 5024 6862 8453 9841
0849 1975 3458 5111 6975 8653 9883
0868 2016 3512 5322 7016 8794
0907 2138 3537 5491 7072 8870
0934 2160 3632 5522 7213 8893
0939 2291 3842 5720 7365 9064
0957 2400 3933 5998 7606 9179

DAY - KUIL SERIES Dr No:164
1st Prize Rs.100000/- 958632
2nd Prize Rs.7000/- 29152
3rd Prize Rs.3500/-
00320 05324 18814 55984 56574
59531 72535 84098 87171 88250
4th Prize Rs.200/-
1119 1572 4484 4673 4679 5269 5332
6127 7100 9142
5th Prize Rs.100/-
2707 3194 3253 5385 6161 6297 6614
7372 7659 9538
6th Prize Rs.50/-
0193 1618 2947 4588 6026 7106 8952
0328 1690 3062 4656 6148 7127 9248
0330 1709 3070 4690 6176 7222 9343
0422 1818 3216 4834 6178 7317 9353
0509 1856 3230 4897 6376 7592 9372
0582 1952 3249 4957 6378 7660 9670
0933 2026 3544 5052 6406 7680 9687
0957 2035 3643 5059 6450 7969 9837
1149 2092 3661 5204 6457 8069 9887
1165 2107 3705 5343 6461 8117 9890
1183 2283 3856 5353 6616 8119
1318 2417 3976 5430 6617 8186
1501 2518 4059 5487 6618 8278
1549 2742 4375 5687 6926 8529
1560 2782 4431 6001 6927 8894

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:11/12/22

DAY - ROSA SERIES Dr No:164
1st Prize Rs.100000/- 647471
2nd Prize Rs.7000/- 96311
3rd Prize Rs.3500/-
09781 23145 36925 41162 41375
49673 52567 70673 81870 91384
4th Prize Rs.200/-
0261 0742 1072 1335 1959 3512 3978
6251 6255 9368
5th Prize Rs.100/-
0243 0682 1068 3383 3405 4244 4425
7546 7680 9657
6th Prize Rs.50/-
0064 1357 3281 4409 6565 8064 9463
0121 1640 3300 4417 6574 8282 9496
0139 1673 3348 4460 6625 8354 9576
0250 1697 3497 4528 6664 8369 9597
0295 1740 3544 4959 6709 8377 9613
0766 1770 3638 5026 6926 8418 9663
0842 1884 3672 5149 7020 8636 9762
0931 2222 3688 5324 7262 8639 9800
0983 2228 3701 5413 7339 8758 9860
1029 2287 3872 5420 7397 8772 9871
1089 2514 4074 5965 7472 9166
1119 2786 4112 6191 7661 9272
1136 2940 4337 6282 7736 9293
1271 2977 4373 6389 7923 9372
1353 3156 4397 6391 8062 9377

DAY - DEER SERIES Dr No:164
1st Prize Rs.100000/- 415163
2nd Prize Rs.7000/- 43631
3rd Prize Rs.3500/-
02064 02876 52838 56938 57676
66043 68660 76691 79822 85815
4th Prize Rs.200/-
0002 0037 1408 2252 4973 6620 6795
7295 7892 8040
5th Prize Rs.100/-
0136 1032 3178 3651 3723 4103 6467
7234 8197 9957
6th Prize Rs.50/-
0068 2203 4165 5127 6535 7964 9051
0466 2347 4269 5406 6574 7970 9203
0640 2580 4340 5473 6818 8086 9318
0782 2749 4351 5475 6848 8097 9549
0798 2801 4397 5492 6855 8314 9552
0981 2888 4556 5522 6869 8426 9601
1162 3008 4566 5559 6892 8503 9629
1175 3052 4577 5749 6975 8523 9631
1448 3136 4758 6025 7039 8543 9890
1653 3184 4760 6081 7051 8572 9995
1748 3376 4853 6126 7302 8636
1757 3568 4930 6256 7430 8670
1776 3634 4935 6272 7528 8752
1956 3825 4938 6284 7704 8916
2008 3978 5081 6310 7809 9015

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:11/12/22

DAY - THANGAM SERIES Dr No:164
1st Prize Rs.100000/- 851324
2nd Prize Rs.7000/- 36966
3rd Prize Rs.3500/-
02888 06555 10720 27020 72028
79108 80266 84390 85234 92544
4th Prize Rs.200/-
0429 0879 2679 2945 3154 5447 6218
8476 8592 8991
5th Prize Rs.100/-
0206 1561 2029 4038 4319 6957 7263
7953 7964 9585
6th Prize Rs.50/-
0215 1960 3404 4751 5989 7565 9136
0700 2048 3418 4808 6176 7608 9178
0953 2376 3468 4894 6183 7658 9333
0964 2417 3612 4957 6263 7933 9537
0976 2532 3650 5268 6289 8066 9639
1059 2668 3865 5320 6527 8390 9646
1060 2752 4045 5489 6532 8438 9651
1173 2758 4138 5616 6653 8544 9806
1195 2922 4150 5762 6660 8673 9838
1440 3003 4228 5794 6805 8682 9963
1522 3079 4307 5813 6985 8895
1758 3114 4478 5863 7074 8961
1808 3145 4541 5878 7105 8969
1820 3262 4685 5936 7353 9040
1862 3392 4703 5954 7429 9067

DAY - VAIRAM SERIES Dr No:23
1st Prize Rs.50000/- 256487
2nd Prize Rs.7000/- 81790
3rd Prize Rs.3500/-
13511 20662 21746 23863 48609
59745 78670 81197 90113 99489
4th Prize Rs.200/-
2318 2335 2442 2581 2627 3016 5079
5095 6734 9679
5th Prize Rs.100/-
2548 2705 3915 4423 4664 5028 6394
6923 7592 9921
6th Prize Rs.50/-
0081 1842 3506 4677 6266 7366 9509
0086 1901 3508 4680 6317 7507 9635
0341 1921 3648 4718 6405 7717 9674
0504 2271 3703 5153 6420 7967 9705
0637 2275 3720 5277 6491 8272 9731
0775 2337 3727 5348 6542 8290 9800
0797 2466 4131 5386 6623 8375 9846
0798 2655 4207 5688 6874 8772 9918
0901 2727 4266 5729 6879 9018 9970
0923 2824 4373 5782 6889 9189 9998
1187 2919 4450 5815 6983 9252
1488 3127 4603 5863 7078 9369
1588 3262 4612 5986 7202 9394
1599 3398 4614 6113 7295 9397
1708 3451 4667 6140 7345 9475

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:11/12/22

DAY - NALLANERAM SERIES Dr No:164
1st Prize Rs.50000/- 915800
2nd Prize Rs.7000/- 28980
3rd Prize Rs.3500/-
01777 12494 55069 68991 70542
75013 78502 95379 98758 99065
4th Prize Rs.200/-
0056 1454 1990 2896 3212 4721 5137
5451 7478 9541
5th Prize Rs.100/-
2385 3222 4095 4190 5239 6758 7916
8509 9601 9633
6th Prize Rs.50/-
0000 2243 3898 4810 5510 7441 9009
0070 2514 3913 4872 5545 7632 9198
0101 2518 3923 4873 5605 7648 9320
0161 2564 3939 4938 5647 7749 9324
0381 2715 3970 5027 5781 7849 9384
0390 2729 4023 5059 6025 8025 9501
0534 3153 4233 5092 6646 8267 9553
0577 3219 4264 5104 6661 8327 9555
0578 3229 4311 5112 6780 8363 9680
0686 3275 4414 5128 6791 8470 9845
0740 3568 4461 5139 6891 8498
0867 3665 4487 5155 7030 8657
1609 3706 4595 5235 7126 8828
1693 3712 4601 5341 7190 8889
2039 3860 4657 5497 7269 8992

DAY - MANI SERIES Dr No:23
1st Prize Rs.50000/- 849440
2nd Prize Rs.7000/- 74669
3rd Prize Rs.3500/-
01061 03554 04785 07483 07926
16921 23798 24510 45675 93964
4th Prize Rs.200/-
0125 0375 1152 4832 4856 6883 7275
8135 9021 9312
5th Prize Rs.100/-
2248 2571 2720 3205 3521 4951 5309
6286 7742 8430
6th Prize Rs.50/-
0122 1851 3395 5176 6402 7721 9270
0173 2012 3417 5248 6562 7725 9370
0348 2032 3551 5252 6812 7896 9447
0445 2221 3689 5327 6896 8013 9451
0574 2229 3915 5374 7002 8083 9612
0594 2363 3989 5414 7117 8094 9632
0652 2371 4003 5528 7218 8180 9822
0789 2652 4224 5545 7326 8255 9919
0799 2829 4423 5582 7479 8300 9941
0940 2929 4621 5791 7500 8363 9946
1072 2936 4648 5896 7502 8389
1182 2960 4739 6005 7552 8719
1370 3247 4847 6241 7605 9105
1373 3304 4922 6311 7631 9176
1677 3321 5165 6374 7666 9262

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:11/12/22

DAY - KUMARAN SERIES Dr No:164
1st Prize Rs.50000/- 759370
2nd Prize Rs.7000/- 27992
3rd Prize Rs.3500/-
19339 20460 27605 41448 55689
56197 61061 75159 82572 90842
4th Prize Rs.200/-
0224 1091 2409 3290 3387 5039 5113
6649 7080 9295
5th Prize Rs.100/-
1846 3794 3927 4058 5380 6570 7430
8161 9582 9698
6th Prize Rs.50/-
0354 2034 3284 4944 6508 8031 9316
0612 2194 3330 5018 6617 8135 9371
0757 2236 3494 5235 6657 8237 9452
0883 2319 3514 5311 6696 8482 9537
0983 2414 3631 5512 7160 8541 9622
0985 2466 3637 5650 7275 8586 9658
1033 2500 3828 6037 7377 8590 9683
1198 2506 3902 6075 7720 8619 9724
1204 2574 3913 6096 7723 8633 9898
1216 2580 4410 6118 7730 8663 9942
1287 2738 4514 6129 7734 8690
1310 2957 4750 6136 7780 8919
1763 3193 4768 6209 7841 9081
1909 3245 4808 6300 7949 9149
1917 3256 4837 6357 7952 9221

DAY - VISHNU SERIES Dr No:164
1st Prize Rs.50000/- 653812
2nd Prize Rs.7000/- 37137
3rd Prize Rs.3500/-
05305 17285 21595 36664 37341
44457 50583 53133 77784 95036
4th Prize Rs.200/-
0595 1040 2944 6408 6438 7005 7548
7862 9028 9778
5th Prize Rs.100/-
1024 1044 2892 4818 5420 6657 8964
8996 9001 9135
6th Prize Rs.50/-
0103 1365 2858 4542 6653 7634 9104
0149 1438 3039 4546 6816 7791 9173
0347 1830 3121 4704 6869 7892 9233
0350 1832 3368 5035 6908 8063 9310
0501 1854 3403 5281 6949 8112 9408
0571 2013 3463 5450 7272 8223 9468
0750 2095 3481 5714 7277 8250 9615
0794 2136 3609 5775 7296 8263 9725
0815 2219 3808 5850 7361 8270 9750
0872 2258 4142 6135 7387 8530 9890
0925 2378 4145 6147 7438 8620
1098 2501 4153 6331 7442 8707
1172 2591 4376 6426 7468 8734
1219 2630 4490 6464 7492 8944
1266 2683 4527 6565 7573 8962

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:11/12/22

SWARNALAXMI SERIES Dr No:164
1st Prize Rs.50000/- 735725
2nd Prize Rs.7000/- 57750
3rd Prize Rs.3500/-
13549 13960 24564 35439 46156
57213 68406 79417 81703 92697
4th Prize Rs.200/-
0553 2616 3610 4056 5948 6058 6633
7887 8303 9628
5th Prize Rs.100/-
0393 3039 4241 5800 6626 7023 7060
7472 9254 9703
6th Prize Rs.50/-
0010 1442 2952 4568 5226 7479 8532
0131 1563 3002 4599 5316 7508 8567
0334 1573 3291 4694 5372 7520 8604
0351 1728 3312 4696 5450 7534 8739
0394 1742 3682 4741 5566 7635 8835
0400 1776 3697 4882 5609 7679 9152
0588 1816 3928 4935 5851 7718 9260
0604 1838 4185 4936 6204 7730 9384
0677 1942 4215 5007 6219 8012 9577
0709 2149 4219 5039 6753 8019 9949
0977 2359 4290 5089 6759 8136
0981 2510 4415 5114 6873 8366
1123 2535 4479 5153 6922 8393
1173 2845 4520 5185 7087 8474
1379 2861 4535 5186 7343 8524

DAY - LION SERIES Dr No:23
1st Prize Rs.50000/- 178449
2nd Prize Rs.7000/- 89661
3rd Prize Rs.3500/-
12450 23299 45179 45916 56356
56835 67492 78592 89428 91272
4th Prize Rs.200/-
1008 2158 3000 3022 6859 6960 7287
7479 7536 7762
5th Prize Rs.100/-
0389 1955 2130 2183 2942 3134 3428
4447 4560 5288
6th Prize Rs.50/-
0172 1531 2792 4540 5931 6767 8582
0292 1675 3002 4541 5976 6927 8690
0347 1741 3086 4599 6042 6928 8706
0356 1752 3198 5056 6078 7133 8711
0448 1772 3304 5062 6128 7191 8837
0680 1891 3494 5063 6269 7364 8952
0820 1897 3539 5163 6366 7605 9294
0850 2052 3559 5267 6456 7683 9489
0857 2087 3788 5284 6503 8012 9662
1033 2127 3846 5546 6548 8159 9968
1081 2274 4094 5589 6676 8166
1227 2297 4253 5677 6682 8292
1242 2332 4284 5688 6700 8506
1419 2413 4390 5839 6725 8548
1497 2672 4495 5890 6766 8553


## ఆరో వందేభారత్ రైలు

≫మోడీకి స్వాగతం పలికారు. అనంతరం వందేభారత్ రైలుకు జెండా ఊపి ప్రధాని ప్రారంభించారు. నాగ్‌పూర్‌లో మెట్రో మొదటి దశను ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. ఫ్రీడమ్ పార్క్ స్టేషన్‌లో టికెట్ కొనుగోలు చేసిన ప్రధాని ఖాప్రీ వరకు మెట్రోలో ప్రయాణించారు. ట్రైన్ లోపల విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. రూ.6,700 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఫేజ్ 2 పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వన్ హెల్త్, నాగ్ రివర్ పొల్యూషన్ అబెట్‌మెంట్ ప్రాజెక్ట్‌లకు ప్రధాని శంకుస్థాపన చేస్తారని పిఎంవో ఓ ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ అండ్ కంట్రోల్ ఆఫ్ హిమోగ్లోబినోపతిని ప్రారంభిస్తారని వివరించింది.

## కేన్సర్‌ను ఎదుర్కొనే దిశలో అనేక నూతన ఆవిష్కరణలు

### 'మినిమల్లీ ఇన్వేసివ్ కేన్సర్ సర్జరీ' పుస్తకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనే దిశలో అనేక నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు.ప్రాథమిక స్థాయిలో కేన్సర్‌ను గుర్తించగలిగితే నివారణ సుళువైన మార్గమన్నారు.ఆదివారం అసోషియేషన్ ఆఫ్ మినిమల్ యాక్సెస్ సర్జన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన "ఎ డే విత్ మాస్టర్ ఇన్ సర్జరీ డాక్టర్ పళనివేలు" కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు."మినిమల్లీ ఇన్వేసివ్ క్యాన్సర్ సర్జరీ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ ఎక్కువగా మరణాలకు కేన్సర్ కారణంగా మారిందని, ధూమపానం, మద్యపానంతో సహా పర్యావరణ పరిస్థితులు కుడా కేన్సర్‌కు ప్రధాన కారణంగా ఉందన్నారు.నిరుపేదల వైద్యానికి ఉపకరించేలా పళనివేలు రూపొందించిన ఆధునిక శస్త్ర చికిత్సా పద్ధతులు అందరికి అందుబాటులో ఉండాలన్నారు.ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బీసీ రాయ్ జాతీయ అవార్డును రెండుసార్లు అందుకున్న డాక్టర్ పళనివేలు ఘనత వైద్యరంగమంతా గర్విస్తోందన్నారు. క్యాన్సర్‌లో పరిశోధనలు చేయడం,వైద్యులకు శిక్షణ అందించడం,పేద ప్రజలను సంరక్షించడం,ఆధునిక ఆరోగ్య సంరక్షణ పొందలేని రోగులకు ఉచితంగా కేన్సర్ శస్త్ర చికిత్సలు చేయడం కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి పళనివేలు ఎందరికో ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ఇటీవల డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైనెన్స్ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాత గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,క్యాన్సర్ సర్జన్ డాక్టర్ పళినివేలు గౌరవార్ధం అసోషియేషన్ ఆఫ్ మినిమల్ యాక్సెస్ సర్జన్స్ ఇండియా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా,డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉపకులపతి ఆచార్య శ్యామ్ ప్రసాద్,జీఇఎం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ పళనివేలు, డాక్టర్ వర్గేష్, డాక్టర్ రెహమాన్,డాక్టర్ నరేంద్రరెడ్డి, డాక్టర్ పట్టాభి రామయ్య తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ నుంచి ఎపికి వచ్చిన వారి స్థానికత పదేళ్లకు పొడిగింపు

### ఎపి విజ్ఞప్తి మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారి స్థానికతను పదేళ్లకు పొడిగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజా ఉత్తర్వులు జారీ చేశారు. విభజన తర్వాత తెలంగాణ నుంచి ఏపీకి తరలి వచ్చిన వారికి విద్య,ఉద్యోగాలకు సంబంధించి ఏడేళ్ల పాటు స్థానికతను కల్పించారు. ఈ మేరకు 2014లో అప్పటి రాష్ట్రపతి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఏడేళ్ల గడువు పూర్తి కావడంతో,స్థానికతను మరో మూడేళ్లు పొడిగించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత ఆదేశాల్లో సవరణలు చేశారు. మరో మూడేళ్ల పాటు స్థానికత అమల్లో ఉండేలా తాజా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది

### తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి

## జనసేన కసరత్తు

### 32 నియోజకవర్గాల్లో కార్యనిర్వాహకుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు11:** తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ తీవ్రంగా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో పోటీ చేసేందుకు సిద్దంగా ఉండాలని ఇటీవల ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ స్పష్టం చేశారు. పవన్ ఆదేశాల మేరకు ప్రస్తుతానికి 32 నియోజకవర్గాల్లో కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సనత్‌నగర్‌కు మండపాక కావ్య, జూబ్లీహిల్స్‌కు ఎస్.రమేశ్, ముషీరాబాద్‌కు బిట్ల రమేశ్, కత్బుల్లాపూర్‌కు నందగిరి సతీశ్, కూకట్‌పల్లికి నడిగడ్డ నాగేంద్రబాబు సహా మంచిర్యాల, రామగుండం, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్,ఖమ్మం, కొత్తగూడెం, హుజూర్‌నగర్, వనపర్తి, సిద్దిపేట,హుస్నాబాద్,జగిత్యాల,స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట సహా 32 నియోజకవర్గాలకు కార్యనిర్వాహకులను ఎంపిక చేసినట్లు శంకర్‌గౌడ్ వివరించారు. వీరంతా వారికి కేటాయించిన నియోజకవర్గాల్లో పర్యటించి నివేదిక అందజేస్తారని, ఆ నివేదిక ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

### వారం - వర్జ్యం

**12-12-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ
చవితి మ.03-20; పుష్యమి రా.09-06
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** ఆలోచనలు ఫలిస్తాయి. చిరకాల కోరిక తీరుతుంది. వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది.ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**కన్య:** శుభ వార్తలు వింటారు. సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండండి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.


**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి రంగాల్లో ఉన్నవారికి బాగుంటుంది.

**మకరం:** వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మీనం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. అధిక ఖర్చులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.35 కోట్లు
మరణాలు-66.58 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 173
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 2
మృతులు -0

# 'లడ్డూ' ప్రసాదం కోసం ఇబ్బందులు!





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాన్ని సామాన్యభక్తులకు సులభతరం చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం, స్వామివారి లడ్డూప్రసాదం పొందడం ప్రియంగా మార్చింది. కలియుగ ప్రత్యక్షదైవం దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు అంతేపవిత్రంగా, ప్రియంగా తిరుమల లడ్డూప్రసాదాన్ని అందుకుంటారు. ఇప్పుడు లడ్డూల వితరణశాలలోని కౌంటర్లలో సిబ్బంది అంతంతమాత్రంగానే ఉండటంతో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు సకాలంలో విక్రయించలేక పోతన్నారు. మరీ భక్తుల రద్దీ 90వేలమంది వరకు వుండటంతో ప్రతి భక్తుడు తమ వెంట కనీసం 10 లడ్డూలు (50 రూపాయల లడ్డూలు) తీసుకెళ్లడానికి సుముఖత చూపుతుంటారు. అయితే పోటులో పలు సమస్యలతో లడ్డూల తయారీ ఉత్పత్తి పెరగక పోవడం....రోజువారీగా 3.50లక్షల నుంచి 4లక్షల వరకు మాత్రమే లడ్డూలు తయారవుతండటంతో భక్తుల సంఖ్యకు తగినవి అందడం లేదు. ప్రస్తుతం వరుసగా రెండురోజులు రెండవశని,ఆదివారాలు సెలవులు రావడంతో తిరుమలకు భక్తులు భారీగా చేరుకున్నారు. శనివారం, ఆదివారం కూడా లడ్డూలను ఒక్కొక్క భక్తునికి 4 మాత్రమే విక్రయించారు. తెలుగురాష్ట్రాల నుంచేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆదివారం తిరుమలలో ఉన్నారు. స్వామి వారి దర్శనానంతరం లడ్డూలను అందుకునేందుకు కౌంటర్‌ల వద్దకు చేరుకుంటే విపరీతమైన రద్దీతో బాటు ఒక భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయించారు. అదనంగా మరికొన్ని లడ్డూలు అడిగినా సిబ్బంది ససేమిరా ఇవ్వలేమని భక్తులకు సమాధానం చెప్పారు. తిరుమలలో రోజువారీగా 4లక్షల వరకు లడ్డూలు తయారవుతున్నాయి. వెంకన్నను దర్శించుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తుండటంతో సరాసరి70వేల వరకు లడ్డూలు ఇలా జారీచేస్తున్నారు. మిగిలిన సుమారు 3.50 లక్షల వరకు లడ్డూప్రసాదాల్లో సరాసరి 50వేల లడ్డూలు విఐపి బ్రేక్ దర్శనాలు భక్తులు, ప్రముఖులు కొనుగోలుచేస్తున్నారనేది సమాచారం. 3లక్షల లడ్డూలను సామాన్యభక్తులు, మిగిలిన సేవలకు పాల్గొన్న భక్తులకు అందించాల్సి ఉండటంతో ఏడుకొండలపై భక్తుల రద్దీ పెరిగితే కొన్ని సందర్భాల్లో 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ఆదివారం ఉదయం తిరుమలలోని లడ్డూకౌంటర్ల వద్ద పరిస్థితి ఇదే ధోరణి కనిపించింది. మొత్తం 60కౌంటర్లకుగాను సిబ్బంది కొరతతో సగానికిపైగా మాత్రమే కౌంటర్లలో డిప్యూటేషన్‌పై టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకుల సాయంతో పనిచేస్తున్నాయి. అనుభవం లేకపోవడంతో ఉద్యోగులు లడ్డూలను జారీచేయడం ఆలస్యమవుతోంది. దీంతో భక్తులు లడ్డూప్రసాదం కోసం బారులుతీరి నిలబడ్డారు. గతంలో లడ్డూకౌంటర్లను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బందిని తొలగించడంతో ఈ సమస్యలు ఎదురవుతున్నాయి.

**అడిగినన్నిలడ్డూలు ఇవ్వరేం!**

వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవడం, భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల తయారీజరగడం లేదు. దీంతో రద్దీరోజుల్లో భక్తులు అడిగి నన్ని లడ్డూలను టిటిడి అందించలేకపోతోందని పలువురు భక్తులు అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికే అధునాతన బూందీ పోటులో ప్రస్తుతం 24 గంటలూ కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారు చేయగలుగుతున్నారు.

తిరుమల బూందీపోటులో అధునాతన సాంకేతికతను ఉపయోగించి రోజుకు సరాసరి 6లక్షల లడ్డూలు ఉత్పత్తి చేయాలని టిటిడి అధికారుల ఆలోచన. రద్దీకి తగ్గట్లు లడ్డూల ఉత్పత్తి లేకపోవడంతో ఆదివారం నాలుగు లడ్డూల కోసం వితరణశాలలో బారులు తీరిన భక్తుల పరిస్థితి వర్ణనాతీతంగా కనిపించింది.



## డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్‌పై భగ్గుమన్న తెలుగుయవత

### పోలీసులు అడ్డుకోవడంతో తిరుపతిలో ఉద్రిక్తత

**తిరుపతి, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మూడున్నరేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో డ్రగ్స్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలుగుయువత భగ్గుమంది. దీనిపై తీవ్రస్థాయిలో తెలుగుయువత నాయకులు రవి నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు, కరణంసందీప్, కృష్ణయాదవ్ తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టి వివేకానంద విగ్రహం వద్ద నిరసన చేపట్టేందుకు ప్రదర్శనగా వచ్చారు. ప్రభుత్వం వ్యతిరేకతపై నిరసనతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈస్టు డిఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో అలిపిరి సిఐ అబ్బన్న ,పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టిన తెలుగు యువతను బలవంతంగా అరెస్టు చేశారు. వీరందరినీ అలిపిరి పోలీసుస్టేషన్‌కు తరలించారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అలిపిరి పోలీసుస్టేషన్ చేరుకుని అరెస్టు చేసిన వారిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోగా, యువత గంజాయి డ్రగ్స్‌కు బానిసలుగా మారిపోయారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాలేని ముఖ్యమంత్రి డ్రగ్స్‌కు నిలయంగా మార్చేశారని ఆరోపించారు. డ్రగ్స్ సరఫరాచేసేవాళ్ళు యధేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారన విరుచుకుపడ్డారు. జగన్ పాలన ఈ రాష్ట్రానికి దురదృష్టకరమని ,ఇదేంకర్మ ఈ రాష్ట్రానికి అని వ్యాఖ్యానించారు.

## కపిలతీర్థం జలకళ!

### వరద ఉధృతితో పుణ్యస్నానాలు నిషేధం



**తిరుమల,డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** మాండూస్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోంచి వరదనీరు జోరుగా ప్రవహిస్తుండటంతో ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని కపిలతీర్థం జలపాతం ఉధృతంగా పరవళ్లు ఎగసి పడుతున్నాయి. ఎత్తైన కొండలపైనుంచి జలపాతం వస్తుండటంతో కపిలతీర్థంలో భక్తులను పుణ్యస్నానాలకు అనుమతించలేదు. శేషాచలం కొండల్లో ఎన్నో ఔషధగుణాలున్న మొక్కలు, పుష్పాలు ఈ వరదనీటితో కలసి వస్తున్నాయి. ఈ నీటికి ఎంతో పవిత్రత ఉండటంతో కార్తీకమాసంలో అయ్యప్ప స్వామి భక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు. ఇప్పుడు కపిలతీర్థం జలపాతం భక్తులకు కొత్త అందాలు మధురానుభూతిని కలిగిస్తోంది.

## రాష్ట్రంలో టిడిపి పని అయిపోయింది

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**అనంతపురం, డిసెంబరు 11 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడో ముగిసిందని, ఆయన ఇంకా దింపుడుకల్లం ఆశతో ఉన్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అనంతపురంలోని నడిమివంకలో సన్‌రైజ్ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఈవ్యాఖ్యలు చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉరవకొండ వైఎస్ఆర్‌సిపి నాయకులు మధుసూధన్‌రెడ్డి ఇద్దరు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ అని ప్రజలు భావించారు కనుకనే 2019 ఎన్నికల్లో టిడిపిని ఓడించారన్నారు. ప్రస్తుతం ఏపిలో 90 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వస్తానని పగటి కలలు కంటున్నారని, అది ఆయనకు కలగానే మిగులుతుందన్నారు. మంచి పాలనకు నిదర్శనం సిఎం జగన్ అన్నారు. రాజకీయ నేత ఎలా ఉండకూడదో చెప్పేందుకు చంద్రబాబు ఉదాహరణగా నిలుస్తారని అభిప్రాయ పడ్డారు. ఇదేం ఖర్మ అని ప్రజలు భావించారు కనుకే 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి ఏపిలో 90 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అంతుతున్నాయన్నారు. ఎల్లోమీడియా ద్వారా ప్రభుత్వంపై చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. ఏపిలో కొత్తగా మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని ఆరోగ్యశ్రీ సేవలు విస్తరణ చేస్తున్నామని, వ్యాధులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు జగన్ సర్కారు కృషి చేస్తోందన్నారు.

## తుఫాను బాధితులను తక్షణమే ఆదుకోవాలి

### రైతులకు నష్టపరిహారం అందించాలి: కింజరాపు అచ్చెన్నాయుడు

**మంగళగిరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాండూస్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.కోత కోసిన పంట వర్షాలకు తడిసి పాడైపోయింది.తుఫాను ప్రభావంతో చిత్తూరు, తిరుపతి,కడప,అనంతపురం,నెల్లూరు.గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లో పంటలు పూర్తిగా పాడయ్యాయి.ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన పంటలను ఎన్యూమరేషన్ (పంట నష్టాన్ని అంచనా) చేపట్టాలని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే కళ్ళాల్లో ఉన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయడంలో అలసత్వం, నిర్లక్ష్యం వహించడం వల్ల వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం రైతుల సంక్షేమాన్ని పత్రికా ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితం చేయడం దుర్మార్గం.రైతులు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధిఉన్నా తక్షణమే ప్రభుత్వం రైతుల సంక్షేమంపై అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను అందించి రైతులను ఆదుకోవాలన్నారు.వర్షం నీటిలో పంట కొట్టుకుపోయిన ప్రాంతాల్లో రైతులకు ప్రభుత్వం పంటనష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గతంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి కడప జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 64మంది చనిపోయి వేలాది ఇళ్ళు,వందలాది ఎకరాల్లో పంట నాశనమైందన్నారు. నేటికీ ఆ బాధితులకు ప్రభుత్వం నయా పైసా సాయం అందించలేదని మండిపడ్డారు.ఇళ్ల కొట్టుకుపోయి కట్టుబట్టలతో నడిరోడ్డున పడిన కుటుంబాలకు నిలువనీడ ఆశ్రయం కల్పించలేదు. రైతులకు పంట నష్టాన్ని భర్తీ చేయలేదు.ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటినుండి వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందని చెప్పారు.ఫలితంగా రైతులు గత నాలుగేళ్లుగా నష్టాలను అనుభవిస్తూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గతేడాది,ఈ సంవత్సరం నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి. లేకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరిస్తున్నామని అచ్చెన్నాయుడు అన్నారు.

### రైతు భరోసా కేంద్రాలను పరిశీలించిన బ్రిటన్ డిప్యూటీ కమిషనర్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం వ్యవసాయరంగంలో తీసుకుని వస్తున్న సంస్కరణలు మార్గదర్శకంగా ఉన్నాయని బ్రిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌జిల్లా నందిగామ,కంచికచర్లలో రైతుభరోసా కేంద్రాలు,అనుసంధాన అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌లను ఆయన ఆదివారం పరిశీలించారు.వీటి ద్వారా వ్యవసాయరంగంలో కలుగుతున్న ప్రయోజనాలను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ జగన్మోహనరావు బిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు.ఈ వ్యవస్థ తనను ఎంతగానో ఆకట్టుకుందని బిటన్ డిప్యూటీ కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశలో సీఎం జగన్ రైతు భరోసా కేంద్రాలను అనుసంధానం బహుళ ప్రయోజన వ్యవస్థను అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు.

## బేడి ఆంజనేయునికి కార్తీక అభిషేకం



**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై వెంకన్న ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయ స్వామికి ఆదివారం కార్తీకమాసం చివరిరోజు విశేష అభిషేకం జరిపించారు. ప్రతి ఏటా కార్తీకమాసం చివరి ఆదివారం స్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, గంధంతో తిరుమంజనం నిర్వహించి, సిందూరంతో విశేష అలంకరణ చేస్తారు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో బేడి ఆంజనేయునికి భక్తుల సమక్షంలో ఈ అభిషేకం నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. అభిషేకం జరిగిన సమయంలో భక్తులు జైశ్రీరామ్, గోవిందనామాలతో స్మరించారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్సీ అక్రమాలకు పాల్పడుతోంది

### అనర్హులను సైతం ఓటర్ల జాబితాలో చేర్చారు: యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతోంది. ముసాయిదా ఓటర్ల జాబితాలో పెద్దఎత్తున జరిగిన అవకతవకలే ఇందుకు నిదర్శనం అని ఏపి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు విమర్శించారు.

ఒకే వ్యక్తి పేరు రెండు,మూడు సార్లు నమోదు అవడం,ఐదు,పది,ఇంటర్ చదివిన వారిని కూడా జాబితాలో చేర్చి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. వైఎసాసర్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు వాలంటీర్లకు లక్ష్యాలు పెట్టి మరి అనర్హులతో ఓటర్ల జాబితా రూపొందించారని మండిపడ్డారు. వైఎస్సార్సీ అక్రమాలకు సహకరించి అధికారులు బలికావద్దు,అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించి ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషిచేయాలని కోరారు.మేధావులు,విద్యావంతులు పాల్గొనే ఎన్నికలకు కూడా ఫ్యూడల్ ధోరణితో తీర్పును కొల్లకొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్నం నియోజకవర్గ పరిధిలో దాదాపు 10వేల మందికి పైగా అనర్హులను ఓటర్ జాబితాలో చేర్చారని మండిపడ్డారు. కడప, అనంతపురం, కర్నూలు, ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గాల పరిధిలోను భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు.అధికార పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

వాలంటీర్లను ఎన్నికల విధుల్లో ఉపయోగించవద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నా అధికార పార్టీ లెక్కచేయడం లేదన్నారు.రాష్ట్రం మొత్తంలో దాదాపు 50వేల బోగస్ ఓట్లు నమోదయ్యాయి. ఎన్నికల సంఘం వెంటనే బోగస్ ఓట్లను గుర్తించి వాటిని తొలగించాలని యనమల రామకృష్ణుడు ఎన్నికల సంఘాన్ని కోరారు.వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా కట్టడి చేయాలి,లేదంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని యనమల రామకృష్ణుడు ఆరోపించారు.

## రూ.8.17 కోట్లతో.. రాయదుర్గం-స్వామిహళ్లి రైలుమార్గం

### హోస్పేట-బళ్లారిల మధ్య నాలుగంచెల నూతన రైలు మార్గం తుది సర్వేలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురంజిల్లా రాయదుర్గం- కర్ణాటకలోని స్వామిహళ్లీలతోపాటు గుంతకల్లు-హుబ్లీప్రధాన రైలు మార్గంలోని, హోస్పేట-బళ్లారిల మధ్య నాలుగంచెల నూతన రైలు మార్గం న ఇర్మాణపనులు చేపట్టేందుకు, తుది స్థల సర్వేలను నిర్వహజంచేందుకై రైల్వే శాఖ రూ.8.17 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని హోస్పేట-బళ్లారిల మధ్య ప్రస్తుతం ఉన్న డబ్లింగ్ రైలు మార్గానికి అదనంగా, మరో 65 కిలోమీటర్ల నాలుగంచెల నూతన రైలు మార్గాన్ని నిర్మించేందుకు తుది స్థల సర్వే పనులను చేపట్టేందుకు వీలుగా రూ.02 కోట్ల, 22 లక్షల, 78వేల, 307లను మంజూరుచేసింది. అలాగే అనంతపురం జిల్లాలోని రాయదుర్గం-కర్ణాటకలోని స్వామి హళ్లిల మధ్య కొత్తగా నిర్మించినున్న 52 కిలోమీటర్ల నూతన రైలు మార్గం తుది స్థల సర్వే నిర్వహణకై అదనంగా మరో రూ.05 కోట్ల, 94 లక్షల, 52 వేల, 402 రూపాయలను కలిపి మొత్తం ఈ రెండు సెక్షన్లలో నిర్మించనున్న మొత్తం 117 కిలోమీటర్ల నూతన రైలు మార్గాల తుది స్థల సర్వే పనులకై రూ.08 కోట్ల 17 లక్షల, 30వేల, 709 రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది.

## వెంకన్నను దర్శించుకున్న విద్యేశతీర్థ శ్రీపాదులు



**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ఉడిపి భండారికేరి మఠాధిపతి హెచ్‌హెచ్ విద్యేశతీర్థ శ్రీపాదులు శిష్యులతో కలిసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న విద్యేశతీర్థ శ్రీపాదులు స్వామికి మహద్వారం వద్ద టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి స్వాగతం పలికి స్వామివారిదర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతరకు సన్నాహాలు

### ఓ వైపు వర్షం, మరో వైపు ఏర్పాట్లు



**శ్రీకాళహస్తి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఓ వైపు మాండూస్ తుఫానుతో ఎడతెరపి లేని వర్షాలు. మరో వైపు ఎముకలు కొరికే చలి జనాన్ని అతలాకుతలం చేస్తుంది, అయితే పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. ఓ వైపు ఆదివారం ఉదదయం నుంచి చెదురుమదురు వర్షాలు కురుస్తున్నా ఖాతరు చేయక నిర్వాహకులు గంగమ్మల స్థావరాల వద్ద పందిళ్ల ఏర్పాట్లు తలమునకలై ఉన్నారు.ఈ ఏడాది జాతరలో దేవస్థానం కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే నాలుగుమాడవీధులు,ముత్యాలమ్మగుడి వీధుల్లోవిద్యుత్ తోరణాలు ముస్తాబు చేసారు. ఆదివారం రాత్రి చాటింపుతో జాతరకు శ్రీకారం చుట్టారు. అయితే ఆదివారం సాయంత్రం నుంచి వర్షం పట్టుకుంది.

**మంచుకాలం జాతర:**

చలికాలం పుణ్యక్షేత్రంలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు యుద్ధ ప్రాతిపదికపై సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది జాతరకు వర్షం పడుతుందనే నమ్మకం జనాల్లో ఉండేది.ఈ నెల 13,14 తేదుల్లో జరిగే చాటింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పందిళ్ల ఏర్పాటులో నిర్వాహకులు తలమునలకై ఉన్నారు.ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

ఈనెల 13,14వ తేదీల్లో ఏడుగంగమ్మల జాతర అంగరంగ వైభంగా జరుగుతుంది. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ది చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరకు శీతాకాలంలో డిసెంబరు మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది.

అయితే గంగా జటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరకు ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు.

ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపారు. చలువుపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఏడు గంగమ్మల ఆలయంలో ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు.ఏడు స్థావరాల్లోని గంగమ్మలకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీసే దిశలో ప్రభుత్వ విధానాలు: కెవిపి రామచంద్రరావు



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర బంగారు భవిష్యత్తును దెబ్బతీసే దిశలో ప్రభుత్వ విధానాలున్నాయని కాంగ్రెస్‌నేత,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడు కెవిపి రామచంద్రరావు ఆరోపించారు. రాష్ట్రంలో పరిపాలనా తీరును గమనిస్తుంటే తీవ్ర ఆవేదన కలుగుతుందన్నారు.ఆదివారం విజయవాడ నిర్వహించిన ఏపీ కాంగ్రెస్ సమన్వయ, రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో అనుసరిస్తున్న విధానాలు సరిగ్గా లేవన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, సవరించిన అంచనాలకు అనుగుణంగా నిధుల విడుదల, విభజన హామీల అమలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోర్టులు, స్టీల్ ప్లాంట్ నిర్మాణం తదితర అంశాల్లో సీఎం జగన్ పూర్తి మెతక వైఖరిని అవలంభిస్తున్నారన్నారు.ఈ హక్కుల సాధనలో జగన్ కేంద్రాన్ని నిలదీయక పోవడం, ఒక్క మాట మాట్లాడక పోవడం దారుణమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం పరిస్థితులు రాష్ట్రంలో కాంగ్రెస్ నష్టం జరిగిన మాట నిజమేనన్నారు. అయితే పార్టీ క్రమంగా పుంజుకుంటుందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంలో ఇచ్చిన హామీలకు తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తొలి రోజే ఏపీ ప్రత్యేక హోదాపై సంతకం పెడతామని రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని కెవిపి గుర్తు చేసారు.తాను కాంగ్రెస్ వాదనన్నారు.తనకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందని చెప్పారు.అధిష్టానం దిక్కరించ కూడదని, విమర్శించ కూడదని 1996లోనే తాను రాజశేఖరరెడ్డి ఒట్టు పెట్టుకున్నామన్నారు.తమ అడుగులు అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా పడ్డాయన్నారు.ప్రజా సంక్షేమానికి సిఎం జగన్ పూర్తి ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సిఎం జగన్ తన విధానాలను మార్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,పార్టీ నేతలు నరహరశెట్టి నరసింహారావు, రాజీవ్ రతన్ తదితరులు పాల్గొన్నారు.గతంలో కాంగ్రెస్ క్రియాశీలకంగా పనిచేసి తరువాత వైకాంగ్రెస్‌లో చేరిన మహిళా నేత ఖురేషేదా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ చొరవతో తిరిగికాంగ్రెస్‌లో చేరారు.

వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-మహాత్మాగాంధీ

# మాతృభూమిపై ఏదీ మమకారం?


ప్రపంచదేశాల్లో ఎక్కడ చూసినా మన భారతీయులు ఉంటారన్నది నిర్వివాదాంశం. ఎక్కువశాతం వీరిలో అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా, జర్మనీ వంటి దేశాల్లో మరీ ఎక్కువ ఉంటున్నారు. ఉన్నత విద్యలకోసం కొందరైతే, ఉన్నతవిద్యలతోపాటు ఆర్థికవనరులు మెండుగా లభించే ఉన్నత కొలువులకోసం మరికొందరు తమ మేధాసంపత్తిని తమతోపాటే విదేశాలకు వలస తీసుకెళుతున్నారు. భారత్‌లోని ప్రతి రాష్ట్రంనుంచి విదేశాల్లో ఏదో ఒక మూల స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటూ అక్కడే ఉండిపోతున్నారు. రానురాను మాతృభూమిపై ఉన్న అభిమానం, ప్రేమ సన్నగిల్లుతున్నాయన్నది అర్థం అవుతోంది. విదేశాలకు వెళ్లిన వారిలో కేవలం పదిశాతం మందిమాత్రమే మాతృభూమిపైనా, స్వగ్రామంపైనా శ్రద్ధచూపిస్తూ గ్రామ అభివృద్ధి, సామాజిక వికాసంలో పాలుపంచుకుంటున్నారు. కేంద్రవిదేశాంగశాఖ గణాంకాలను చూస్తుంటే వీసా కార్యాలయాలు ఈతరహా దరఖాస్తులతోనే అత్యంత రద్దీగా కనిపిస్తున్నాయి. వీటిలో అమెరికాకువెళ్లేవారి సంఖ్యే ఎక్కుగా ఉంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. విదేశాలకు వెళ్లినవారు అక్కడే శాశ్వత నివాసాలను ఏర్పాటుచేసుకుని ఆయా దేశాలపౌరసత్వం పొందుతున్నారు. ఈ క్రమంలో తమ మాతృదేశం పౌరసత్వాన్ని వదులుకుంటున్న భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతూపోతోంది. గడచిన ఐదేళ్లలో లక్షలమంది ప్రవాసభారతీయులు తమ స్వదేశీ పౌరసత్వాన్ని వదులుకున్నట్లు సాక్షాత్తు విదేశాంగ శాఖమంత్రి లోక్‌సభలోప్రకటించారంటే మాతృభూమిపై ఉన్న ప్రేమ ఎంతమేర ఉందో అవగతం అవుతోంది. గడచిన ఐదేళ్లలో 1.83 లక్షలమంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. గత అక్టోబరు నెలాఖరు వరకూ చూస్తే మొత్తం 1.84లక్షలమంది తమ భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారు. అదే ఐదేళ్లక్రితంచూస్తే 1.31 లక్షలమంది ఉన్నారు. 2017లో చూస్తే 1.42 లక్షలమంది ఉంటే 2018లో 1.33లక్షలు, తర్వాత ఏడాది 1.35 లక్షలుచొప్పున పౌరసత్వం వదులుకుంటున్న విదేశీ భారతీయులసంఖ్య పెరుగుతూపోతోంది. ఇక 2020లో 1.44 లక్షలు, తర్వాత 1.63 లక్షలు మాతృభూమి పౌరసత్వాన్ని త్యజిస్తే ఈ ఏడాది అక్టోబరునాటికి ఆసంఖ్య కాస్తా 1.84 లక్షలకు పెరిగిపోయింది. భారత్‌లోనే పుట్టి, భారత్‌లోనే పెరిగి, భారతీయ మూలాలతో ఉన్నత విద్యను అభ్యసించి విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడిపోవాలన్న ఆకాంక్ష రానురాను భారతీయ విద్యావంతుల్లో పెరుగుతున్నదనడానికి ఈ గణాంకాలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తున్నాయి. వాస్తవానికి భారత్‌లోనే లక్షలు వేతనాలు కురిపించే కార్పొరేట్ కంపెనీలు కూడాఅత్యధికంగా ఉన్నాయి. వీటన్నింటికంటే విదేశాల్లో చదువుకుంటూ అక్కడే ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని చుట్టంచూపుగా భారత్‌కు వచ్చి స్వగ్రామంలోని కుటుంబీకులను కేవలం పలకరించి వెళ్లిపోవడం నేటితరం భారతీయుల్లో ఎక్కువ కనిపిస్తోంది. ఇతరదేశాల నుంచి వచ్చి భారత సంస్కృతి సాంప్రదాయాలపట్ల గౌరవభావాలున్న విదేశీపౌరులు ఇక్కడ స్థిరపడేందుకు యోచనచేస్తుంటే మన భారతీయ యువతరం మాత్రంవిదేశాల్లో రెండు చేతులా ఆర్జించి అక్కడే బిలియనీర్లుగా ఎదిగిపోవాలన్న ఆకాంక్ష క్రమేపీ బలపడుతోంది. ఎదుగుదల అనేది సమర్థనీయమే. ఆర్థికవృద్ధి, స్వయంసమృద్ధి అనేది తప్పనిసరిగా అందరు తల్లితండ్రులు కోరుకోవాల్సిందే. బిడ్డలభవిష్యత్తు ప్రకాశిస్తుంటే ఏ తల్లితండ్రులకైనా అంతకంటే ఆనందం మరోటి ఉండదు. కానీ పూర్తిగా భారతీయ పౌరసత్వాన్నే త్యజించి విదేశీ పౌరసత్వంతోనే కొనసాగుతామనుకోవడం స్వదేశంపై ఉన్న ప్రేమాభిమానాలను చంపుకోవడమే. ప్రపంచంలో భారతీయులు అత్యధికంగా నివసించే నాలుగైదు దేశాలతోపాటు ఇపుడు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బెల్జియం, ఇతర అభివృద్ధిచెందిన యూరోపియన్‌దేశాలకు భారతీయ యువత పరుగులు పెడుతోంది. వీటిలో కొన్ని దేశాలయితే తమ మాతృభాషను విధిగా నేర్చుకుంటేనే అనుమతిస్తున్నాయి. అలాంటివాటిలో జర్మనీ ముందువరుసలో ఉంది. కొన్ని దేశాలు తమతమ ఆర్థిక పరిపుష్టిని మెరుగుపరుచుకునేందుకు విదేశాంగ విధానాలనుసవరించి మరీవీసాలు మంజూరు చేస్తున్నాయి. విద్యార్థులు, వ్యాపారులు, వృత్తినిపుణులు ఇలా ఏ రంగానికి చెందినవారికైనా రెడ్‌కార్పెట్ పరుస్తున్నాయి. ఇలాంటి దేశాలవైపు ఇపుడు భారతీయ యువత పరుగులుతీస్తోంది. అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం దినదినాభివృద్ధిచెందుతుండటంతో వృత్తినిపుణులను విదేశీ బహుళజాతి కంపెనీలు పేరుపేరునా ఆహ్వానిస్తున్నాయి. వీటిలో అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా వంటిదేశాలు ముందువరుసలో ఉన్నాయి. కరెన్సీ మారకం విలువల్లో మన రూపాయి తక్కువగా ఉండటం, ఆయా దేశాల కరెన్సీలు ఎక్కువ విలువలు చూపించడంతో ముందు ఆర్థిక పరిపుష్టికోసమే భారతీయ యువత విదేశాలవైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారు. తమ సంపాదనతో కుటుంబాన్ని ఆర్థిక ప్రగతివైపు మళ్లించడం కూడా మంచిదే. ఇలా విదేశాలకువెళ్లే వారిలో గల్ఫ్‌దేశాలకు ఎక్కువ వెళుతున్నారు. కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్‌ఎమిరేట్స్, ఖతార్ దేశాల్లో ఉపాధి పొందుతున్న భారతీయులు మిలియన్లకొద్దీ ఉన్న మాట నిజమే. దినసరి కార్మికుల నుంచి ఉన్నతస్థాయి కొలువులవరకూ వెళ్లి పదోపరకో వెనకేసుకుని వస్తున్నారు. దీనివల్ల భారతీయ బ్యాంకులకు విదేశీ జమలు కూడా పెరుగుతున్నాయి. అయితే సంపాదనపరంగా భారత్‌కంటే మెరుగ్గా ఉందని భావిస్తున్న నేటితరం తిరిగిరావడానికి ఆసక్తి చూపించడంలేదు. ఇలాంటి వారిపట్ల పౌరసత్వాన్ని వదులుకోకూడదన్న నిర్బంధ నిబంధన ఉంటే తప్ప మాతృభూమిని విస్మరించకూడదన్న భావన మన విదేశీ భారతీయుల్లో కనిపించదన్నది నగ్నసత్యం.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

ప్రజలు మంచి పనులు చేయడానికి సులభంగానూ, చెడు పనులు చేయడానికి క్లిష్టంగానూ ఉండేదే మంచి ప్రభుత్వం.



గ్లాడ్‌స్టన్

## ప్రజావాక్కు



### ఆలోచనలో మరింత స్పష్టత రావాలి!

జనసేన అధినేత పవన్ కల్యాన్ ఇప్పటికి విఫల నేత ఎప్పటికీ కాదు అని తన రాజకీయ పయనంపై విశ్లేషించారు. వారు పూర్తికాలం రాజకీయాలకు పరిమితమయ్యే పరిస్థితి లేనప్పుడు ప్రస్తుతానికి పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి సారించాలి. అలాగే ఆయనపార్టీని ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం చేస్తారా? లేక తెలంగాణలోకూడా క్రియాశీలం చేస్తారా? స్పష్టత రావాలి? ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రస్తుతం అధికార పార్టీని ఓడించాలనే పట్టుదలతో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలంటే ఆయన ఇతర పార్టీలతో పొత్తులకు వెళ్లక తప్పదు. దీనిపై పవన్ కల్యాణ్ స్పష్టత నివ్వాలి. ఎన్నికలకు సమయం దగ్గరపడుతుంది. బిజెపితో మిత్రపక్షంగా ఉన్నా ఏ అంశంపైనా కలిసి పనిచేస్తున్న దాఖలాలు లేవు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వేళపాళ లేని నీటి సరఫరా

నేడు పట్టణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మున్సిపల్ అధికారులు తాగునీటిని ప్రజలు నిద్రించేవేళల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు గుంటూరు బ్రాడీపేట వంటి ప్రాంతాల్లో అర్ధరాత్రి 1.30 నుండి తెల్లవారుజామున 4.30 వరకు ఇస్తున్నారు. అర్ధరాత్రి మద్దెల దరువు అన్న సామెత వలె ఆ సమయాల్లో నిత్యం మేల్కొని ఉండటం కూడా అసాధ్యం కనుక వాడకందారులు, ఆ అర్ధరాత్రి మోటార్ స్విచ్ వేసి పడుకుంటే ఇటు చెంపదెబ్బ అటు గోడదెబ్బ అన్నట్లు ట్యాంకులు నిండి నీరు వృధాగా పోవటమేగాక అనవసర విద్యుత్ వినియోగం, కాలుష్యాలు కూడా పెరిగిపోతున్నాయి. కనుక ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న ఈ అర్ధరాత్రి సమయాలను మార్చి ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించేషాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్న ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. ఇకనయినా తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి నిఘా వేసి పట్టుకుని కేసులు నమోదు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మహిళలకు ఏదీ రక్షణ?

మహబూబ్ నగర్‌జిల్లాలో గిరిజన బాలికపై జరిగిన గ్యాంగ్‌రేప్ సంఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. గత కొన్ని రోజులుగా మైనర్ బాలికలు, విద్యార్థినిలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలతోపాటు బాలికలకు కూడా రాష్ట్రంలో రక్షణ లేకుండాపోయింది. గత కొన్ని రోజులుగా స్త్రీలపై దాడులు, నేరాలు పెరిగాయని జాతీయ నేర గణాంకాలు కూడా వెల్లడించాయి. పాఠశాలల్లో విద్యార్థినిలపై ఉపాధ్యాయులు, ఇళ్లల్లో దగ్గరి బంధువులే నైతిక విలువలు, వావివరుసలు లేకుండా మైనర్లపై అసభ్యకరంగా ప్రవర్తించడం, అత్యాచారాలకు ప్రయత్నించడం లాంటి సంఘటనలు నిత్య కృత్యమయ్యాయి. ఇప్పటికైనా స్త్రీలు, బాలికలపై జరిగే దాడులు, అత్యాచారాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేసి నిందితులకు జైలు శిక్షపడేలా చేస్తేనే భవిష్యత్తులో వారిపై నేరాలు తగ్గుతాయి.

-పసునూరి శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### పేదల బియ్యం దళారుల పాలు

పేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం రాష్ట్రంలో నిర్విఘ్నంగా పక్కదారి పడుతున్నది. పేదవాడి ముంగిట చేరి వారి ఆకలిని తీర్చాల్సిన పిడిఎస్ బియ్యం అక్రమరవాణా జోరుగాసాగుతున్నది. ప్రతినెలా రేషన్‌షాపులద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల వారు, ఇతర చిరువర్తకులు లబ్ధిదారుల నుంచి చౌకగా కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. రేషన్‌బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈ ప్రక్రియను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అసత్యాలకు హద్దుండాలి!

నాకు పత్రికలు లేవు, టి.వి ఛానెళ్లు లేవు అని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ జి.వోలతో, క్విడ్‌ప్రో లావాదేవీలతో వివిధ ఛానెళ్లలో పెట్టుబడులు పొందడంద్వారా నేరానికిపాల్పడినట్లు ఆయన మీద కేంద్ర నేర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టోరేట్ నమోదుచేసిన కేసులుదశాబ్దకాలంపైబడివిచారణలో ఉన్నాయి. ప్రస్తుతం ఆ అభియోగాల మొదటి ముద్దాయిగా ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తడిసి మోపెడవుతున్న వైద్యభారం

ప్రజలకు ఆరోగ్యం అందించే రాజ్యాంగం కల్పించిన హక్కు ఎండమావిగానే మారిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా మహానగరాల్లో, పట్టణ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్యకళాశాలల నిర్మాణం చేయడం అభినందనీయమే. కాని అదేస్థాయిలో గ్రామీణ, మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్యాన్ని సకల సౌకర్యాలతో మెరుగుపరుస్తూ ప్రైవేట్‌రంగంలోని దోపిడీని కట్టడి చేసి రాజ్యాంగ స్ఫూర్తితో మానవీయ కోణంలో ప్రజల వైద్య ఆరోగ్యహక్కును పరిరక్షించాల్సిన తక్షణఅవసరాన్ని అమలు చేయాలి. ఇది పాలకుల ప్రాథమిక ప్రాధాన్యతగా భావించి వైద్య భారాన్ని తగ్గించి, నాణ్యమైన వైద్యాన్ని అందించాలి.



మేకిరి దామోదర్

మనిషి అనారోగ్యంపాలైతే స్వస్థత చేకూర్చే వైద్య చికిత్సలో వైద్యుల, ఔషధాల, ఆస్పత్రుల, ల్యాబ్‌ల పాత్ర ప్రాధాన్యం చాలా విలువైంది. అందుకే వైద్యులను కనిపించే దైవంగా గౌరవించడం జరుగుతున్నది. ఇలాంటి వైద్యరంగంలోని తాజా స్థితిగతులను పరిశీలిస్తే వైద్యులు, ఔషధాలు, ఆస్పత్రులు, ల్యాబ్‌ల ధ్యేయం ధనార్జనే కావడం, ప్రభుత్వాల పర్యవేక్షణలేమి మూలంగా ప్రజలు దాచుకున్న సొమ్ము ఆస్పత్రుల పాలవుతుంది. నిబంధనలు పాటించని ల్యాబ్‌లు, గాడి తప్పిన వైద్యం, నకిలీ వైద్యులు, ఔషధాల కల్తీతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని ఈ మధ్య జరిగిన తనిఖీల్లో తేలింది. దేశంలో రాష్ట్రంలో ఏ మూల చూసినా నిబంధనలను తుంగలో తొక్కతూ ప్రజారోగ్యానికి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నారు. ఆరోగ్యం పౌరుల ప్రాథమిక హక్కు అని రాసుకున్న భారత రాజ్యాంగ మౌలికస్ఫూర్తిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ఈ వ్యవస్థల చుట్టూ చీకటి కోణాలు కమ్ముకొని ఈ స్థితి దాపురించింది. ఇటీవలే గాంబియాలో 60మందికి పైగా పిల్లల మరణాలకు భారతదేశం నుంచి దిగుమతి చేసుకున్న దగ్గు మందులే కారణమన్న ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటన, నకిలీ ఔషధాల వ్యాపారంతో అంతర్జాతీయంగా మనదేశం అప్రతిష్ట మూటకట్టుకుంది. అలాగే మన దేశంలో అల్లోపతి వైద్యుల్లో 57 శాతం వైద్యపరమైన అర్హతలు లేని వారేనని గణాంకాలు చాటుతున్నాయి. ఇలా ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో దోపిడీ, నకిలీ వైద్యులు, కల్తీ ఔషధాలు, అనుమతులులేని రోగనిర్ధారణ కేంద్రాల నిర్వహణలో ప్రజలు చెమటోడ్చి, కాయకష్టం చేసి దాచుకున్న సొమ్ము అంతా మనదేశంలోని ఆస్పత్రుల పాలు చేయాల్సివస్తుంది. అదీ సరిపోకపోవడంతో అప్పులు చేసి కూడా వైద్య బిల్లులు కట్టాల్సి వస్తుంది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా కేన్సర్ వైద్యానికి ఖర్చు అధికంగా అవుతుంది. ఒకసారి అనారోగ్యం బారినపడితే ఆస్పత్రుల ఖర్చు తడిసి మోపెడవుతుంది. తాజాగా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ విడుదల చేసిన జాతీయ ఆరోగ్య ముఖచిత్రం 2021ఈ అంశాలను వెల్లడించింది. ఇలా దేశంలోని అన్నిరాష్ట్రాల్లో జాతీయ స్థాయి వైద్య ఖర్చుల వివరాలు పేర్కొంది. తెలంగాణలో సగటున 77.7 శాతం ప్రజలు దాచుకున్న డబ్బులు వైద్యఖర్చులకు పెట్టాల్సి వస్తుంది. అదీచాలక అప్పులు కూడా చేయాల్సి వస్తుంది. ఇది ఇలావుంటే రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఆరోగ్య బీమా వర్తించకుండా 29 శాతం మంది దాకా ఉన్నారని, పట్టణాల్లో 50.3 శాతం మంది ఉన్నారని జాతీయ ఆరోగ్య ముఖచిత్ర గణాంకాల్లో తేలింది. ఆ మేరకు వైద్య చికిత్సల కోసం ఆస్పత్రుల్లో చేరితే ఒకరికి సగటున ఏడాదికి అదనంగా ఖర్చు ఇలా ఉంటుంది. తెలంగాణలోని ప్రభుత్వ వైద్యంలో రూ.6864 కాగా ప్రైవేట్‌లో రూ.26,461 అలాగే దేశవ్యాప్తంగా ప్రభుత్వ వైద్యంలో రూ.4,408 కాగా, ప్రైవేట్ వైద్యంలో రూ.22,031 అవుతున్నాయని తెలుస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నకిలీ వైద్యులు, కల్తీ ఔషధాలు, నిబంధనలు పాటించని ఆస్పత్రులు, ల్యాబ్‌లను తనిఖీలు పెంచి కట్టడి చేయాల్సి ఉంది. వెనువెంటనే ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం వైద్యవ్యవస్థల్లోని అన్నిరంగాల్లో దోపిడీని నియంత్రించడం ప్రభుత్వాలు తక్షణ బాధ్యతగా భావించాలి. రాష్ట్రంలోని



ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో నిబంధనల ఉల్లంఘన, అనుమతులు లేకున్నా చికిత్సలు చేస్తున్న తీరుపై ప్రజల ఫిర్యాదుకు స్పందించిన మన రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖచే చేయించిన తనిఖీల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో 37శాతం నిబంధనల ఉల్లంఘన, అనుమతులు లేని చికిత్సలు చేస్తున్నట్లు తేలింది. వీటిలో హైదరాబాద్‌లో అత్యధికంగా నమోదు కాగా, ఆ తర్వాత స్థానాల్లో కరీంనగర్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి, భద్రాది కొత్తగూడెం ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ వైద్యాధికారుల లోపాయికారి సహకారం వీరికి కొనసాగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా ముడుపులు ఇస్తే తనిఖీల తర్వాత అంతా యధాతథస్థితి కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. ఇది ఇలావుంటే ఈ తనిఖీల్లో భాగంగా అనుమతులు లేకుండానే రోగనిర్ధారణ కేంద్రాలు, ల్యాబ్‌లు నిర్వహిస్తున్నట్లు తేలింది. వైద్యుని సూచనల మేరకు లేబొరేటరీలలో రక్త, మూత్ర తదితర పరీక్షలు చేయించుకోవాలి. అలా జరగడం లేదు. కనీస జాగ్రత్తలు పాటించకుండానే నమూనాలు సేకరిస్తున్నాయి. అధికశాతం ల్యాబ్‌ల్లో పరీక్షించేది సాంకేతిక సహాయకులే అని తెలుస్తోంది. నిపుణులైన వైద్యులే పరీక్షించి తుది ఫలితాలు ఇవ్వాలి. అలా కాకుండా స్పెషలిస్ట్ వైద్యుల సంతకాలు సాంకేతిక సహాయకులే చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల నుంచి డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిబంధనలను అన్ని అంశాల్లో తుంగలో తొక్కేశారని వైద్యఆరోగ్యశాఖ తనిఖీల్లో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయి. ల్యాబ్‌లలో వ్యాధి నిర్ధారణ అంత ఆశామాషి అంశం కాదు. మల, మూత్ర, రక్త తదితర పరీక్షలను నిర్వహించడంలో ప్రధానంగా స్పెషలిస్ట్ వైద్యనిపుణులు సేవలు అందించాల్సి ఉంటుంది. పాథాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఈ ముగ్గురు ఎంబిబిఎస్ అనంతరం మూడేళ్ల పిజి వైద్య విద్యస్పెషలైజేషన్ చేసిన వారు మాత్రమే మెరుగైన ఫలితాలు ఇవ్వగలరు. ల్యాబ్‌లలోనమూనాలు సేకరించడం దగ్గర నుంచి ఫలితాలు వెల్లడించే వరకు క్షణక్షణం రక్తకణాల్లో మార్పులు పరిశీలిస్తారు. మూత్ర నమూనాల్లో ఇన్ఫెక్షన్ కారక బ్యాక్టీరియాలను పరిశీలించి నిర్ధారణ స్పెషలిస్ట్ వైద్యులు మత్రమే సరైన విధంగా ఫలితాలను నిర్ధారించగలరు. కాని ల్యాబ్‌ల్లో సాంకేతిక సహాయకులే వారి సంతకాలు చేస్తున్నారు. ఒక్కోసారి తప్పుడు పరీక్షల వల్ల వైద్యులు తప్పుడు చికిత్సలు అందించడం జరుగుతుంది. కొన్నిసార్లు ప్రాణాలకే ముప్పు కూడా జరగవచ్చు. కాబట్టి నిబంధనల ప్రకారం రక్త, మూత్ర, మల పరీక్షల ఫలితాలను పాథాలజిస్ట్‌గాని, మైక్రోబయాలజిస్ట్ గాని ఇవ్వాలి. కొన్ని ల్యాబ్‌లు అలాంటి నిబంధనలు పాటించడం లేదు. ఇది ఎంత మాత్రం ఉపేక్షించే అంశం కానే కాదు. అంతేకాదు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఏ వ్యాధి నిర్ధారణ పరీక్షకు ఎంతడబ్బు తీసుకోవాలో పెద్ద అక్షరాలతో బోర్డును అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలి. అలాంటిది ఎక్కడ జరగడం లేదు. సర్కారీ జీతం తీసుకుంటూ సర్కారీ వైద్యం అందించడం నిర్లక్ష్యం చేస్తూ వారి ధ్యాసంతా ప్రైవేట్ ప్రాక్టీస్‌పైనే కొనసాగిస్తున్నారు. సేవాభావం కొరవడింది. అందరూ కాదు వైద్యవ్యవస్థకు ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ సేవలో తరిస్తున్నారు. తక్షణమే దారితప్పిన వైద్యరంగాన్ని కఠినమైన చర్యలతో తనిఖీలు తీవ్రతరం చేసి నకిలీ వైద్యులను, కల్తీ ఔషధాలను, నిబంధనలను పాటించని ఆస్పత్రులను, ల్యాబ్‌లను గాడీలో పెట్టాలి. వైద్యమాఫియాను కట్టడి చేయకపోతే చేరువలోనే సమాజానికి పెను ప్రమాదం పొంచి ఉంది. ప్రజలకు ఆరోగ్యం అందించే రాజ్యాంగం కల్పించిన హక్కు ఎండమావిగానే మారిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా మహానగరాల్లో, పట్టణ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, వైద్యకళాశాలల నిర్మాణం చేయడం అభినందనీయమే. కాని అదేస్థాయిలో గ్రామీణ, మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్యాన్ని సకల సౌకర్యాలతో మెరుగుపరుస్తూ ప్రైవేట్‌రంగంలోని దోపిడీని కట్టడి చేసి రాజ్యాంగ స్ఫూర్తితో మానవీయ కోణంలో ప్రజల వైద్య ఆరోగ్య హక్కును పరిరక్షించాల్సిన తక్షణఅవసరాన్ని అమలు చేయాలి. ఇది పాలకుల ప్రాథమిక ప్రాధాన్యతగా భావించి వైద్య భారాన్ని తగ్గించి, నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. ●

# సమస్యల సుడి గుండంలో పాఠశాల విద్య?

ఆళ్ల రాజేందర్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాల విద్యలో అత్యధిక శాతం పాఠశాలలు నెలకొన్న గ్రామీణ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఇందులో ప్రాథమిక విద్యారంగం పరిస్థితి నానాటికి తీసుకట్టుగా తయారవుతుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ విద్యార్థులు పోటీపడినిలదొక్కుకోవాలంటే ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో విద్యలో నాణ్యతపెరగాలి. ఇప్పటికే వేలాది ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే స్వచ్ఛందంగా ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం జరిగింది. కానీ ప్రభుత్వం అనుమతుల మంజూరీ సమయంలో ఎస్.ఎం.సి సభ్యులనుండి, ఉపాధ్యాయుల నుండి, గ్రామపంచాయతీల నుండి ఎలాంటి అదనపు సౌకర్యాలు అడగమని హామీ తీసుకుని అనుమతులు మంజూరి చేసింది. ఇది శోచనీయం. మరోవైపు ప్రైవేట్ పాఠశాలలు నర్సరీ నుండి ఆంగ్ల మాధ్యమంలో చేర్చుకోవడం వలన ప్రభుత్వ పాఠశాలల మీద తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నది. కాబట్టి ప్రభుత్వపాఠశాలల్లో ప్రిప్రైమరీ తరగతులు ప్రారంభించవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. మరోవైపు చాలాప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేయడం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వెనుకబాటుకు అనేక కారణాలున్నాయి. సకాలంలో పాఠ్యపుస్తకాలు రాకపోవడం, విద్యార్థి, ఆర్థిక, కుటుంబ నేపథ్యం, కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల మాతృభాష కూడా అవరోధంగా మారుతున్నది. పాఠశాలలకు సరిపడా నిధులు సకాలంలో కూడా రాకపోవడం మూలంగా పాఠశాలలో అందమైన చిత్రాలు, బోధన ఉపకరణాలు, ఇతర సాధనాల ద్వారా డిజిటల్ విద్య అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించడంలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. విడుదలైన నిధులు అధికభాగం విద్యుత్ బిల్లులచెల్లింపులకే సరిపోతున్నది. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ మీటర్ల కేటగిరిని మార్చి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మరోవైపు వివిధ కులవృత్తుల వారికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం పేద పిల్లల ప్రభుత్వ పాఠశాలల పట్ల మాత్రం వివక్ష చూపిస్తున్నది. సెకండరీ విద్యలో అధికభాగం పోస్టులు ప్రమోషన్ల ద్వారానే భర్తీ అవుతాయి. గత ఏడేళ్లపైగా పాఠశాల విద్యాశాఖలో పదోన్నతులు నాలుగు ఏళ్లగా బదలీలు లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు, విషయ బోధన ఉపాధ్యాయుల ఖాళీలు ఏర్పడ్డాయి. మరోవైపు ప్రభు త్వం ఇబ్బడిముబ్బడిగా గురుకులాలను పెంచడం మూలంగా ప్రాథమిక పాఠశాలల్లో ఐదోవ తరగతి నుండి, ఉన్నత పాఠశాలల నుండి కూడా విద్యార్థులు గురుకులాలకు వెళ్లడం మూలంగా గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కొంత ప్రభావం కనిపిస్తోంది. ఇదే సమయంలో గురుకులాలలో కూడా సమస్యలు వెంటాడుతున్నాయి. సొంత భవనాలు లేకపోవడం, కనీసవసతులు లేకపోవడం మూలంగా గురుకుల విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురుకుల పాఠశాలలకు బదులు అంతకంటే తక్కువ బడ్జెట్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు కేటాయించి ఉంటే తక్కువ ఖర్చుతో గురుకుల తరహా సౌకర్యాలు, మెనూ గ్రామీణప్రాంత పాఠశాలలకు కల్పించవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లోనే 20 లక్షలపైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో కేవలం మూడులక్షల విద్యార్థులు మాత్రమే విద్య అభ్యసిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమానికి నిధులకొరత ఏర్పడుతోంది. వీటికి నిధులు సకాలంలో విడుదల చేయాలి. మన ఊరు -మన బడి పథకంకింద ఎంపిక చేసిన బడుల్లో నర్సరీనుండి తరగతులు ప్రారంభించాలి. తరగతికి ఒక టీచర్, ఒక హెడ్మాస్టర్‌ని ఇవ్వాలి. ప్రతి సంవత్సరం విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే విద్యవలంటీర్ల నియామక ప్రక్రియను ముగించి బళ్లు తెరిచే నాటికి వివిలను సిద్ధంగా ఉంచాలి. మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు మూడువేల రూపాయలకు పెంచాలి. ●

# జి-20 సారధ్యంతో కొత్తశకం ఆరంభం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

శక్తిమంతమైన జి-20 దేశాల కూటమికి భారత్ అధికారికంగా సారధ్యం చేపట్టింది. దాంతో ఓ కొత్త శకం ఆరంభమైంది. విశ్వమాన కల్యాణం, సౌహార్దం, సౌశీల్యం, సౌభ్రాతృత్వం కాంక్షించే భారత్ తన కర్తవ్యాలను నిష్టతో నిర్వహించగలదన్న కూటమి ఏర్పాటు లక్ష్యాల కనుకూలంగా ప్రజల క్షేమం సంక్షేమం కోసం కృషి చేయాగలదన్న విశ్వాసం సర్వత్రా వ్యక్తం కావడం గొప్పవిషయం. సంక్షుభిత సమయంలో భారత్ ఈ బాధ్యతల్ని చేపట్టింది. ప్రపంచంలో అనేకానేక సమస్యలు, సంఘర్షణలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న సందర్భంలో హుందాగా, ఉన్నత ప్రమాణాలు కాపాడుతూ కదం తొక్కేందుకు సిద్ధమవడం ముదావహం. ప్రపంచ జనాభాలో ఆరవ వంతు భారతదేశంలో ఉన్నారు. ప్రజలే కేంద్రంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగబద్ధంగా పాలన కొనసాగిస్తున్న దేశంగా భారత్‌పై అపార గౌరవం, గురి మిగిలిన దేశాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సంగతి ఇటీవల కాలంలో మరింత స్పష్టంగా వ్యక్తమవుతోంది. అగ్రదేశాల నాయకుల మాటలు, కితాబులు ఇందుకు నిదర్శనం. భూగోళంలో వివిధ ప్రదేశాలలో రాజకీయ ఉద్రిక్తతలు, సంక్షోభాలు స్పష్టంగా కనిపిస్తున్న ఈ తరుణంలో భారత్ ఇచ్చిన వసుధైక కుటుంబమమే అన్న నినాదం అయస్కాంతంలా అందర్నీ ఇటువైపు తిప్పింది. ఈ ఒక్క పరిణామంతో భారత శక్తియుక్తి ఏమిటో బహిర్గతమైంది. బానిసత్వం, నియంతృత్వం కాదు సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ, సాధికారత, సమున్నత, విలువలకై పరస్పర సహకారం కీలకమన్న భారత్ భావనకు ప్రపంచమిప్పుడు ప్రణమిల్లుతోంది. జి-20 కూటమిలోని అన్ని దేశాలను, వర్గాలను కలుపుకుని సమ్మిళిత అభివృద్ధికి బంగారు బాటలు వేసేందుకు భారత్ సమయాత్తమవుతోంది. అగ్ర దేశాలుగా భావిస్తున్న అమెరికా, చైనాలకన్నా భారత్ వర్తమానంలో అత్యంత వేగంగా అభివృద్ధి సాధిస్తోంది. దీన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రకటించాయి. ఎన్నో రేటింగ్ సంస్థలు మదింపు వేసి చెప్పాయి. అలా జి-20 కూటమికి సారథ్య బాధ్యతలు స్వీకరించే అర్హతను ప్రపంచ ప్రముఖుల కితాబును ఎవరూ ప్రశ్నించేందుకు అవకాశం లేదు. ఆ ఆత్మవిశ్వాసం, ముందుచూపు దార్శనికత చేతల్లో స్పష్టంగా గోచరమవుతూ ఉంటే అంతర్జాతీయ సమాజం హర్షధ్వానాలు చేస్తోంది. ఇటీవల ఇండోనేషియా రాజధాని బాలిలో ఆ సన్నివేశం కళ్లకు కట్టింది. గతంలో ఎన్నడూ లేనంత విశ్వసనీయత, గౌరవం, నమ్మకం భారత్ పట్ల వ్యక్తమైన విషయం విస్మరించరానిది. ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత అన్నభావన నినాదం ప్రపంచ నాయకుల్ని మంత్రముగ్దుల్ని చేస్తోంది. ఈ యుగానికి ఏది అవసరమో దాన్ని అందించే శక్తిసామర్థ్యాలు, సృజనాత్మకత భారత్




వద్ద దండిగా ఉన్నాయన్న సంగతి తోటి దేశాలు విశ్వసిస్తున్నాయి. సహకరించేందుకు ఉపక్రమిస్తున్నాయి. ఇదే కదానేడు కావలసింది! ఇదే కదా అందరు ఆశించేది! అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారం చూపే సత్తా భారత్‌కు ఉందని కూడా విశ్వసించడం మరింత గొప్ప విషయం. ఆధిపత్యం, ఆర్థిక పెత్తనం, కుటిల బుద్ధితోగాక స్వచ్ఛమైన మానవీయ కోణం నుంచి ప్రపంచాన్ని వీక్షించి సమస్యల పరిష్కారాలకు మార్గం చూపడం, దాతృత్వ గుణంతో, మానవత్వ లక్షణంతో, ప్రేమ, ఆప్యాయతలతో ఆయా దేశాలను ఆదుకున్న, ఆదుకుంటున్న ఘనమైన చరిత్ర భారత్ సొంతం కావడం వల్ల జి-20 దేశాలే గాక ఇతర దేశాలు సైతం భారతదేశంవైపు ఆశగా చూస్తున్నాయి. వాస్తవానికిదో అపురూప, ఆనందకర సందర్భం. దీన్ని ప్రధాని కోరినట్టు అందరూ ఆస్వాదించాలి. భాగస్వాములు కావాలి. ఇంతకాలం ఏమి కోల్పోయామో గుర్తిస్తున్న అశేష ప్రజానీకానికి సంఘీభావం ప్రకటించాలి. 2023 సంవత్సరం చివరివరకు వివిధదేశాల నాయకులు, ప్రతినిధులు, ప్రముఖులు, నిపుణులు, కళాకారులు, ఎందరెందరో భారతదేశాన్ని సందర్శించనున్నారు. బహుశ మన తెలుగు రాష్ట్రాలలోనూ వారి పర్యటన ఉండవచ్చు. అందుకు సంబంధించిన నేపథ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అన్ని రాజకీయపార్టీలను, పక్షాలను ఇందులో భాగస్వాముల్ని చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. స్వచ్ఛందంగానూ, నిర్మలమైన హృదయాలతో విశ్వమానవ కల్యాణం కోసం చేపట్టిన ఈ పవిత్ర బృహత్ కార్యంలో పాల్గొని ప్రపంచానికి మన మూలాలు ఎక్కడున్నాయో చాటి చెపేందుకిది ఓ సువర్ణావకాశం. ఇంతకు క్రితం ఈ కూటమికి 17 దేశాలు సారథ్యం వహించి ఆర్థిక సుస్థిరత, పన్నుల క్రమబద్ధీకరణ, ఆయా దేశాల రుణభారం తగ్గింపు వంటి కీలక విషయాల్లో విజయం సాధించాయి. వాటి ఫలితాలు అందరూ అనుభవిస్తున్నారు. ఇప్పుడు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన చారిత్రక అవసరం కనిపిస్తోంది. అందుకు సమర్థవంతమైన దార్శనికతగల భారత్ సారథ్యం అందించేందుకు సర్వసన్నద్ధమైంది. మన సమస్యల్ని, ఎదురయ్యే సవాళ్లను మనంగాక మరెవరో పరిష్కరించరు. ఆ తెలివిడి, స్పష్టత ఉన్నప్పుడు సహజంగానే వాటిని ఎదుర్కొనే ధైర్యంతోపాటు పరిష్కార పద్ధతులు, మార్గాలు వాటంతట అవే తెరుచుకునే అవకాశాలుంటాయంటారు. ఇప్పుడు భారత్ ఆ ఆశావహ దృక్పథం, దృక్కోణంతోనే ముందుకు కదులుతోంది. ప్రపంచంలోని 85శాతం జిడిపికి, 75శాతం సరికొత్త ఉషోదయంతో భూపాలరాగం ఆలపిస్తోంది. నేల, నీరు, నిప్పు, వాయువు, ఆకాశం, ఈ పంచతత్వాలతో సమస్త జీవరాశి అనాదిగా మనుగడ సాగిస్తోంది. వాటి సంరక్షణకై సహృదయంతో ఈ కాలానుగుణంగా పాటుపడాలన్నది ప్రధాని నరేంద్రమోడీ పిలుపు ఇచ్చారు. ఈ తాత్త్విక చింతన వేల సంవత్సరాలుగా మన సంస్కృతిలో అంతర్భాగమై ఉందన్న విషయాన్ని సైతం ఆయన గుర్తుచేశారు. గతం పునాదిగా వర్తమాన ఆలోచనలతో భవిష్యత్‌ను ఉజ్వలంచేసుకోవడమే మానవ కర్తవ్యం. కలహాలకు, యుద్ధాలకు, అంతర్యుద్ధాలకు ఇది తరుణం కాదని ప్రతిఒక్కరు గుర్తించినప్పుడే తదనుగుణంగా వ్యవహరించినప్పుడే ప్రపంచం పరిమళిస్తుంది. ప్రజలు సుఖశాంతులతో విరాజిల్లుతారు. అందులో భాగంగానే జి-20కి శుభాకాంక్షలు పలకడమే గాక నిండు హృదయంతో సహకరించి అందులో పాల్పంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అంటే పొరపాటేం అవదు. ●

గుంటూరు వార్త

## ఆకట్టుకున్న చిన్నారుల జానపద నృత్య ప్రదర్శనలు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణమండపం వేదికగా ఆదివారం ఉదయం సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతమాత పూజా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 1నుంచి 10వ తరగతి వరకు పలు ప్రాంతాలనుండి వచ్చిన పాఠశాల విద్యార్థులు జానపద నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో లంకా విజయబాబు, చలపతి ఇంజనీరింగ్ కాలేజి





ప్రొఫెసర్ రాధాకృష్ణమూర్తి, వేదాల విజయలక్ష్మి, ఆపిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్ జీవిత పాల్గొని చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు చక్కటి సలహాలను, సందేశాలను అందించారు.

## భక్తి శ్రద్ధలతో తులసీ దళార్చన - శ్రీరామకోటి నగరోత్సవం

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక ఆర్.అగ్రహారం శ్రీ శృంగేరీ పీఠ పాలిత శ్రీ సీతారామ నామ సంకీర్తన సంఘం శ్రీరామనామ క్షేత్రం ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 90వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్త సమాజాలు అఖండ హరినామ



సంకీర్తన, ధ్వజారోహణం మరియు విశేషపూజలు, తీర్థప్రసాద వితరణ జరిగింది. శ్రీరామకోటి తులసీ సహస్ర నామార్చనలలో విశేషంగా దంపతులు, భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. కోసూరి మురళీకృష్ణమాచార్యులు శాస్త్రయుక్తంగా పూజలు చేయిస్తూ శ్రీరామమంత్ర పరమార్థాని వివరించారు. సాయంత్రం శేషవాహనంపై శ్రీరామకోటి నగరోత్సవం, శ్రీరామనామ స్మరణతో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో బాపూజీ బుర్రకథ కళాబృందంతో వీరాభిమన్యు బుర్రకథ, బసవరాజు జయశంకర్ చే భక్తిరంజని, ఎక్కిరాల అనంతకృష్ణ రామాయణం సర్వకాలీనంపై అధ్యాత్మిక ప్రవచనం జరిగాయి. నాట్యాచార్య పూల భరణి ఆధ్వర్యంలో నృత్యాంజలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లీలాసుందరి మాట్లాడుతూ సోమవారం ఉదయం 10గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణం కనుల పండువగా జరుగుతుందన్నారు. సాయంత్రం గరుడ వాహనంపై కళ్యాణమూర్తుల తిరువీధి ఉత్సవం జరుగుతుందని అన్నారు.

## మధురంగా ఆపాత మధుర గీతాలు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా మహతి స్వరసుధ వ్యవస్థాపకలు పత్రి నిర్మల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు మరియు గాన గాంధర్వ పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతజయంతి ముగింపుగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పత్రి నిర్మల బృందం అత్యంత




మధురంగా ఆపాత మధుర గీతాలను ఆలపించారు. కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆదివారం మూడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు నిర్విరామంగా సాగిన ఈ కార్యక్రమం ఆహుతులను అలరించింది. ఇటీవల స్వర్గస్తులైన తమ సంస్థకు ఆప్తులైన వారికి అంకితం చేస్తున్నామన్నారు.

## జగన్ పాలన రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ : 'ప్రత్తిపాటి'



'ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి (చిలకలూరిపేట-ప్రభాతవార్త) 6

# సహకార సంఘాలతో రైతులకు మేలు



వివరాలు 8లో

**సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త**: చిన్న, సన్నకారు రైతులకు సహకార సంఘాలతో మేలు జరుగుతుందని రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అంబటి రాంబాబులతో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఆదివారం ధూళిపాళ్ళ సొసైటీ సభలో వారితో పాటు కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఆంధ్రా బ్యాంక్ రైతు సేవ సహకార సంఘం 38వ మహాసభకు రావడం సంతోషంగా ఉందన్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి

### మాచర్ల మునిసిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి



మాచర్ల మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బోయరఘురామిరెడ్డిని అభినందించిన మాచర్ల ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పిఆర్కే. చిత్రంలో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి తదితరులు (మాచర్ల -ప్రభాతవార్త) 6

## ముట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక

గుంటూరు విద్య, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ 30వ నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ 2022పోటీలు డిసెంబర్ 10,11తేదీల్లో తిరుపతి జిల్లాలోని గూడురులో గల ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు 26జిల్లాల నుండి 1082ప్రాజెక్టులు ఆయా విద్యార్థులు ప్రజెంట్ చేయగా 17ప్రాజెక్టులు జాతీయస్థాయిలో పాల్గొనటానికి అర్హత సాధించాయి. గుంటూరు జిల్లానుండి కె.శిరీష జిల్లా పరిషత్ హైస్కూల ముట్లూరులో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రజెంట్ చేసిన ప్రాజెక్టు జాతీయస్థాయికి ఎంపికచేయబడింది. ప్రజల స్నేహపూర్వక నీటి యాజమాన్య పద్దతులు అనే ఈ ప్రాజెక్టు రూపకల్పనకు ఆ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వి.ఎస్.రామాంజనేయులు ఎంతగానో సహకరించి గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. గుంటూరు జిల్లా




విద్యాశాఖ అధికారి పి.శైలజ అభినందించారు. గుంటూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, తెనాలి ఉప విద్యాశాఖ అధికారి నిర్మల, గుంటూరు జిల్లా సైన్స్ అధికారి ఎన్సీఎస్సీ కో-ఆర్డినేటర్ రాయపాటి శివ నాగేశ్వరరావు, తదితరులు విద్యార్థినినీ గైడ్ ఉపాధ్యాయులను అభినందించారు. జాతీయస్థాయి పోటీలు గుజరాత్ రాష్ట్రంలోని ఆహ్మదాబాద్ లో జనవరి 27నుంచి 31వ తేది వరకు జరగనున్నాయి. ఈ పోటీల్లో ఈ చిన్నారి పాల్గొననున్నది. గూడూరులో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## రసవత్తరంగా పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా పౌరాణిక కళాకారుల సంక్షేమం పథకం అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు కార్యవర్గం ఆధ్వర్యంలో సంఘ 26వ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం అతిధుల జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాలు ప్రారంభమైయ్యాయి. తొలుత భవాని సన్నివేశంలో భవానిగా బీరం పుల్లారెడ్డి, చింతామణిగా



ఏ.ప్రభావతి పౌరాణిక పద్యాలతో అలరించారు. కె.వేంకటేశ్వరరావు దుర్యోధనుడి ఏకపాత్ర నాటకాభిమానులను అలరించింది. చివరగా సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం ప్రదర్శితమైంది. అనంతరం నల్లక శ్రీనివాస్ ఆధ్వర్యంలో కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నల్లక శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు చెన్నుపాటి కృష్ణారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సనిశెట్టి సాంబశివరావు, కె. వేంకటేశ్వరరావు, జనార్ధనరావు, మీరావలి, దరిసి శ్రీనివాసరావు, బండి శ్రీకాంత్, చిన్నగురు, తన్నీరు ధనరావు పాల్గొని కళాకారులను అభినందించి సత్కరించారు.

## రైల్వే ప్రయాణీకులు సులభంగా టిక్కెట్లు పొందే సౌలభ్యం !

గుంటూరు అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : రైల్వే ప్రయాణీకులు సులభంగా జనరల్, ప్లాట్‌ఫాం, సీజన్ టిక్కెట్లు పొందేందుకు వీలుగా గుంటూరు డివిజన్ రైల్వే అధికారులు వినూత్న చర్యలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ప్రయాణీకులు టిక్కెట్ల కోసం ఎక్కువ సమయం క్యూలో వేచివుండాల్సిన అవసరం లేకుండా, చిల్లర సమస్యను అధిగమించేందుకు ప్రయాణీకులు స్టేషన్‌కు వచ్చిన తర్వాత గూగుల్, ఫోన్‌పే ద్వారా డిజిటల్ చెల్లింపులు ద్వారా టిక్కెట్లు పొందవచ్చు అందుకు ముందుగా స్మార్ట్‌ఫోన్‌లో యుటిఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆటోమెటెడ్ టికెట్ వెండింగ్ మిషన్‌లో ప్రయాణీకులు ఎక్కాల్సిన రైలు, దిగాల్సిన స్టేషన్‌ను ఎంపిక చేసుకోవాలి, అనంతరం పేమెంట్ ఆప్షన్‌ను ఎంచుకొని స్మార్ట్ కార్డు లేదా స్మార్ట్‌ఫోన్ వినియోగించి డిజిటల్ చెల్లింపులు చేసి టిక్కెట్ వెండింగ్ మిషన్ ద్వారా జనరల్, ఫ్లాట్‌ఫామ్, సీజన్ టిక్కెట్లు పొందవచ్చు, దీనితోపాటు రెండవ విధానంలో ప్రయాణీకులు స్టేషన్‌కు రాక ముందే స్టేషన్ నుండి 20కిమీ దూరం ఉన్నప్పుడు జనరల్, ఫ్లాట్‌ఫామ్, సీజన్ టిక్కెట్లు కూడా పొందవచ్చు అందుకు కూడా స్మార్ట్‌ఫోన్‌లో యుటిఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని యాప్‌లో లాగిన్ అయిన తర్వాత పేపర్, పేపర్‌లెస్ టిక్కెట్లు పొందవచ్చు, మనం వెళ్ళబోయే స్టేషన్ పేరు తదితర వివరాలు మొబైల్ ఫోన్‌లో పొందుపరచాలి స ఉంటుంది. తదుపరి టిక్కెట్ ధరను నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్ కార్డు ద్వారా ఫోన్‌లోనే డిజిటల్ చెల్లింపులు చేసుకోవచ్చు, రైల్వే టిటి టిక్కెట్ అడిగినప్పుడ ఫోన్‌లోని పేపర్‌లెస్ టికెట్ మెసేజ్ చూపిస్తే సరిపోతుంది. గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్ద సంప్రదించి తాము అందించే ప్రత్యేక సేవలను రైల్వే ప్రయాణీకులు వినియోగించుకొని సౌకర్యవంతంగా ప్రయాణించాలని గుంటూరు డివిజన్ రైల్వే కమర్షియల్ విభాగ అధికారులు కోరుతున్నారు.

## 'మానవ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ప్రజల్లో మానవ హక్కులు పెంచడానికి వాటి పరిరక్షణకు కృషిచేయాల్సిన ప్రభుత్వాలు, చట్టబద్ద సంస్థలు అడుగడుగునా ఆ హక్కులను హరించడంతో ముందుంటున్నాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు. సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ ఆర్థిక అస్థిరత పెచ్చరిల్లుతున్న విద్వేష ప్రచారం, మహిళా హక్కులపై దాడులు, ప్రజలు హుందాగా జీవించే అవకాశాన్ని దూరం చేస్తున్నాయన్నారు. విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మానవహక్కుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ప్రజలు భావప్రకటన స్వేచ్ఛకు సంకెళ్ళు వేస్తూ ప్రశ్నించేవారిని కటకటాలపాలు చేస్తు ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రసాద్, వెంకటరత్నం, జనార్ధనరావు తదితరులు ప్రసంగించారు.

## 'విజేతలకు, పరాజితులకు విలువైన పాఠాలు నిర్దేశించిన ఎన్నికల ఫలితాలు'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ శాసనసభ, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు విజేతలకు, పరాజితులకు విలువైన పాఠాలు నిర్దేశిస్తున్నాయని అవగాహన సంస్థ నిర్వహించిన విశ్లేషణ కార్యక్రమంలో పాల్గొన విశ్లేషకులు, మేధావులు అభిప్రాయపడ్డారు. సంస్థ కార్యాలయం జరిగిన విశ్లేషణ సభకు విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య ప్రసంగిస్తూ గుజరాత్ విజేతకు ఒకశక్తివంతమైన పార్టీ వ్యవస్థ అంకితభావంతో పనిచేసే కార్యకర్తలు, స్ఫూర్తిదాయక ప్రచార సరళి ఉన్నాయన్నది ఒక పాఠం అన్నారు. మోడీ గుజరాత్ ఆత్మగౌరవ నినాదం, ఆప్ చీలిక తోడవ్వటంతో బిజేపిని విజయతీరాలకు చేర్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నాన్చుడు ధోరణికి బిజేపి విజయఢంకాకు కారణమన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకులు సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ గత 15సంవత్సరాలుగా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లో బిజేపి అందించిన పాలన ఒక మెట్రోపాలిటన్ పాలనకు ఆదర్శప్రాయంగా లేదన్నారు. విశ్లేషణలో వెంకటరత్నం, చంద్రయ్య, విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య, శివరామిరెడ్డి తదితరులు ప్రసంగించారు.

# వైద్యుల నైపుణ్యాభివృద్ధికి నిరంతర వైద్యవిద్య దోహదం

**--రొమ్ము క్యాన్సర్‌కు అందుబాటులో అధునాతన వైద్యం**

**--వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్**

గుంటూరు మెడికల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : స్త్రీలలో వచ్చే రొమ్ము, గర్భసంచి ముఖద్వార క్యాన్సర్లను ప్రాథమిక దశలో గుర్తించడం ద్వారా క్యాన్సర్ ప్రభావాన్ని తగ్గించేందుకు అధునాతన చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని క్యాపిటల్ హోటల్లో ఒమెగా క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిరంతర వైద్యవిద్య (సిఎంఈ) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వైద్యుల నైపుణ్యాభివృద్ధికి సీఎంఈలు దోహదం చేస్తాయని స్పష్టం చేశారు. మహిళల్లో వచ్చే వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించేందుకు అల్ట్రా సౌండ్, మేమోగ్రామ్, బయాప్సి తదితర పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సర్జరీ, కీమోథెరపీ, రేడియో థెరపీ వంటి వైద్య విధానాలతో క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. ఒమేగా హాస్పటల్ చీఫ్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ ఎం.జి.నాగకిషోర్ మాట్లాడుతూ తమ ఆస్పత్రి




నందు తొలి బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్స విజయవంతంగా పూర్తిచేసినట్లు చెప్పారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి మాట్లాడుతూ గతంలో క్యాన్సర్ బారిన పడితే మరణం ఖాయమని భావించేవారని, కానీ నేడు అభివృద్ధి చెందిన వైద్యరంగంలో క్యాన్సర్‌ను నివారించి రోగి జీవితకాలాన్ని పెంచవచ్చన్నారు. సీఎంఈలో ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ ఆంకాలజిస్టులు, క్యాన్సర్ వైద్య నిపుణులు బృందం డాక్టర్ బి.శ్రీకాంత్, డాక్టర్ యు.సుమన్, డాక్టర్ ఎస్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎన్‌విఎస్ ప్రవీణ్, డాక్టర్ టి.మహతి, డాక్టర్ పి.గీతా రుక్మిణి, డాక్టర్ పి.హానీషా తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



## జగన్ పాలన రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట, డిసెంబర్11, ప్రభాతవార్త: జగన్‌పాలన రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మ అని మాజీమంత్రి ప్రత్తిపాటి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని తాతపూడి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇదేం ఖర్మ" మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా "ఇదేం ఖర్మ" క్యాలెండర్‌ను ఇంటింటికి పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాటికి గ్రామ టిడిపి నాయకులు, మహిళలు ఘన



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవగాహన లేక వైసిపి పార్టీకి ఓటు వేశామని అన్నారు. ఈ కార్యక్రమం రూరల్‌మండల అధ్యక్షుడు జవ్వాజిమదన్‌మోహన్ ఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు గడిచినా ఏ వర్గానికి సరైన న్యాయం జరగలేదు అనిఅన్నారు. వైకాపా నాయకులు పంచభూతాలను దోచుకుంటున్నప్పటికి అధికారులు ఇవేమి పట్టనట్లు వ్యవహరించడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చి, అమలు చేస్తానని అభూత కల్పనలు కల్పించి, అమలు చేయటంలో విఫలమయ్యారని ప్రత్తిపాటి విమర్శించారు. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో ప్రజలలో వ్యక్తమవు తున్న తీవ్రమైన వ్యతిరేకతని " ఇదేం ఖర్మ" మన రాష్ట్రానికి పేరుతో ప్రజల ముందుకు వస్తున్నాం అని తెలిపారు. 7సార్లు కరెంటు బిల్లు, చెత్త పన్నులతో జగన్‌రెడ్డి చెత్తపాలన చేస్తున్నాడన్నారు. యువతను జగన్ దగా చేశారని విమర్శించారు. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని నిర్వీర్యం చేశారని. సాగునీటి కష్టాలు పోవాలని ఇరిగేషన్‌కు తమహయంలో 64 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని, మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర, జిల్లా, స్దానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదలవాడ జగన్మోహన్‌రావుకు నివాళులు



నాదెండ్ల, డిసెంబర్11, ప్రభాతవార్త: నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు గారి తండ్రి ఆదివారం వేకువజామున జగన్‌మోహన్‌రావు మృతి చెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం మండలంలోని సాతూలూరు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి డాక్టర్ చదల వాడ అరవింద బాబు గారి తండ్రి జగన్మోహన్‌రావు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, టిడిపి నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు, పార్టీలో వివిధ హోదాలలో పనిచేసు న్న నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

### ఆంధ్రా హాస్పిటల్స్ ఛైర్మన్ పాతూరి వీరభద్రరావుకు ఘననివాళి



చిలకలూరిపేట, డిసెంబర్ 11, ప్రభాత వార్త: విజయవాడలోని కరెన్సీనగర్ నందు ఆంధ్ర హస్పటల్స్ అధినేత పాతూరి వీరభద్రరావుగారు మృతి చెందారు. కాగా ఆదివారం మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విజయవాడ లోని వారి నివాసానికి వెళ్లి పాతూరి వీరభద్రరావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించారు.

### కాకునూరి వెంకటేశ్వర్లు మృతికి సంతాపం



చిలకలూరిపేటటౌన్, డిసెంబర్11, ప్రభాతవార్త: పట్టణంలోని 6వ వార్డుకు చెందిన కాకునూరి వెంకటేశ్వర్లు మృతిచెందారు. కాగా మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం 6 వవార్డులోని కాకుమాను వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి నాయకుల మారెళ్ల అప్పారావు, తుపాకుల అప్పారావు, 6వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరే మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### కాపునాయకుడు దాసరి రాముకు 'జనసేన' నేత బాలాజి పరామర్శ



చిలకలూరిపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త: దక్షిణ భారత కాపు, తెలగ, బలిజ ఐక్యసమితి కన్వీనర్, జనసేన నాయకుడు దాసరి రాము ఇటీవల తన తొంటి సమస్యకు ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చారు. కాగా ఆదివారం జనసేన నాయకుడు పెంటేల బాలాజి దాసరి రాము నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అదే విధంగా జనసేన పార్టీ బలోపేతానికి తగిన సలహాలు సూచనలు ఆయనను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అచ్చుకోల అరుణ్, ఎస్ఆర్ పగడాల వెంకటేశ్వర్లు, యడ్లపాడు మండల నాయకులు కటకంశెట్టి శ్రీనివాసరావు, రామారావు, హనుమంతరావు, చిలకలూరిపేట మండల నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఓయాసిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చిలకలూరిపేట, డిసెంబర్ 11, ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్ద ఓయాసిస్ ఆధ్వర్యంలో మండలంలోని రామ చంద్రాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు.




ఈ శిబిరంలో డాక్టర్ కందిమళ్ల జయమ్మ, కందిమళ్ల హిమ బిందు, డాక్టర్ సతీష్ మాధవ్, డాక్టర్ త్రిషలు 150మంది రోగులను పరీక్షించి 100 మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ సందర్భంగా ఓయాసిస్ సంస్ద అధ్యక్షురాలు, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ప్రజలు మంచి ఆరోగ్య పద్దతులు పాటించాలని, మంచి ఆహారం తీసుకోవాలన్నారు. తగిన సలహాలు సూచనలు ప్రజలకు తెలియచేశారు. అదే విధంగా సీజనల్ వారీగా వచ్చే వ్యాధులు వాటి నివారణకు పాటించవలసిన పద్దతులు తెలిపారు. ఈ శిబిరంలో డైటీషయన్ మారెళ్ల ఇందిర ఎవరు, ఏ ఆహారం తీసుకోవాలనే విషయాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, సంధ్య, గ్రామ సర్పంచ్ శంకరరావు, కొండలరావు, సాంబయ్య, కందిమళ్ల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున కొండను సందర్శించిన ఎస్పీ కుటుంబం

మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్తః జిల్లా రూరల్ ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆదివారం కుటుంబసమేతంగా నాగార్జున కొండను సందర్శించారు. వీరు లాంచీ స్టేషన్ నుంచి కొండకు చేరుకున్నారు. వీరు కొండపై గల



మ్యూజియంలోని బుద్ధుని పాలరాతి విగ్రహం, రాతి పనిముట్లు, శిలాఫలకాలు, ఇక్ష్వాకుల కాలం నాటి శిలాశాసనాలు, సింహళ విహార్, అశ్వమేథ యజ్ఞశాల, శ్రీచేత్యము సందర్శించారు. అలాగే నాగార్జున ప్రాజెక్ట్ డ్యాం, కుడి కాలువల, గ్యాలరీలను వీక్షించారు. అనంతరం హిల్ కాలనీలోని బుద్ధవనంను సందర్శించారు. ఎస్పీ వెంట మ్యూజియం క్యూరేటర్ కమలాసన్, గురజాల డీఎస్పీ జయరాం ప్రసాద్, మాచర్ల రూరల్ సీఐ సమివుల్లా, ఎస్ఐ అనిల్‌కుమార్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## రావిపాడులో గడపగడపకు మనప్రభుత్వం..లో ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని రావిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గత మూడున్నర ఏళ్ళ కాలంలో ప్రభుత్వం అందించిన వివిధ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ఇంటికి అందించడం జరిగిందన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా ప్రభుత్వ పథకాలు రాకుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బలహీన వర్గాలవారికి ఈ ప్రభుత్వం పెద్దపీఠ వేసిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద స్థాయిలో చేపట్టిందన్నారు. రూరల్ మండలంలోని రావిపాడు జమ్మినగర్ ప్రాంతంలో నిర్వహించిన గడపగడప కార్యక్రమానికి ప్రజా స్పందన బాగుందన్నారు. 101వ రోజు కార్యక్రమంలో భారీగా వర్షం పడుతున్నా ప్రజలు లెక్క చేయకుండా గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేసి తమకు స్వాగతం పలకడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామికి కిలో వెండి వితరణ



నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామికి కిలో 600 గ్రాముల వెండిని భక్తులు సమర్పించారు. ఆలయ ఈఓ వేమూరి గోపి ఈ సందర్భంగా మాట్లాడారు. అమరావతికి చెందిన దార్ల పున్నారావు - మంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కోటేశ్వరరావు, సుధాకుమారి, రత్తారావు - అనురాధ, ఆదినారాయణ - రాజేశ్వరిలు రూ.లక్ష ఖరీదు చేసే వెండి పళ్ళెం, వెండి అష్టలక్ష్మి చెంబు అందించారు. అదే విధంగా నాగమహింధర్, పృధ్వీతేజ అన్నదానానికి రూ. 25,516లు సమర్పించారు. వారిని ఈఓ వేమూరి గోపి, మేనేజర్ నాగిరెడ్డి భక్తులను అభినందించి స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

## డాక్టర్ అరవింద్‌బాబుకు పితృ వియోగం

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు పితృ వియోగం కలిగింది. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు చదలవాడ మోహన్‌రావు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.



ఇటీవలనే డాక్టర్ అరవింద్ బాబుకు మాతృ వియోగం సంభవించింది. కొద్ది నెలల్లోనే పితృ వియోగం కలగడం వారి ఇంట్లో విషాదం నింపింది. వ్యాయామ ఉపాధ్యాయులుగా ఆయన సేవలందించారు. అదే విధంగా ఆయన కుమారులు, కుమార్తెలు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు కృషి చేశారు. ఆయన మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపాన్ని తెలియజేశారు.

## సుస్థిర వ్యవసాయ పద్ధతులపై అవగాహన



చిలకలూరిపేట, డిసెంబర్11, ప్రభాతవార్త: యూనివర్సల్ లీఫ్ టుబాకో కంపెనీ మరియు గాడ్ ఫ్రే ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతులకు మండ లంలోని గుదేవారిపాలెం, అనంతవరం గ్రామాలలోని పొలాలలో సుస్దిర వ్యవసాయ పద్దతులపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అనంతరం రైతులకు టార్పాలిన్ పట్టాలు, పిపిఇ కిట్స్ ఇతర ఇన్‌పుట్‌ను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు పర్చూరు రైతులతో మాట్లాడుతూ సుస్దిర వ్యవసాయ పద్దతులను పాటించడం ద్వారా ఆర్ధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూఎల్‌టిసి కంపెనీ రీజినల్ హెడ్ శ్రీ లూయిస్ ఫ్లవర్, నాచప్ప, భరత్, జనరల్ మేనేజర్ యం ప్రభాకర్, రమేష్‌రాజు, సందీప్, ఉమామహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## 'విద్యార్థులు 'అల్లూరి'ని ఆదర్శంగా తీసుకోవాలి'



చిలకలూరిపేట, డిసెంబర్ 11 ,ప్రభాతవార్త: అల్లూరిని విద్యార్దులు ఆదర్శంగా తీసుకోవాలి అని సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, మరియు చరిత్ర ఉపన్యాసకులు తోటకూర వెంకట నారాయణ అన్నారు. ఆదివారం పెదనందిపాడు పిఏఎస్ కాలేజీలో పెదనందిపాడు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని తోటకూర వెంకటనారాయణ విద్యార్దులకు అల్లూరి జీవిత చరిత్రను, పోరాటపటిమను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు, కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి

### మునిసిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి

మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్తః సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి అంచె లంచెలుగా ఎదుగుతూ నేడు మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు బోయ రఘురామిరెడ్డి. తన తండ్రి రత్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా ఉంటూ కీలకంగా వ్యవ హరించారు. రత్నారెడ్డికి



ఇరువు రు కుమారులు, ఒక కుమార్తె కాగా చిన్న కుమారుడు రఘురామిరెడ్డి. తండ్రి అడుగుజాడల్లో నడిచేందుకు ఈయన మక్కువ చూపారు. అతి తక్కువగానే చదువుకున్నప్పటికీ అన్నింటా చురుగ్గా వ్యవహరించేవారు. ఈయన కూడా తండ్రి మాదిరిగానే కాంగ్రెస్‌పార్టీలో కీలకంగా మారారు. కాగా వైఎస్ఆర్ మరణానంతరం వైసీపీలో అడుగుపెట్టారు. ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముఖ్య అనచరుడిగా ఉంటూ తనదైన గుర్తింపు పొందారు. తమ వార్డులో ప్రజల సమస్యలు నిత్యం తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తూ వచ్చారు. ప్రజల్లో మంచి వ్యక్తిగా స్థానం సాధించారు. 25వ వార్డు మెంబరుగా గెలుపొంది మున్సిపల్ ఛైర్మన్ రేసులోకి చేరారు. తనకు కుమార్తె, కుమారుడు కాగా కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో తీవ్ర మనస్థాపంకు గురయ్యారు. అయినప్పటికీ ప్రజలు మేలు చేద్దామనే ఆశయంతో బాధను దిగమింగారు. మున్సిపల్ చైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

### పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా: ఛైర్మన్ రఘురామిరెడ్డి



మాచర్ల పట్టణాభివృద్ధికి కృషి చేస్తా. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా చూస్తాం. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన ్యతనిస్తాం. తన ఎదుగుదలకు చేయూతనిచ్చిన ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు, పార్టీ నేతలు, కార్యకర్తలకు రఘురామిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాంకీ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ సాయిమార్కొండారెడ్డి

మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్తః రాంకీ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా కమిటి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిరుద్యోగులకు ఉచిత ఎలిజిబిలిటి టెస్ట్ నిర వ్యహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఈ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ టెస్ట్‌లో సెలక్ట్ అయిన వారికి మూడు నెలలపాటు పోలీసు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తారన్నారు. దీన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ మేనేజర్ రామిరెడ్డి, జాని, వెంకటేష్, గురవయ్య, జ్యోతి, సుభాని, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సాగరమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



మాచర్ల, డిసెంబరు 11 ప్రభాతవార్తః మాచర్ల మండలం విజయపురి సౌత్‌లోని సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ భక్తుల కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం దైవ సందేశాన్ని అందించారు. సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవ రూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి, విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు. ఆలయంలో దివ్య బలిపూజ జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తేరు ప్రదిక్షణ గావించారు.

## రోగులకు వైద్య సాయానికే వైద్య శిబిరాలు

### జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా



చిలకలూరిపేట, డిసెంబర్11, ప్రభాతవార్త: అనారోగ్యంతో ఉన్న వారిని ఆదుకుకేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సహాయం అందిస్తామని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. ఆదివారం పట్టణంలోని సుభాని నగర్‌లో నూర్ హెల్పింగ్ హ్యాండ్స్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనారొగ్యంగా ఉన్న వారికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కందిమళ్ల హస్పిటల్స్ వైద్యులు డాక్టర్ అంకమ్మ చౌదరి, యశస్వినిలు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, నాదెండ్ల మండల వైయస్ఆర్‌సిపి అధ్యక్షుడు గొంటు శ్రీనివాసరెడ్డి, షేక్ కరిముల్లా, బివి రెడ్డి, మస్తాన్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

### దావూలూరి కనకయ్య మృతికి మర్రి రాజశేఖర్ నివాళి



నాదెండ్ల, డిసెంబర్11, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాదెండ్లలో వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు దావులూరి కనకయ్య శనివారం రాత్రి మృతిచెందారు. కాగా ఆదివారం కృష్ణ, ఎన్‌టిఆర్, జిల్లాల సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ నాదెండ్లలోని కనకయ్య నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి నాయకులు నల్లమోతు బాబు, నల్లమోతు అమరేశ్వరరావు, నల్లమోతు ఆంజనేయులు, తలారి పేరయ్య, వేములపల్లి రామచంద్రరావు, బోట్టు వెంకట్రావు, పాశం కోటేశ్వరరావు, షేక్ బాజీ, నల్లమోతు కృష్ణ, గుడికందుల సాయి, నల్లమోతు మహేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా యంఆర్‌పియస్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కోట సుబ్బు మాదిగ దావులూరి కనకయ్య భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. యంఆర్‌పియస్ ఉద్యమానికి కనకయ్య చేసిన సేవలను సుబ్బు మాదిగ ఈ సందర్భంగా కొనియాడారు.

## మన రాష్ట్రానికి ఇదేం కర్మ : హనుమాన్ నాయక్



బెల్లంకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ న్యూ చిట్యాల ఆర్ అండర్ సెంటర్‌లో తెలుగుదేశంపార్టీ ఆధ్వ ర్యంలో ఆదివారం ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సూచనలతో ఎస్.టి.సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నునసావత్తు హనుమంతరావు నాయక్, మండల అధ్యక్షులు నాగమణి బాయి, మాజీ సర్పంచ్ కొండలు, లక్ష్మి, కోటి, శశిధర్, హరీష్, జాన్‌సైదా, నరసింహారావు, హనుమంతరావు, వీరయ్య, ఖలీల్, పూర్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్ద నుండి ట్యాక్స్‌ల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేస్తుందని, ప్రభుత్వాన్ని గద్దెదించే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలలో ప్రభుత్వ నిర్ణయాల పట్ల ఎంతో వ్యతిరేకత ఉందన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కల్గి ఉండాలి

బాపట్ల, డిసెంబర్11,ప్రభాతవార్త: విద్యార్థులు అత్మ స్థైర్యాన్ని కల్గి ఉండాలని అంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జీ బి.కృష్ణమోహన్ అన్నారు. విజయవాడలోని లయోల కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్పందన ఫౌండేషన్ అధ్వర్యంలో ఉమ్మడి కృష్ణ,ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అత్యంత ప్రతిభావంతులైన 100 మంది ఉపాధ్యాయులకు అధివారం అవార్డులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గోన్న హైకోర్టు జడ్జీ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు చిన్న




చిన్న విషయాలకే అత్మహత్యలకు పాల్పడి తల్లి,దండ్రులకు శోకం మిగిలిస్తున్నారన్నారు.ఈ సంస్థద్వారా లక్షలాదిమంది విద్యార్థులకు అత్మస్థైర్యాన్ని నింపే విధంగా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించి జీవితం పట్ల అశక్తికి పెంపోందిస్తున్నారన్నారు. విద్యార్థుల జీవితం చాలా విలువైనదన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాకులు సామూ ్యల్ రెడ్డి మాట్లాడుతూ తన కుంటుంబంలో జరిగిన సంఘటన మరే కుటుంబంలో జరగకూడదనే ఉద్ధేశ్యంతో తన కూతురు పేరుమీద స్పందన ఈదా ఇంటర్ నేషనల్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రేమ విఫలం అయిందని,తల్లిదండ్రులు మందలించారని,స్నేహితులు మాట్లాడటం లేదని ,వేదిస్తున్నారని బయపడి అత్మహాత్య చేసుకోకుండా వారిలో అత్మస్థైర్యాన్ని నింపేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా ఏ ఒక్క పిల్ల లేక పిల్లవాడు అత్మహాత్యలు చేసుకోకుండా వారికి మంచి భవిష్యత్ ఉండేలా స్పూర్తిని కల్గిస్తున్నామన్నారు. ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిలా వారికి సరైన ప్రోత్సా హం అందిస్తారన్నారు.కృష్ణ,గుంటూరు జిల్లాలలోని అత్యంత ప్రతిభావంతులై న ఉపాధ్యాయులను గురి ్తంచి వారికి అవార్డులను అందిస్తున్నామన్నారు.దీనిలో భాగంగా తమ పౌండేషన్ అధ్వర్యంలో బాపట్ల జిల్లా బాపట్ల మండలం అసోదివారిపాలెం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య చేస్తున్న కృషికి గానూ అవార్డుకు ఎంపిక చేసి సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కోర్‌కమిటి అధ్యక్షులు షేక్ మీరవలి,జాతీయ కోర్ కమిటి కార్యదర్శి బి.కృష్ణభరత్,కృష్ణాజిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు,గుంటూరు జిల్లా అధ్యక్షులు సునీత,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## వినోదంతో కూడిన విద్యను అందించాలి

కర్లపాలెం,డిసెంబర్11,ప్రభాతవార్త: విద్యార్థులకు వినోదంతో కూడిన విద్యను అందించాలని జన నేస్తం గౌరవ అధ్యక్షులు సీనియర్ ఉపాధ్యాయులు పిట్టు మల్లిఖార్జునరెడ్డి అన్నారు.కర్లపాలెం శ్రీరామకృష్ణ సేవా సమితిలో విద్యార్థులకు జ్ఞాపకశక్తి అభివృద్ధికి



విద్యార్థులు,తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టు మల్లిఖార్జునరెడ్డి మాట్లాడతూ పిల్లలకు ఇష్టంగా స్కూలుకు వెళ్లే విధంగా చూడాలన్నారు. చదువు పై భయం ఉండ కూడదని ప్రతి రోజు ఉదయం పూట పిల్లలకు ఇంటి వద్ద చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి పూర్ణానంద మహారాజ్ సమితి వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు దళారులకు ధాన్యాన్ని అమ్మవద్దు : -ఆర్‌డిఓ పార్థసారధి

కొల్లూరు, డిసెంబరు 11, ప్రభాతవార్తః మండూస్ తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పంటను రేపల్లె ఆర్‌డిఓ జగన్నాధం పార్థసారధి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఆదివారం కొల్లూరులో తుఫానుకు కురిసిన వర్షానికి తడిసిన వరి ఓదెలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ముందుగా పనల వద్ద ఉన్న వరిపొలాల్లోనీటిని బయటకు వెళ్ళే విధంగా



చేయాలన్నారు. పనల మీద రెండు శాతం ఉప్పు నీటిని(100లీటర్లనీటికి రెండు కిలోల కల్లు ఉప్పు) పనలపై బాగా తడిసే విధంగా పిచికారి చేయాలన్నారు. వరి పంట కోయకుండా పండిపోయిన పంటను నాలుగైదు దుబ్బులను కట్టలుగా కట్టుకుని వాటిపై ఉప్పు నీటిని పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొలుగోలు చేయాలని సివిల్ సప్లై అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ ఇచ్చారని రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవద్దని అన్నారు. అన్ని గ్రామాల్లో వీఎఎ, విహెచ్ఎల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా జరపాలని ప్రాథమిక నష్టం అంచనా నివేదికలను తయారు చేసి వీఎఎ, విహెచ్ఎలను, విఆర్ఓలను, ఆర్ఐద్వారా నివేదికలను పంపాలని తహశీల్థార్ ఎ శ్రీనివాసరావుకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు కోతకు సిద్దమైన వరి పంటను యంత్రాలద్వారా మాత్రమే నూర్పిడి చేయించుకోవాలని కూలీలతో, చిన్న యంత్రాలతో కోతలు కోయించవద్దని తేమశాతం 17 కంటే ఎక్కువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తామని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరరావు రైతులకు తెలిపారు. ఈ పర్యవేక్షణలో జిడిసిఎంఎస్ సిఇఓ చలమయ్య, ఆర్ఐ త్రివేణి, విఆర్ఓలు, రైతులు ఉన్నారు.

## నానాటికీ పెరుగుతున్న విజ్ఞాన కేంద్రాల ప్రాధాన్యత

### --నిమ్మగడ్డ విజ్ఞాన కేంద్ర ప్రారంభ సభలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మంగళగిరి, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ప్రజలను చైతన్య పరిచేందుకు నేడు విజ్ఞాన కేంద్రాల ఆవశ్యకత ఎంత ఉందని అందుకు అనుగుణంగా విజ్ఞాన కేంద్రాలు రూపకల్పన జరగాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.మంగళగిరి మండలం ఆత్మకూరు నిమ్మగడ్డ కాలనీలో కామ్రేడ్ నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విజ్ఞానకేంద్రాన్ని



సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు.అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు సీపీఎం సీనియర్ నాయకులు ముసలి ఫకీరయ్య అధ్యక్షత వహించారు.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నిరాడంబరతకు నిజాయితీకి నిలువుటెద్దు నిదర్శనంలా నిలిచిన నిమ్మగడ్డ ఇలాంటివారు అరుదుగా ఉంటారని అటువంటి ఆయన పేరుతో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పేదలకాలనీలో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి తనవంతుకృషి చేయడం జరిగిందని రాబోయే కాలంలో కూడా ఇదే తరహాలో సహకారం ఉంటుందన్నారు.సీపీఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర్ మాట్లాడుతూ సీపీఎం ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందని అటువంటి నేతలను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో ఈమని అప్పారావు,ఎస్ఎస్ చెంగయ్య,బి.కోటేశ్వరీ,దుగ్గిరాల జెట్టి బాలరాజు,బూరుగ వెంకటేశ్వర్లు,డి.వెంకటరెడ్డి,మర్రి బాలకృష్ణ,కాట్రగడ్డ శివరామకృష్ణయ్య,మొసలి ఫకీరయ్య,ఉద్దంటి దుర్గారావు,పండల ప్రసాద్ పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## గ్రామంలోనే వైద్య సౌకర్యం: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త: విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చే బ్రోలు మండల పరిధి వడ్లమూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ సెంటర్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ చిన్న వ్యాధికైనా పట్టణానికి వెళ్ళవలసి వస్తుందని, ఆ పరిస్థితిని నివారించేందుకు ప్రతి సచివాలయం పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని వల్ల ప్రాథమికంగా వైద్యం అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా గ్రామంలో సచివాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పాలనను ఇంటి ముందుకే తెచ్చిన ఘనత జగన్‌దేనన్నారు. సచివాలయాల వల్ల గ్రామంలోని సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. మండల స్థాయి కార్యాలయాలకు వెళ్ళకుండా ఉండేందుకు ఈ సచివాలయాలు ఉపయోగపడతాయన్నారు. వీటి వల్ల ప్రజలకు వ్యయ ప్రయాసలు తప్పుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ అనూరాధ, ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితీ, జడీసీఎమ్మెస్ డైరెక్టర్ కుర్రా పాములు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు మేలు చేసింది వైకాపానే

### -జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు

పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త: ముస్లీం మైనార్టీలను ఓటు బ్యాంకుగా తెలుగుదేశం పార్టీ వాడుకొంటే, వారికి సముచిత స్థానం కల్పించిన పార్టీ వైకాపా అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన



మాట్లాడారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక షేక్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన షేక్ యాసిన్‌ను నియమించడం జరిగిందన్నారు. యాసిన్ మరణానంతరం ఆయన తనయుడు షేక్ సైఫుల్లాకు మైనార్టీ కమీషన్ సభ్యుడిగాను, నంబూరు సుబానికి వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా ఇచ్చిన ఘనత వైకాపదేనన్నారు. మాజీ కౌన్సిలర్ మూకిరి అనీల్‌కుమారి మాట్లాడుతూ పొన్నూరు అభివృద్ధి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకే సాధ్యమైందన్నారు. నిడుబ్రోలు పెద్దన్న చెరువును అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యదేనన్నారు. వందెకరాల చెరువు టిడిపి హయాంలో భ్రష్టుపట్టిందన్నారు. కిలారి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తక్షణమే వందెకరాల చెరువును పరిశీలించి త్రాగేందుకు ఉపయోగపడే విధంగా నీటిని అందించడం జరిగిందన్నారు. నరేంద్రకుమార్ హయాంలో చేసిందేమీ లేదన్నారు. దోచుకో, దాచుకో అన్న రీతిగా వ్యక్తిగతంగా లబ్ధి పొందడం జరిగిందన్నారు. చరిత్రల గురించి మాట్లాడేస్థాయి నరేంద్రకుమార్‌కు లేదన్నారు. సమావేశంలో మల్లెల రాజు, అంబటి వెంకటేశ్వరరావు, నూతలపాటి మనోహరప్రసాద్, అమిరినేని సాంబశివరావు, గూడవల్లి గంగాధరరావు, షేక్ నయీంబాషా, కొల్లేరు శ్రీనివాసరావు, బొద్దులూరి రంగారావు, అల్లం సాంబయ్య, పల్లికల శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

## వరిపైరుపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి: ఏడిఎ

పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త: మాండూస్ తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వరిపైరును కాపాడుకొనేందుకు రైతులు పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు సిహెచ్ తిరుమలాదేవి సూచించారు. పొన్నూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు మండలాల్లోని వరి పొలాలను, ఓదెలను పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. కోతకు సిద్దంగా ఉండి, పంట నిలబడి ఉన్న వరి పొలాల్లో పంటపై



5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. దీని వల్ల కంకులు మొలకెత్తకుండా ఉండడంతోపాటు రంగు మారకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. వరి పనలు తడిసినట్లయితే ఉప్పును నీళ్ళలో కలిపిగా, పొడి రూపంలో గాని వాడవచ్చున్నారు. ఒక కిలో ఉప్పును 20లీటర్ల నీటిలో కరిగించి ఆ ద్రావణాన్ని పనలపై చల్లాలన్నారు. ఉప్పు పొడి అయితే ఎకరాకు 40నుండి 60కిలోల పొడిని పనలమీద చల్లాలన్నారు. కళ్ళంలో తడిచిన ధాన్యాన్ని 2,3రోజులు ఎండబెట్టడానికి, కుదరకపోతే ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పుపొడి మరియు 20 కిలోల పొడి కలిపి పోగు పెట్టినట్లయితే వారం రోజుల వరకు చెడిపోకుండా కాపాడుకోవచ్చున్నారు.

## బుద్ధితో ఆలోచించండి - హృదయంతో పనిచేయండి

పొన్నూరు, డిసెంబర్ 11,ప్రభాతవార్త: బుద్దితో ఆలోచిస్తూ హృదయంతో పనిచేస్తే సత్ఫలితాలను పొందవచ్చని గ్లోబల్ ఆర్ఎంజి హెడ్ డాక్టర్ ఇఎస్ చక్రవర్తి సూచించారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రెషర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలకు విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఒక స్త్రీ విద్యను ఆర్జించితే ఒక తరానికి విద్యను అందించినట్లేనన్నారు. విద్యార్థులు మొదటా ఇంజనీరింగ్‌లో తాము ఎంచుకొన్న బ్రాంచ్‌ను ప్రేమించాలన్నారు ప్రతి బ్రాంచ్ ప్రాముఖ్యత కలదేనని, కష్టపడి చదివితే అన్ని బ్రాంచ్‌ల్లో ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉంటాయని తెలి పారు. తల్లిని గౌరవిం చినవారు సమాజాన్ని గౌరవి స్తారని, ఏదైనా కోల్పోయినా పర్వాలేదు కానీ వ్యక్తిత్వాన్ని కోలో ్పవద్దని కోరారు. విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లా డుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని 4జి,5జి టెక్నాలజీల కన్నా మాతాజీ, పితాజీలకు అత్యంత ప్రాధాన్యత వుందని తెలియజేశారు. ప్రతిభ అనేది ప్రస్తుత యుగాన్ని నడిపిస్తుందన్నారు. ప్రతిభతో పాటు విలువలతో కూడిన సమాజాన్ని స్థాపించడానికి విద్యార్థులు ఎంతో ముఖ్యమైన ప్రాత పోషించాలన్నారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు, విజ్ఞాన్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు సంవత్సరాలలో టెక్నాలజీలో ఎన్నో మార్పులు రాబోతున్నాయని, వాటిలో నైపుణ్యం పెంపొందించుకొంటే మెండుగా ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ ప్రసంగించారు. అనంతరం అతిథులను దుశ్శాలువాలతో సత్కరించారు.



## తడిసిన ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

### అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణశర్మ

కొల్లిపర.డిసెంబరు 11 ప్రభాతవార్త: వర్షానికి ధాన్యం ఎక్కడైనా తడిస్తే రైతులు ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణశర్మ పేర్కొన్నారు.ఆదివారం



మండల పరిధిలోని అత్తోట,చివలూరు,మున్నంగి,కొల్లిపర తదితర గ్రామాలలో వ్యవసాయాధికారులతో కలసి ఆయన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా శివన్నారాయణశర్మ మాట్లాడుతూ మండల గ్రామాల్లో వ్యవసాయశాఖ సిబ్బంది పంటలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు.వర్షానికి ఇప్పటి వరకు ఎటువంటి పంట నష్టం నమోదు కాలేదన్నారు.రైతులు తొందర పడి తడిచిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవద్దన్నారు.పంటలను పరిశీలించిన వారిలో జిల్లా వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు,ఏడిఏ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 'కొలిజియం సిఫార్సులకు కేంద్రం లోబడి ఉండాల్సిందే'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : కేంద్రం, న్యాయవ్యవస్థల మధ్య ఘర్షణ సరికాదని కొలిజియం సిఫార్సులను కేంద్రం తరచూ విడగొట్టి ఆమోదించటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల గురించి ధర్మాసనం ప్రస్తావిస్తున్న విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని అవగాహన సంస్థ సభ్యులు విజ్ఞప్తిచేశారు..ఈమధ్య ఇద్దరు చీఫ్ జస్టిస్‌లను బదిలీ చేయాలని కొలిజియం సిఫార్సు చేస్తే ఒకరిని మాత్రమే కేంద్రం బదిలీ చేసి రెండో జస్టిస్ విషయంలో ఏమీ మాట్లాడలేదనిపేర్కొన్నారు. వ్యవస్థల మధ్య ఎడతెగకుండా వివాదం సాగటం ప్రజాస్వామ్య వ్యవస్థకు శ్రేయస్కరం కాదని పేర్కొన్నారు.

## బైబిల్ క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

గుంటూరు విద్య, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఆధ్యాత్మిక చింతన అలవరు ్చకోవడం వలన యువతీ యువకులు విలువలతోకూడిన జీవితాన్ని అలవర్చుకోవచ్చని విశ్రాంత డిఎస్పీ (దిశ) కె.రవికుమార్ అన్నారు.ఫిరంగిపురం మండలం నుదురుపాడు గ్రామంలో నిర్వహించిన 22వ జిల్లాస్థాయి (ఉమ్మడి గుంటూరు) బైబిల్ క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా



విచ్చేసి ప్రసంగిస్తూ సాంకేతికంగా అభివృద్ది చెందుతున్న నేటి ప్రపంచముతో యువత పెడదారిన పడుతుందని దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉందని అలాంటి యువత బైబిల్ చదువుట ద్వారా ఆధ్యాత్మిక చింతన,మంచి ప్రవర ్తన అలవడుతుందని ఆయన అన్నారు.మరో అతిధి డాక్టర్ రెవ.ఫాదర్ మద్దు బాలస్వామి మాట్లాడుతూ బాలుడు నడవలసిన త్రోవను నేర్పితే పెద్దవాడైన తర్వాత అదే మంచిమార్గంలో పయనిస్తాడని కావున సంఘ కాపరులు,సండే స్కూల్స్ నిర్వహించాలని సూచించారు.అనంతరం ప్రధమస్థానంలో నిలిచిన కె.డెవిడ్(కొల్లూరు), ఎ.జోషి (చిలకలూరిపేట), రెండు,మూడవస్థానం ఎ.చిట్టిబాబు (నులకపేట),నాల్గవస్థానం డి.జాషువా (పేరేచర్ల),5వస్థానం జె.ఏసుమణి (గొరిజవోలు), 6వ స్థానం వై.జోనాహ్(నరసరావుపేట),7వ స్థానం జె.మరియమ్మ(గోరిజవోలు), 8వ స్థానం టి.స్వాతి(మలక్‌పేట) లకు అతిధులు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ల్యాంప్ డైరెక్టర్ కె.సాల్మన్‌పాల్,జెడి ్రటిసి కత్తేరేణమ్మ,మోహనరావు,భాస్కర్ ఉప్పలపాటి శ్రీనివాసరావు,స్టా లీన్,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ట్రావెల్ ఉత్పత్తులపై అవగాహన'

గుంటూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త : టాటా గ్రూపుకు చెందిన క్రోమా ఈ వింటర్ సీజన్ కోసం భారీ అత్యంత ఆకర్షణీయమైన రీతిలో ట్రావెల్ ఉత్పత్తులపై అవగాహన కల్పించడానికి రాయితీ ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు.డిసెంబర్ 8వ తేది నుండి అన్ని స్టోర్లతో పాటుగా క్రోమా డాట్ కామ్‌పై రాయితీ ప్రారంభమైందని పేర్కొన్నారు.

## భారతీయ ఆధ్యాత్మిక దివిటీలు శ్రీమద్భావగతం సామాజిక సందేశం, శ్రీహనుమ ద్విజయ నాటకం

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : భారతీయ ఆధ్యాత్మిక,సాంస్కృతిక జీవన స్రవంతి పట్టుకొమ్మలు శ్రీమద్‌భాగవతం సామాజిక సందేశం,శ్రీ హనమ ద్విజయ నాటకం అని ముఖ్యఅతిధులుగా పాల్గొని గ్రంధాలను ఆవిష్కరించిన ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి,చింతపల్లి శివరామకృష్ణలు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి



దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణ వేదికపై డాక్టర్ కోగంటి వెంకట రంగనాయకి సిహెచ్ సుబ్రహ్మణ్యేశ్వరీ రాసిన శ్రీభాగవతం సామాజిక సందేశం (ప్రథమభాగం),సంస్కృత మూలాన్ని ఆంధ్రీకరించిన శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు రచించిన శ్రీ హనుమద్ ద్విజయ నాటకం గ్రంధాలను ఆవిష్కరించే కార్యక్రమం జరిగింది.గ్రంధాల ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ ఏవి దక్షిణామూర్తి,డాక్టర్ డిఏన్ దీక్షితులు డాక్టర్ కెవిఎల్ఎన్ అప్పలాచార్యులు,కోగంటి వీర రాఘవాచార్యులు,కె.ఈ.స్థలసాయి,ఎంవి సత్యవతి,చింతపల్లి వరలక్ష్మీ,డాక్టర్ మైలవరపు లలితకుమారి ,ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య పలువురు సాహితీవేత్తలు,సాహిత్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'జీవనశైలి మార్పుల కారణంగానే లివర్ సమస్యలు'

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : మారుతున్న ఆహారపు అలవాట్లు,జీవనశైలి మార్పులతో లివర్ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని రమేష్ హాస్పటల్ సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ లోకేష్ అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆరోగ్యసభ జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో చాలా మందిలో ఊబకాయం, జంక్‌ఫుడ్, నిద్రలేమి కారణంగా గ్యాస్,కడుపు ఉబ్బరం,కడుపులో మంట వంటి సమస్యలు ఎదురవుతున్నాయని స్పష్టంచేశారు.అనుదిన వ్యాయామం,మితాహారం జీవనశైలిలో మార్పులు చేసుకుంటే లివర్ సంబంధిత వ్యాధుల నుండి బయట పడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అవగాహన సంస్థ వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి,పెద్దఎత్తున సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.



# సహకార సంఘాలతో రైతులకు మేలు

### - చంద్రబాబు, కరువు కవల పిల్లలు
### - మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అంబటి



సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : చిన్న, సన్న కారు రైతులకు సహకార సంఘాలతో మేలు జరుగుతుందని రాష్ట్ర మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, అంబటి రాంబాబులతో పాటు ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌లు అన్నారు. ఆదివారం ధూళిపాళ్ళ సొసైటీ సభలో వారితో పాటు కలెక్టర్ ఎల్.శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఆంధ్రా బ్యాంక్ రైతు సేవ సహకార సంఘం 38వ మహాసభకు రావడం సంతోషంగా ఉందన్నారు. సున్నా వడ్డీతో పంట రుణాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. మోసానికి ఆస్కారం లేకుండా ఈ క్రాప్ విధానాన్ని తీసుకువచ్చామన్నారు. పచ్చ పత్రికలు పని కట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. చంద్రబాబు, కరువు కవల పిల్లలని ఈ సందర్భంగా విమర్శించారు. రైతాంగ అభివృద్ధికి, వ్యవసాయ పరిపుష్ఠికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి రైతు బాంధవుడిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. బ్యాంక్‌కు రుణ పరిమితులు పెంచే అవకాశం చూడాలన్నారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలో 60 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి బాటలో నడుపుతున్న వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం ఛైర్మన్ నలబోతు శివన్నారాయణ అధ్యక్షత వహించారు. వ్యవసాయ అధికారి ఐ.మురళి, నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, భవనం రాఘవరెడ్డి, రావిపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయభాస్కరరెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, అచ్యుత శివప్రసాద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి, వారి అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం విశ్వబ్రాహ్మణుల పల్నాడు జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి వారు మూలస్తంభమని తెలియజేశారు. పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. చరిత్ర కలిగిన పల్నాడు ప్రాంతంలో నూతన కార్యవర్గం ఏర్పాటు ద్వారా విశ్వబ్రాహ్మణులు ఉన్నతంగా ఎదగాలన్నారు. సిఎం వై.ఎస్.జగన్ బిసిలకు రాజకీయంగా పెద్దపీట వేశారని, రాజ్యసభసభ్యులలో ముగ్గురు బిసిలు ఉండటం ఒక చరిత్ర అని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**ఆరామక్షేత్రానికి భూమిపూజ...**

ఆదివారం ఉదయం విశ్వబ్రాహ్మణులు ఆరామక్షేత్రానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ప్రతి వ్యక్తి చివరి దశలో గౌరవంగా సాగనంపేందుకు ఆరామక్షేత్రం వంటివి ప్రస్తుత కాలంలో ఎంతో అవసరమైందన్నారు. ఆరామక్షేత్రం నిర్మాణానికి తనవంతు సహాయం చేస్తానని ఎమ్మెల్యే గోపిరెడ్డి హామీ ఇచ్చారు.

## మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న మైనర్ బాలిక ఒకరు అదృశ్యమయ్యారు. సెయింట్‌ఆన్స్ కళాశాల వార్డెన్ ఎం.లూరి పట్టణ పోలీసులకు ఆదివారం ఇచ్చిన ఫిర్యాదులో వివరాలు ఇలా ఉన్నాయి. జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న శృతి అనే విద్యార్థిని 5వతేదీ మధ్యాహ్నం నుండి కనిపించడం లేదన్నారు. హాస్టల్ నుండి శృతి వెళ్ళిపోయినట్లు తెలియజేశారు. సమాచారం తల్లిదండ్రులకు హాస్టల్ నిర్వాహకులు తెలిపారు. వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అనన్య.. ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నరసరావుపేట, డిసెంబర్ 11 ప్రభాతవార్త : అనన్య హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. వివరాలను ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్యలు తెలియజేశారు. 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందన్నారు. 400 మందికి పైగా రోగులకు సీజనల్ వ్యాధులు, బిపి, షుగర్, థైరాయిడ్, నెమ్ము వ్యాధులకు సంబంధించి వైద్య సలహాలు, సూచనలు అందించామన్నారు. ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్, చెస్ట్ ఎక్స్‌రే నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భవిష్యత్తులోనూ తమకు ఇదే విధమైన ప్రోత్సాహం అందించాలని డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, డాక్టర్ సింగరాజు విద్యలు ఆకాంక్షించారు.

## వైకాపా ప్రభుత్వానికి ఓటమి తప్పదు : డాక్టర్ అరవింద్‌బాబు

రొంపిచర్ల, డిసెంబర్ 11 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వానికి ఓటమి తప్పదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు, మండలంలోని



అర్వపల్లి గ్రామంలో ఆయన పర్యటించి ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అరవింద్‌బాబు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వైకాపా అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. నిబంధనల పేరుతో అర్హులైన వారికి పథకాలను రద్దు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో సైకిల్ పాలన వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా పార్టీని ఓడించి తెలుగుదేశంపార్టీని ప్రజలు గెలిపించుకుంటారని డాక్టర్ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త : డిగ్రీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించారు. ఆదివారం వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. యూనివర్శిటీ విడుదల చేసిన ఫలితాల్లో బిఎస్సీ, బికాం గ్రూపుల్లో యూనివర్శిటీ స్థాయిలో తమ విద్యార్థులు బిఎస్‌సిలో షేక్.షర్మిల, టి.లక్ష్మిసౌజన్య, టి.శ్రీలత, షేక్.పర్వీన్, కె.మానస, పి.మౌనిక వర్షిణి, వెంకటలక్ష్మి, శ్రీవంతి 98 శాతం మార్కుల వరకు సాధించారని తెలియజేశారు. అదే విధంగా బికాంలో అత్యధికంగా బి.కాశీశ్వరి 97 మార్కులను సాధించడం జరిగిందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కె.నాసరయ్యలు అభినందించారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన



నకరికల్లు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, కండరాలు, కళ్ళు, స్త్రీల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ ఫణీంద్రరెడ్డి, మహేశ్వరరావు, వేణుగోపాలరావులు వైద్యసేవలను అందించారు శిబిరంలో 1140 మందికి వైద్య సేవలను అందించారు. సర్పంచ్ కొత్తపల్లి ప్రసాద్, సచివాలయ సిబ్బంది సి.హెచ్.మీరా, ఇమామ్‌వలి, బుడే, పింటు సేవలందించారు.

## శబరిమలైకు అయ్యప్పలు పయనం



క్రోసూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : కఠోర నియమాలతో 41 రోజులు దీక్షతో బయలుదేరిన అయ్యప్పలు మండల కేంద్రం నుండి సుమారు 26 మంది స్వాములు మాల ధరించి కఠినమైన నిష్ఠతో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో చన్నీటి స్నానాలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే ఒంటిపూట చద్ది భుజిస్తూ 41 రోజులు పూర్తి చేసుకొని ఉదయాన్నే ఇరుముడి కట్టించుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్ళారు. పలువురు భక్తులు అయ్యప్పమాలధారణ స్వాములకు వారుపోసి కానుకలు సమర్పించి స్వామివారి దీవెనలు అందుకున్నారు.

## ఎమ్మార్పీయస్ మహాజన సోషలిస్ట్ పార్టీ సమావేశం



క్రోసూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలో మహాజన సోషలిస్ట్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ బస్టాండ్ సెంటర్‌లో మరుగుదొడ్లు కట్టించమని ఎన్నోమార్లు గత ప్రభుత్వంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించడం జరిగిందన్నారు. బస్టాండ్ సెంటర్‌లో ప్రజలతో పాటు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రయాణికుల సమస్యను దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్‌తో పాటు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడవాటి కృపారావు, నందిగం దేవదాసు, రేపూడి ప్రభుదాసు, రవి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి: తెదేపా నేతల డిమాండ్

రాజుపాలెం, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మాండస్ తుఫాను వల్ల కోసినటువంటి వరి పంట, నూర్చిన ధాన్యం పంట పొలాల్లో ఉండటం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. అట్టహాసంగా ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల్లో ఇంతవరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేదని తెదేపా నేతలు పేర్కొన్నారు. మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులకు క్రాఫ్



ఇన్సూరెన్స్ వర్తింపజేయాలన్నారు. మండలంలోని 25 శాతం మాగాణి రైతులు క్రాప్ హాలిడేగా ప్రకటించారని రైతులను ఆదుకోవాలన్నారు. పత్తికి గిట్టుబాటు ధర లేదన్నారు. సి.సి.కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి కింద రుణాలు ఇవ్వాలన్నారు. క్వింటాకు రూ.1500లు తగ్గినందు వల్ల నష్టం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పి.పెద్దిరాజు, ఎం.మల్లయ్య, పి.తిరుపతయ్య, ఆళ్ళ వెంకటరామయ్య, పి.బాల వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, నలమోతుల వాసు, షేక్.అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

## 'మిశ్రమ పంటలతో రైతులకు లాభదాయకం'

వట్టిచెరుకూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్త : రైతులకు వ్యవసాయ సేద్యంలో అంతర పంటల సాగు, బహుళ అంచల సాగు, సేంద్రీయసాగులో ఉపయోగించే వివిధ రకాల కషాయాలు ద్రావణాల తయారీపై కార్యక్రమం జరిగింది. వట్టిచెరుకూరు మండల పరిధిలోని పుల్లడిగుంట వద్దగల రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు 254వ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు నేస్తం సీఈఓ





సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సేంద్రీయ రైతు ఏడుకొండలు మాట్లాడుతూ పూర్వం రైతులు వ్యవసాయంలో అంతర పంటల విధానాన్ని అమలుపరిచే వారని, కాలక్రమంలో పంటల సాగులో వివిధ మార్పులు సంభవించి రసాయనాలు వాడకంతోపాటు, మిశ్రమ పంటల విధానం తగ్గించి ఏక పంటలపై దృష్టి పెట్టారని తెలిపారు. ప్రస్తుతం ఏకపంట విధానంలో సేద్యం చేస్తున్న రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఏకపంట విధానం సేద్యం చేయడం వల్ల ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులు అంతర, మిశ్రమ పంటలు సేద్యం చేయడం వల్ల ఆశాజనకంగా ఉంటాయని ప్రముఖ సేంద్రీయ రైతు ఏడుకొండలు తెలిపారు. వివిధ కాలాలకు అనుగుణంగా బహుళ అంచల సాగు విధానంలో వివిధ రకాల పంటలను సాగు చేసుకున్నట్లయితే తక్కువ స్థలంలో ఎక్కువ రకాల పంటలను సేద్యం చేయవచ్చని తెలిపారు. ఈ పద్ధతిలో మొదటిగా పసుపు, అల్లం వంటి దుంపజాతిని 2వ అంచలుగా స్వల్పకాలంలో దిగుబడి నిచ్చే ఆకుకూరలు 3,4 అంచలుగా కాకర, బీర, సొర, వంగ, టమాటా వంటి మధ్యకాలిక కూరగాయ రకాలు 5వ అంచెగా దీర్ఘకాలిక రకాలైన బొప్పాయి, మునగ వంటి పంటలను సేద్యం చేయాలని తెలిపారు. ఈ పంటలను ఏ విధంగా సాగు చేసుకోవాలో నమూనాను ప్రత్యక్షంగా చూపించారు. ఈ పంటలన్నీ సేంద్రీయ సాగుకు పూర్తి అనుకూలమని తెలియపరుస్తూ, సంబంధిత కషాయాలు, ద్రావణాల తయారీ విధానం అవసరాన్ని బట్టి వాడకాని న్, నీటి వాడకం విధానాన్ని రైతులకు తెలిపారు. శిక్షణ పొందిన రైతులకు రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వేంకటేశ్వరరావు శిక్షణ పొందినందుకు గాను సర్టిఫికేట్లు అందజేశారు.

## పోటీపరీక్షల శిక్షణకు అనూహ్య స్పందన

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 11, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్ స్, ఉద్యోగాల భర్తీలో రాంకీ ఫౌండేషన్ అందిస్తున్న ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకోసం వర్షాభావం వలన తిరుపతి కేంద్రం తప్ప మిగతా రాష్ట్రవ్యాప్తంగా 9కేంద్రాల్లో నిర్వహించిన అర్హత పరీక్షకు 2000మందికి పైగా హాజరయ్యారని రామ్‌కి ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.వి.రామిరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గుంటూరు నగరంలో ఆంధ్ర ముస్లీం



కళాశాలలో 190మంది, నరసరావుపేట కేంద్రంలో 170, మాచర్లలో 90మంది, బాపట్లలో 60మంది అర్హత పరీక్షా రాశారని చెప్పారు. ఈనెల 13న ఫలితాలను ప్రకటిస్తామని చెప్పారు. అర్హత సాధించిన 300మంది మెరిట్ అభ్యర్థులకు గుంటూరు సమీపంలోని పెద్దపరిమి గ్రామంలో రెసిడెన్షియల్ విధానంలో ప్రిలిమ్స్ ఫైనల్ స్ ఫిజికల్ పిట్‌నెస్ అంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. అదేవిధంగా మరొక 500మందికి మెరిట్ ప్రాతిపదికన ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్‌తోపాటు నిపుణులతో శిక్షణ అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్ర ముస్లీం కళాశాల కరస్పాండెంట్ షేక్ సుభాని, ప్రిన్సిపాల్ షేక్ షహనాబ్ బేగం, రామ్‌కి ఫౌండేషన్ హెచ్‌ఆర్ మేనేజర్ సుమతి, రుద్ర కార్పొరేట్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేయాలి : సిపిఎం



సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం నాయకులు ఆదివారం కోరారు. పట్టణంలోని రైల్వేగేట్ సొసైటీ ఆవరణలో గంజి వీరస్వామి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు పిన్నమనేని పాములయ్య, బి.నరసింహారావు, గద్దె చలమయ్య, కె.దుర్గారావు, కౌన్సిలర్ మేరీగ్రేస్, ఆకుల హనుమంతరావు, జిడిసిసి బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, నాగుల్‌మీరా, లక్ష్మినారాయణ, చంద్ర, బిట్రా పానకాలు, బి.కుచేలుడు, వంగర శ్రీనివాసరావు, లింగయ్య తదితరులు పాల్గొని వీరాస్వామిని ఘనంగా సత్కరించారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు రూ.లక్షా 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. 450 మంది పేదలకు రగ్గులు, నిత్యావసర సరుకులు అందించారు.

## వెక్కిరిస్తున్న అధికారిక ప్రకటన బోర్డు !


సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : గుంటూరు రోడ్డు అమరావతి కాలువ వద్ద అధికారులు పెట్టిన బోర్డు వెక్కిరిస్తుందని, మున్సిపల్ అధికారులు అక్కడ వ్యర్థాలను పడవేస్తున్నారని బిజెపి నాయకులు



విమర్శించారు. ఆదివారం నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, ఎన్.వెంకటచలపతిరావులు వ్యర్థాలను పరిశీలించారు. వ్యర్థాలు అక్కడ పడవేయడం వలన చెడు నీరు కాలువలో కలిసి మంచినీరు కలుషితం అవుతుందన్నారు. భవిష్యత్తులో పెను ప్రమాదం జరుగుతుందన్నారు. హెచ్చరిక బోర్డులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు చెత్త వేస్తున్నారన్నారు. తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని బిజెపి నాయకులు కోరారు.

## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న కాలువలు

సత్తెనపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త : పట్టణంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడన ప్రభావంతో ఏ వీధిలో చూసినా జలమయంగా కనిపిస్తున్నాయి. మురుగు కాలువలు నిండి బురదనీరు రోడ్డుపైకి వస్తుంది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు



విమర్శిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలో కాలనీలు జలమయం అయ్యాయి. సమస్యను ఇప్పటికైనా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతురాలికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నివాళి



క్రోసూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : మండలంలోని పీసపాడు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు ఉన్నం తిరుపతిరావు భార్య లక్ష్మి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గ్రామానికి వెళ్లి లక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విద్యార్థులకు ఉపకారవేతనలు, వృద్ధులకు రగ్గుల పంపిణీ

పెదకూరపాడు, డిసెంబర్ 11 ప్రభాతవార్త : ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు మహి ళా న్యాయవాది జంపని శ్రీదేవి చేతుల మీదుగా ఇంజనీరింగ్



విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేశారు. వృద్ధులకు, వితంతువులకు, మహిళలకు దోమతెరలు, రగ్గులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యదర్శి షేక్.ముంతాజ్, కొండవీటి ప్రసాద్‌రావు, ఘట్టమనేని భాస్కర్, మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కిరణ్ పాల్గొన్నారు.

## లఖీంపూర్ హింస కేసులో సాక్షి సోదరుడిపై ఆయుధాలతో దాడి

**లఖీంపూర్‌ఖేరి, డిసెంబరు 11:** లఖీంపూర్‌లో గత యేడాది జరిగిన హింసాత్మక ఘటన కేసులో సాక్షి అయిన వ్యక్తి సోదరుడిపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారని ఆదివారం పోలీసులు తెలిపారు. అయితే 2021లో జరిగిన హింసాత్మక ఘటనకు సదరు వ్యక్తికి ఎటువంటి సంబంధం లేదని అయినా అతడి గత శుక్రవారం రాత్రి దాడి జరిగిందని వారు తెలిపారు. గాయపడిన యువకుడిని 2021 అక్టోబరు 3న లఖింపూర్ జరిగిన హింస కేసులో సాక్షి అయిన ప్రభ్‌జీత్‌సింగ్ సోదరుడైన సర్వజీత్‌సింగ్‌గా గుర్తించారు. కాగా ఈ హింసలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు, ఇద్దరు బిజెపి కార్యకర్తలు, ఒక డ్రైవర్ మొత్తం ఎనిమిది మంది మృతి చెందిన విషయం తెలిసిందే. తన స్నేహితుడు టికునియా పట్టణంలో నిర్వహించిన ఓ విందుకు హాజరయ్యేందుకు వెళుతుండగా తనపై దాడిజరిగిందని సర్వజీత్‌సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితుడు వికాస్‌దాస్యా అతడి సహచరుడు కలిసి తనను దుర్భాషలాడమే కాకుండా ఆయుధాలతో దాడి చేసి గాయపరిచారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు 307 సెక్షన్ కింద (హత్యాయత్నం) కేసు నమోదు చేశామని, చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.



## మున్సిపల్ ఓటమిపై ఢిల్లీ బిజెపి చీఫ్ రాజీనామా

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో భారతీయజనతాపార్టీ ఓటమికి నైతికబాధ్యత వహిస్తూ బిజెపి అధ్యక్షుడు ఆదేశ్‌గుప్తా రాజీనామా చేసారు. నగర యూనిట్ ఉపాధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవను తాత్కాలిక అధ్యక్షుడుగా నియమిస్తూ బిజెపి హైకమాండ్ ఆదేశాలు జారీచేసింది. ఎంసిడి ఎన్నికల్లో పార్టీ ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదు. అందుకే నైతికబాధ్యతగా ఓటమికి బాధ్యునిగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా మార్గదర్శకాలమేరకు ఆయన రాజీనామాను ఆమోదించారు. పార్టీ జాతీయ కార్యదర్శి అరుణ్‌సింగ్ ఈమేరకు ఒక లేఖలో ఆయనకు తెలిపారు. అంతేకాకుండా సచ్‌దేవను తాత్కాలిక అధ్యక్షునిగా నియమించారు. ఢిల్లీ విభాగం బిజెపిలోని వివిధ విభాగాలనుంచి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై గుప్తాపై అనేక నిందలు, విమర్శలు ఎదురయ్యాయి. బిజెపి 15 ఏళ్లపాటు పాలించిన ఢిల్లీ కార్పొరేషన్‌లో ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ పాగా వేసింది అందుకు కారణం ఢిల్లీ నగర విభాగమేనని దుమ్మెత్తిపోసారు. ఢిల్లీ యూనిట్ బిజెపి రెండు సమావేశాలునిర్వహించింది. ఒకటి పార్టీ కార్యవర్గంతోను మరోటి పార్టీ ఎన్నికల ఫలితాలపైన చర్చలు జరిగాయి. సమావేశంలో నాయకులు అందరూ కూడా గుప్తా వైఖరిపైన వేలుపెట్టిచూపించారు. అంతేకాకుండా పార్టీ నాయకత్వం ప్రక్షాళన జరగాలన్న డిమాండ్‌ను తెచ్చారని సమాచారం. గడచిన కొంతకాలంగా గుప్తాపై వ్యతిరేకత ఉందని, ఈ ఎన్నికల ఫలితాలతో పార్టీ సమావేశంలో అదిసాంతా బయటపడిందని సీనియర్‌నేత ఒకరు అన్నారు. పార్టీకి పట్టున్న పశ్చిమ పటేల్‌నగర్, తూర్పుపటేల్‌నగర్, రంజిత్ నగర్, బల్జీత్‌నగర్‌లలో కూడా నష్టపోవడంతో ఆయనపై విమర్శలు ఎక్కుపెట్టారు. గుప్తా తన సొంత వార్డు పటేల్‌నగర్‌లో కూడా పార్టీ గెలవలేకపోయిందని ఆయనపై ధ్వజమెత్తారు. 2017 ఎన్నికల్లో పార్టీ ఈ అన్ని వార్డుల్లోనుగెలిచి ఉంది. 2017లో గుప్తా స్వయంగా వెస్ట్ పటేల్‌నగర్‌నుంచి ఎన్నికయ్యారు. పార్టీ అంతర్గత వర్గాల కథనం ప్రకారం గుప్తా ప్రచార బాధ్యతలు మొత్తం తనవద్దనే ఉంచుకున్నారని, పటేల్‌నగర్‌లో తన సొంత మనుషులను కూడా పక్కన పెట్టారని ఆరోపించారు.



## 56 కోట్లమంది ఓటర్లు ఆధార్‌తో లింక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశవ్యాప్తంగా ఓటర్లు ఆధార్‌తో లింక్‌చేసుకోవాలన్న నిబంధనకు అనుగుణంగా ఇప్పటివరకూ 55నుండి 56 కోట్లమంది ఆధార్‌తో లింక్‌చేసుకున్నారని భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. సుమారు 95 కోట్ల మంది రిజిస్టర్ అయిన ఓటర్లు ఉండగా వారిలో అత్యధికశాతం ఆధార్‌తో లింక్ చేసుకున్నట్లు ఇసి తెలిపింది. ప్రజాప్రాతినిధ్య చట్టానికి గడచిన ఏడాది డిసెంబరులో సవరణ తెచ్చారని, ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఆధార్‌ను ఓటర్ రిజిస్టరులో నమోదుచేసుకోవాలని లింక్‌చేసుకోవాలని తెలిపింది. ఏడాది తర్వాత ఈ సంవత్సరం కేంద్రన్యాయశాఖ ఎన్నికల చట్టంలో వచ్చిన మార్పులను ఖచ్చితంగా అమలుచేయాలని నిబంధనలు తెచ్చింది. న్యాయశాఖ నోటిఫికేషన్‌ప్రకారం కొత్తగా ఫామ్6బిని ప్రవేశపెట్టారు. ప్రస్తుతఓటర్లు తమ ఆధార్‌నంబరును ఎన్నికల సంఘం అధికారులకు ఈ ఫామ్‌లోనే తెలియజేయాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950(43వ అధ్యాయం)సెక్షన్23 సబ్‌సెక్షన్ (5)ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి లేదా అంతకు ముందుకానీ ఎన్నికల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని తమ ఆధార్‌నెంబరును తెలియజేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఆగస్టు ఒకటవ తేదీనుంచి ఈ కొత్తఫారం అమలుకు తెచ్చింది. జులైలో ఎన్నికలసంఘం కూడా తమ సిబ్బందికి తీవ్రస్థాయి హెచ్చరికలు కూడా చేసింది. ఓటర్లు అందచేసిన ఆధార్‌నెంబరును ఎవ్వరు దుర్వినియోగం చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

## 18 యేళ్లకే మేయర్‌గా ఎన్నిక

### అమెరికాలో చరిత్ర సృష్టించిన నల్లజాతి విద్యార్థి!



**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాలో 18 ఏళ్ల విద్యార్థి చరిత్ర సృష్టించారు. తూర్పు అర్కాన్సాస్‌లోని ఒక చిన్న నగరానికి మేయర్‌గా ఎన్నికైన అతిచిన్న వయస్కుడిగా రికార్డులకెక్కాడు. నల్లజాతీయుడైన జైలెన్ స్మిత్ ఏర్లే నగరానికి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఫలితంగా అమెరికాలో ఓ నగరానికి మేయర్‌గా ఎన్నికైన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించారు. అంతే కాదు, అమెరికాలోని ఆఫ్రికన్ అమెరికన్ మేయర్స్ అసోసియేషన్‌లో అత్యంత పిన్న వయస్కుడైన ఫ్రీలాండ్‌మేయర్ జిన్నీ బిట్ వయసు 35 ఏళ్లు కాగా, ఇప్పుడా రికార్డును స్మిత్ తుడిచిపెట్టేశారు. ఎర్లే హైస్కూల్ గ్రాడ్యుయేట్ అయిన స్మిత్ ఈ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేశారు. టెన్నెస్సీలోని మెంఫిస్‌కు పశ్చిమంగా 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్లే నగరంలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. 1800 మంది మాత్రమే నివసించే ఈ నగరంలో ప్రజా భద్రతను మెరుగుపరుస్తానని, కిరాణా సహా కొత్త వ్యాపారాలను తీసుకొస్తానని ప్రచారం చేశాడు. స్మిత్ ప్రస్తుతం అర్కాన్సాస్‌లోని వెస్ట్ మెంఫిస్‌లోని ఆర్కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ మిడ్ సౌత్ విద్యార్థి. తాను చాలా చిన్నవాడినైనా ప్రజలు తనను ఆదరించారని, తనకు అనుభవం ఉందా? లేదా అన్న విషయాన్ని పట్టించుకోలేదని, తానొక హైస్కూలు విద్యార్థినన్న విషయాన్ని కూడా చూడకుండా తనను గెలిపించారని స్మిత్ ఆనందం వ్యక్తం చేశారు.

# హిమాచల్‌ప్రదేశ్ సిఎంగా సుఖ్వీందర్‌సింగ్ సుఖు ప్రమాణం

## డిప్యూటీ సిఎంగా ముఖేశ్‌అగ్నిహోత్రి

**సిమ్లా, డిసెంబరు 11:** హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని కాంగ్రెస్ పార్టీ ఓడించింది. ఇప్పటి వరకు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న ముఖేశ్ అగ్నిహోత్రి ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాష్ట్ర రాజధాని సిమ్లాలోని రిడ్జి వద్ద నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. ముఖ్యమంత్రి సుఖుతో, అగ్నిహోత్రితో డిప్యూటీ సిఎంగా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, పార్టీ సీనియర్ నేత, ఎంపి కె.సి. వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి పదవి కోసం అనేకమంది పోటీపడటంతో వారి పేర్లపై సుదీర్ఘంగా, తీవ్రంగా చర్చలు జరిపిన తర్వాత పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి పదవికి శనివారం సుఖ్వీందర్‌సింగ్ సుఖు పేరును ప్రకటించింది. సుఖు పార్టీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుతం నదౌన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగా ముఖేశ్ అగ్నిహోత్రిని ఉపముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడిన ప్రతిభాసింగ్‌సహా పోటీదారులందనీ దాటుకుని ముఖ్యమంత్రి పీఠానికి చేరుకున్నారు. ప్రతిభాసింగ్ రాష్ట్రానికి ఆరుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించిన దివంగత వీరభద్రసింగ్ సతీమణి. అలాగే సిఎల్పీ నేతగా పదవీవిరమణ చేయనున్న ముఖేశ్‌అగ్నిహోత్రితోపాటు మెజారిటీ ఎమ్మెల్యేలు సుఖుకు మద్దతు పలికారు. ప్రత్యర్థి శిబిరాలను శాంతింపజేయడానికి ఓ ఫార్ములాను పార్టీ అధిష్ఠానం రూపొందించి ముఖ్యమంత్రిగా సుఖును ప్రకటించడంతోపాటుగా ముఖేశ్ అగ్నిహోత్రికి ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు. హిమాచల్‌ప్రదేశ్ ఈ నెల 8న ఎన్నికల్లో 68 స్థానాలున్న అసెంబ్లీలో 40 సీట్లు గెలుచుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ బలం పుంజుకుంది. ఇదిలా ఉండగా ఎంత ప్రయత్నం చేసినా బిజెపి ఈ ఎన్నికల్లో 25 సీట్లకే పరిమితం కాగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచారు. 1966లో హిమాచల్‌లో విలీనం అయిన నాలాగఢ్, ఉనా, హమీర్‌పూర్, కాంగ్ర, లోయర్ హిల్స్ ఆఫ్ కులూతో కూడిన దిగువ హిమాచల్ నుంచి ముఖ్యమంత్రిగా తొలి కాంగ్రెస్ నాయకుడు సుఖుయే కావడం విశేషం. హమీర్‌పూర్ జిల్లా నుంచి రెండో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు. కాగా, మొదటి ముఖ్యమంత్రి బిజెపికి చెందిన ప్రేమ్‌కుమార్ ధుమాల్.



# హైకమాండ్ సమన్వయంతోనే హిమాచల్‌లో గెలుపు

## ప్రమాణస్వీకార వేదికపై ఐక్యత సంకేతాలు

**సిమ్లా, డిసెంబరు 11:** హిమాలయ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ పార్టీ మొత్తం సమైక్యంగా నిలిచినట్లు సంకేతాలిచ్చారు. సిఎం రేసులో పలువురు అభ్యర్థులు పోటీపడినా చివరకు సుఖ్వీందర్ సుఖుకు ఆ పదవి వరించింది ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా వేదికపై రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీలతోపాటు ముఖ్యమంత్రిగా పోటీపడిన వారుకూడా ఉండటం ఐక్యతను సూచిస్తున్నట్లు కనిపించింది. డిప్యూటీ సిఎంగా ముఖేష్ అగ్నిహోత్రిని ఎంపికచేసిన సంగతి తెలిసిందే. రిడ్జ్‌మైదాన్‌లో ఈప్రమాణ స్వీకారం జరిగింది. దివంగత ముఖ్య మంత్రి, రాజకుటుంబీకుడు ఆరు పర్యాయాలు సిఎం అయిన వీరభద్రసింగ్ చిత్రపటానికి ముందు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కూడా గాంధీ కుటుంబీకులతో కలిసి సిమ్లాకు వచ్చారు. రాహుల్‌గాంధీ హిమాచల్‌లోని ఎంపి, దివంగత సిఎం సతీమణి ప్రతిభాసింగ్‌ను ఆలింగనం చేసుకుని తన అభిమానాన్ని చాటిచెప్పారు. ఇప్పటివరకూ అసెంబ్లీలో విపక్షనేతగా ఉన్న ముఖేష్ అగ్నిహోత్రిని డిప్యూటి సిఎంగా నియమించడంలో కూడా కాంగ్రెస్ హైకమాండ్ సమన్వయం పాటించింది. అగ్నిహోత్రి వీరభద్రసింగ్‌కు ప్రధాన అనుయాయుడుగా కొనసాగారు. ప్రతిభాసింగ్ కూడా తనకు రానిపక్షంలో అగ్నిహోత్రికి ఇవ్వాలని హైకమాండ్ వద్ద పట్టుబట్టారు.



ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మొట్టమొదటి ఎన్నికల విజయం కావడంతో పార్టీ శ్రేణులు ఆమెను ఆకాశానికి ఎత్తేసాయి. యుపి బాధ్యతలు నిర్వహించిన ప్రియాంక పార్టీ ఓటమితో కొంత వెనకడుగు వేసారు. కానీ హిమాచల్ ఎన్నికల్లో ఆమె పూర్తి బాధ్యతలు తీసుకుని ముందుకు నడిపించారు. కాంగ్రెస్‌ప్రచార కమిటీని నాదౌన్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత కొత్త ముఖ్యమంత్రిప్రచారకమిటీ బాధ్యతలు స్వీకరించి నడిపించారు. ఒక బస్‌డ్రైవర్ కుమారుడు అయిన సుఖు తన పొలిటికల్ కెరీర్‌ను హిమాచల్‌ప్రదేశ్ యూనివర్సిటీ నుంచే ప్రారంభించారు. అంచలంచెలుగా ఎదిగి ఇపుడు ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించబోతున్నారు.

## ఆప్ వల్లే గుజరాత్‌లో కాంగ్రెస్‌కు భారీ గండి: ఎన్నికల ఇన్‌ఛార్జి అశోక్ గెహ్లాట్

**బుంది(రాజస్థాన్), డిసెంబరు 11:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఆమ్ ఆద్మీపార్టీ కూడా ముఖ్యకారణమని రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అన్నారు. కాంగ్రెస్ ఓటుబ్యాంకుకు ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ గండికొట్టిందనే భావించాలన్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ఇన్‌ఛార్జిగా గెహ్లోత్ వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ తమ పార్టీకి భారీ నష్టం చేకూర్చారన్నారు. బిజెపిగెలుపులోప్రధానిమోడీ ఉత్తేజకరమైన ప్రచారంకూడా ఒక కారణమని ఆయన అన్నారు. ప్రధాని మూడునెలల పాటుప్రచారం చేసారని, అనేక ర్యాలీలు నిర్వహించాని అదికూడా ఒక కారణవని అశోక్ గెహ్లోత్ తెలిపారు. కాంగ్రెస్ ప్రచారంలో కూడా బాగా వెనుక బడిందన్న మాట వాస్తవమేనన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌పై బిజెపి చరిత్రాత్మక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న తరుణంలో కాంగ్రెస్ సీనియర్‌నేతగా గెహ్లోత్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టించాయి.



గుజరాత్‌ప్రచారంలో ఆప్ తన పూర్తిశక్తినంతటినీ వినియోగించింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అన్ని స్థానాల్లోను డిపాజిట్లు కోల్పోయిన తర్వాత ఈసారి పూర్తిస్థాయిలో ప్రచారానికి దిగింది. ఒకానొకదశలో బిజెపినుంచి ఆప్ ప్రభుత్వం ఏర్పాటుచేసేస్తుందనికూడా భావించారు. అయితే బిజెపి వ్యూహాలకు అనుగుణంగా కదలికచూపించడంలో విఫలం అయింది. ఈ సారి కాంగ్రెస్‌పార్టీ శాసనసభలో విపక్ష హోదాను కూడా కోల్పోతున్నది. ఈఎన్నికల వ్యూహాలపై గెహ్లోత్ స్పందించి ఆప్ వల్లే కాంగ్రెస్‌కు ఎన్నికల్లో భారీ నష్టం చేకూరిందని చెప్పారు.

# విపక్షపార్టీలన్నీ చేయికలిపితే భారీ మెజార్టీ ఖాయం

## వచ్చే సార్వత్రిక ఎన్నికలపై బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా, డిసెంబరు 11:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఎలాంటిమూడో ఫ్రంట్ ఉండదని, వచ్చే ఎన్నికల్లో ఏర్పాటయ్యేది ప్రధాన కూటమి అని బీహార్ సిఎం నితీష్ కుమార్‌పేర్కొన్నారు. పార్టీసమావేశంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ బిజెపిని వ్యతిరేకించే పార్టీలన్నీ చేయికలిపితే భారీ మెజార్టీని కూడా సాధించగలమని ఆయన జోస్యం చెప్పారు. అప్పటివరకూ తాను ఐక్యత కోసమే కృషిచేస్తానన్నారు. ఇటీవలి కాలం వరకూ వివిధ విపక్ష పార్టీలనాయకులందరినీ కలిసిన నితీష్ మాట్లాడుతూ కొందరు తాను జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెట్టానని అంటున్నారని, అలాంటి ఆలోచనలే తనకు లేవని తనకు ప్రధాని కావాలన్న అభిలాష కూడా లేదని నితీష్ స్పష్టంచేసారు. 71 ఏళ్ల బీహార్‌నేత మాట్లాడుతూ 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెడియుకి వ్యతిరేకంగా పనిచేసిందని, ఆ సమయంలో కూటమి ఉన్నప్పటికీ జెడియుకు వ్యతిరేకంగా పనిచేసిందని దుయ్యబట్టారు. కూటమివల్లనే గత ఎన్నికల్లో అసంతృప్తికరంగా ఫలితాలు వచ్చాయన్నారు. తన పాత మిత్రుడి పేరునుప్రస్తావించకుండా జెడియు చీఫ్ ఆపార్టీపై ధ్వజమెత్తారు. కూటమికి ముందు ఆపార్టీ ఎప్పుడూ కొన్ని సీట్లు కూడా గెలిచిన సందర్భాలు లేవని, 2005 లేదా 2010లో కూడా అతితక్కువసీట్లు మాత్రమే సాధించిన ఆ పాతమిత్రుడికి 2020లో మనకు వ్యతిరేకంగా పనిచేసి వ్యూహాలు మార్చి ఎక్కువసీట్లు సాధించాడని, మిత్ర బంధాన్ని విస్మరించారని మన అభ్యర్థులు ఓటమి కోసమే ఎక్కువ పనిచేసారని దుయ్యబట్టారు. మీడియా కూడా వాస్తవాలు రాసేందుకు వెనుకంజవేస్తోందని, వారివద్ద రికార్డులు మొత్తం ఉన్నాయని, అయితే అధికారం కోల్పోతే మీడియా వాటన్నింటినీ ప్రచురిస్తుందని నితీష్ చెప్పారు. మిత్రపక్షంతో కూటమి కట్టినా బీహార్ కు ఎలాంటి ఫలితంరాలేదని, బీహార్‌కు ప్రత్యేకహోదా డిమాండ్ రాలేదని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వంఉన్నా కూడా బీహార్‌కు ప్రయోజనం లేకపోయిందని అన్నారు. బ్రిటిష్‌కాలంనుంచి ప్రకాశించిన రాష్ట్రంనుంచి వచ్చిన వ్యక్తికావడంతో సహజంగానే ఆయనకు బ్రిటిష్ వైఖరి పోలేదని ఎద్దేవా చేసారు. పేదరాష్ట్రాలను అభివృద్ధి చేయకుండా ఏదేశం కూడా అభివృద్ధిలోకి రాలేదని నితీష్‌కుమార్ బిజెపిపైనా, ప్రధాని మోడీపైనా పార్టీ సమావేశంలో సెటైర్లు వేసారు.




# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

## 65.35 కోట్లకు చేరుకున్న కేసులు

## 66.58 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, డిసెంబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. రోజురోజుకూ చిన్నదేశాల్లో ఈవైరస్ ఆందోళనలను రేకెత్తిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 65.35 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.58 లక్షలమందిచనిపోయారు. కొత్తగా 2.19 లక్షలమందికి వైరస్ సంక్రమించిందని అంతర్జాతీయ సంస్థలు పేర్కొంటున్నాయి. మరో 37,475 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 62.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.78 కోట్లవరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.03 కోట్లమందికికరోనాసోకి 19.68 లక్షలమందిచనిపోయారు. మంరో 7771 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.05 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.99 కోట్లకుపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 15.69 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.16 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.02 లక్షలమందిచనిపోయారు. మరో 9554 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 85.88 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.57 కోట్లకుపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 13.37 లక్షలమందిచనిపోయారు. మరో 10,199 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 7.4కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,42,131 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతూ కనిపిస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకకుపైగాకేసులునమోదుకాగా వారిలో 2,58,238 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉంటే మరో 4,40,449 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.32 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 22,617 మంది చనిపోయారు. రికవరీలు 1.28కోట్లవరకూ ఉన్నాయని మరో 4,27,357 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరి చికిత్సలు పొందుతున్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 173, నలుగురు మృతి

## దేశంలో మొత్తం బాధితులు 4,46,74,822

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173 కేసులు నమోదయ్యాయి. నలుగురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,822కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,251 మంది కోలుకోగా 3913 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,170కి చేరగా,79,87,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,107కి చేరింది.అందులో 67,54,163మంది కోలుకున్నారు.71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,526కి చేరింది. అందులో 40,29,810మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,254కి చేరింది. అందులో 35,56.134మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## బంగ్లా పిఎం షేక్ హసీనాకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ



**ఢాకా, డిసెంబరు 11:** బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనాకు వ్యతిరేకంగా ప్రధాన ప్రతిపక్షం బిఎన్‌పి భారీ నిరసన ర్యాలీని నిర్వహించింది. ప్రధానమంత్రి షేక్ హసీనా వెంటనే రాజీనామాచేసి తాజాగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీకి చెందిన ఏడుగురు ప్రజాప్రతినిధులు తమ రాజీనామాలు కూడా ప్రకటించారు. ఢాకాలోని గోలప్‌బాఫ్ ప్రాంతంలో ఈ ర్యాలీని భారీ బందోబస్తు నిఘా మధ్య కొనసాగించారు. షేక్ హసీనా ఓట్లదొంగ అని నినాదాలుచేసారు. ఢాకాకు తూర్పున ఉన్న నగరప్రాంతంలో బహిరంగసభనను కూడా నిర్వహించారు. పరిసర వాసులు, ఆఫీసులకువెళ్లేవారు ఇతరత్రా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజారావాణా కూడా స్తంభించిపోయింది. కార్యకర్తలు ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. సుమారు పదిలక్షలమందికిపైగా ర్యాలీలో పాల్గొన్నట్లు అంచనా. ఇందుకు ధీటుగా అధికారంలోని అవామి లీగ్ కార్యకర్తలు కూడా భారీ ఎత్తున ప్రభుత్వ మద్దతు ర్యాలీలునిర్వహించారు. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా తాము పార్లమెంటులోచేరామని ఇపుడు ఉండాలా వైదొలగాలా అన్న అంవంలో ఎలాంటి భిన్నస్వరాలు లేవని బిఎన్‌పి ప్రనతినిది రుమిన్ ఫర్హానా ర్యాలీలో క్రటించారు. ప్రస్తుత ప్రభుత్వం ఏకపక్షంగా నడుస్తోంది. ఎన్నికల్లో రిగ్గింగ్, విపక్ష నేతలను హింసించి అధికారంలోకి వచ్చిందని, అంతేకాకుండా అనేకమందిని గల్లంతుచేసిందని, మరికొందరిని చట్టవిరుద్ధంగా చట్టానికి దొరక్కుండా హత్యలు చేయించిందని పేర్కొన్నారు. అవినీతిలో కూరుకుని పోయిన ఈ హసీనా ప్రభుత్వం వెంటనే గద్దెదిగిపోవాలని వారు పట్టుబట్టారు.



## వేతనాలను పెంచాలని బ్రిటన్‌లో పెద్ద ఎత్తున నిరసన

**లండన్, డిసెంబరు 11:** బ్రిటన్‌లో పెద్ద ఎత్తున సమ్మెజరుగుతోంది. ఆ సమ్మెలో రైల్వే విమానం, బస్సు, అంబులెన్స్, నర్సింగ్, టీచింగ్ సిబ్బంది సహా వివిధ శాఖలకు చెందిన రెండు లక్షలకుపైగా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈపరిణామంతోబ్రిటన్‌లో అన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. సమ్మెకారణంగా స్థానికప్రజలతోపాటు పర్యాటకులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులన్నీ ఆందోళనకారులతో నిండిపోయాయి. జీతాలు పెంచాలని ఉమ్మడి లక్ష్యంతో ఈనిరసన చేస్తున్నారు. ద్రవ్యోల్బణంపెరిగిన స్థాయిలో తమ జీతాలు పెరగడంలేదని ఉద్యోగులు అంటున్నారు. బ్రిటన్‌లోప్రస్తుతం ద్రవ్యోల్బణంరేటు 11.1శాతంగా ఉంది. కానీ జీతాలను మాత్రం అంతంతమాత్రంగానే పెంచారు. నర్సింగ్ సిబ్బంది జీతం 4.75శాతం, అంబులెన్స్ సిబ్బంది జీతం నాలుగుశాతం పెంచారు. పోస్టల్ ఉద్యోగులకు తొమ్మిదిశాతం వేతన పెంపును ఆఫర్‌చేస్తే వారు తిరస్కరించారు. ఇలా వేతనాలను అనుకున్న స్థాయిలోపెంచకపోవడంతో వారంతా అసంతృప్తితోఉన్నారు. ఈనెల 23నుంచి గాట్విక్, హీత్రో, మాంచెస్టర్, బర్మింగ్‌హామ్, గ్లాస్గో, కార్డిఫ్‌లలో విమానాశ్రయ సిబ్బందికూడా సమ్మెలో పాల్గొంటున్నారు. సమ్మె ప్రభావాన్ని నివారించేందుకు ఎయిర్ పోర్టులు ఓడరేవుల దగ్గరసైన్యాన్ని మొహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.దాదాపు 40వేల మంది రైల్వేకార్మికులు డిసెంబరు 13నుంచి 17వరకూ లక్షమంది నర్సులు డిసెంబరు 15, 20 తేదీల్లో సమ్మెకు సిద్ధం అవుతున్నారు. ఈనెల 21,28తేదీల్లో అంబులెన్స్ కార్మికులుసైతం సమ్మెకు దిగుతున్నారు. క్రిస్మస్ పండుగ వేళలో ఈ సమ్మె జరుగుతుండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## చంద్రుడి సమీపానికి వెళ్లివచ్చిన నాసా స్పేస్ క్యాప్సుల్

### నేడు పసిఫిక్ సముద్రంలో పడనుంది

**న్యూఢిల్లీ, డిసెంబరు11:** నాసా చేపట్టిన జాబిల్లి యాత్ర చివరి దశకు చేరింది. నేడు ఒరియన్ స్పేస్ క్యాప్సుల్ పసిఫిక్ సముద్రంలో పడనుంది. అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 9.40 సమయంలో ఇది సముద్రంలో పడుతుందని అంచనావేశారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత చంద్రుడి సమీపానికి వెళ్లి వచ్చిన స్పేస్ క్యాప్సుల్ సముద్రంలో పడనుంది. గతంలో అపొలో 17 ప్రాజెక్టులో చివరిసారిగా సిబ్బందితో ఉన్న క్యాప్సుల్ భూమిని చేరుకుంది. గత వారం ఈ స్పేస్ క్రాఫ్ట్ ఇంజిన్లు శక్తిమంతమైన కదలికలతో దిశను మార్చాయి. దీంతో ఇది చంద్రుడివైపు నుంచి భూమి వైపు కదలడం మొదలైంది. గంటకు 40వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనుంది. ఇది శబ్దవేగం కంటే 32 రెట్లు అధికం. ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత టాప్ స్పీడ్‌ను అందుకుంటుంది. భూ వాతావరణంలోకి రాగానే ఒరియన్ చుట్టూ మూడువేల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పుట్టుకొస్తుందని అంచనా వేస్తున్నారు. దీని చుట్టూ అమర్చిన ఉష్ణ రక్షణ కవచాలను ఈ సమయంలో పరీక్షించనున్నారు. ఇవి విజయవంతంగా పనిచేస్తే భవిష్యత్తులో వ్యోమగాములకు ఒరియన్ నమ్మకమైన స్పేస్ క్యాప్సుల్‌గా అవతరిస్తుంది. హీట్ షీల్డ్ అత్యంత ముఖ్యమైన పరికరం. ఇది స్పేస్ క్రాఫ్ట్, లోపల ఉన్న వ్యోమగాముల రక్షణకు చాలా కీలకం. అందుకే అది పనిచేయడం చాలా అవసరం అని ఆర్టెమిస్ మిషన్ మేనేజర్ మైక్ సారఫిన్ పేర్కొన్నారు. ఒరియన్ క్యాప్సుల్‌ను 2014లో పరిశీలించారు. అప్పట్లో కొంచెం తక్కువ ఒత్తిడితో దీని పరీక్ష జరిగింది. కానీ ఇప్పుడు పూర్తిస్థాయిలో దీని హీట్‌షీల్డ్ సత్తా తెలియనుంది. ఇది కిందకు దిగే సమయంలో దాదాపు 12పారాచూట్లు వినియోగించనున్నారు. సముద్రంలో పడిన ఈ క్యాప్సుల్‌ను తీరానికి చేర్చేందుకు యూఎస్ఎస్ పోర్ట్ ల్యాండ్ పసిఫిక్ సముద్రంలో సిద్ధంగా ఉంది. గతంలో నిర్వహించిన అపోలో మిషన్ లో క్యాప్సుల్‌ను రికవరీ చేసే బాధ్యతను హెలికాప్టర్లు చూసుకున్నాయి. కానీ ఈ సారిభిన్నంగా యుద్ధనౌకను వాడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే 2024లో ఆర్టెమిస్2 యాత్రను నాసా నిర్వహిస్తుంది. అందులో నలుగురు వ్యోమగాములు ఉంటారు. అయితే వారు చంద్రుడిపై దిగరు. జాబిలి ఉపరితలానికి 9 వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చంద్రుడిని చుట్టి వస్తారు. ఆ యాత్ర విజయవంతమైతే విశ్వంలో మనిషి ప్రయాణించిన అత్యంత ఎక్కువదూరం అదే కానుంది. 2025లో ఆర్టెమిస్ 3 జరుగుతుంది. ఆ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములు చంద్రుడి దక్షిణ ధృవంపై కాలుమోపుతారు. ఇందుకోసం ఒరాయన్ స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌షిప్ వ్యోమనౌకపై ఆధారపడనున్నారు. ఒరాయన్ తొలుత చంద్రుడి కక్ష్యలోని స్టార్‌షిప్‌తో అనుసంధానమవుతుంది. అప్పుడు ఒరాయన్‌లోని వ్యోమగాములు ఆ వ్యోమనౌకలోకి ప్రవేశిస్తారు. భూకక్ష్య లోని డిపో నుంచి స్టార్‌షిప్‌నకు ఇంధనం అందుతుంది. తర్వాతి దశలో గేట్‌వే పేరుతో చంద్రుడి కక్ష్యలో ఒక మజిలీ కేంద్రాన్ని నాసా ఏర్పాటు చేస్తుంది.



# కాణిపాకం దేవస్థానంలో 15 మంది హోంగార్డుల తొలగింపు

**కాణిపాకం, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరి కాణి పాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న 15 మంది హోంగార్డులను విధుల నుండి తొలగిస్తూ జిల్లా ఎసీ్ప రిషాం త్‌రెడ్డి శుక్రవారం ఉత్వర్తులు జారీ చేశారు. దినదినాభివృద్ధి చెందుతున్న కాణి పాకం ఆలయ భద్రత దృష్ట్యా 2008 సంవత్సరంలో 55 మంది హోం గార్డులను జిల్లా పోలీసు యంత్రాంగం కాణిపాకం ఆలయానికి కేటాయిం చింది. అప్పటి నుండి 55 మంది హోంగార్డులు మూడు షిఫ్టలలో ఆల యంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో నకిలీ డీఓలతో హోంగార్డు ఉద్యోగంలో చేరినట్లు చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈమేరకు అనంతపురం రేంజ్ డీఐజీ దీనిపై పూరి_స్థాయిలో దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్సీని ఆదేశించడంతో సమగ్ర విచారణ చేపట్టారు. ఈమేరకు జిల్లా వ్యాప్త_ంగా 87 మంది నకిలీ డీఓలతో హోంగార్డులుగా ఉద్యోగంలో చేరినట్లు తేలడంతో వీరిపై జిల్లా ఎస్పీ వీరిపై చర్యలకు ఉపక్రమించారు.నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరిన 87 మందిని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కాణిపాకం దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న 15 మంది హోంగార్డులు నకిలీ డీఓలతో ఉద్యోగంలో చేరినట్లు విచారణలో తేలడంతో వారిని వెంటనే విధుల నుండి తొలగిస్తూ జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వీరికి సంభందించిన జీతాలను సైతం చెల్లించరాదంటూ దేవస్థానంకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనితో శనివారం నుండే వీరిని విధుల నుండి తొలగిస్తూ ఆలయ ఈఓ వెంకటేశు ఉత్తర్వులు జారీ చేశారు. విధుల నుండి తొలగించిన హోంగార్డుల వివరాలిలా వున్నాయి. జి.విక్రమ్ (1019), బి.నాగార్జున (1612), కె.చిన్నబ్బ (1638), కె.నరేంద్ర (1658), కెఎస్. తిరుమలేష్ (1479), బి.మనోహర్ (1712), ఎం.సనత్‌కుమార్ (1419/ఏ), వి,కిరణ్‌బాబు (1651/ఏ), కె.వెంకటేష్ (1404), ఎం.ప్రసన్నకుమార్ (1478), పి.గోపీనాథ్ (1419), ఎం.రాజేష్ ( 1455), డి.రాజా(1635), కె.బాలాజీ( 1714), ఎ.రజని(1475) లను విధులను తొలగించాలని జిల్లా ఎస్పీ ఆలయ అధికారులకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనితో దేవ స్థానం అధికారులు వీరిని విధుల నుండి తొలగించడంతో పాటు జీతాలను నిలుపుదల చేశారు.

# వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## వైఎస్సార్సీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి


సమావేశంలో మాట్లడుతున్న మంత్రి రామచంద్రా రెడ్డి

**బుక్కరాయసముద్రం డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాలకు 175 గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలాగ పని చేయాలని రాష్ట్ర మంత్రి,జిల్లా ఇన్‌చార్జి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అన్నారు.ఆదివారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని ఎస్ఆర్ఐటిఐ కాలేజ్‌నందు శింగనమల నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి వారితో పాటు ముఖ్య అథితులుగా జిల్లా మంత్రి ఉషచరణ్,ఎంపి తలారిరంగయ్య,ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,ప్రభుత్వ సలహాదారులు సాంబశివారెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ బోయగిరి జమ్మ,నాటకఅకాడమి చైర్మన్ హరితరాజగోపాల్, చిత్తూరు ఎంపి రెడెప్ప,నియోజకవర్గం పరిశీల కులు రాజారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగ పలువురు నాయకులు మాట్లడుతు వైకాపా అధి కారంలోకి వచ్చి 3సంవత్సరాల 6 నెలలు అ యింది. అందులో కరోనాతో రెండు సంవత్సరాలు కార్యకర్తలకు ఏమిచేయలేకపోయాం వాటిని మరచి పోయి ప్రతి కార్యకర్త పార్టీకోసం పనిచే యాలన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు ఎవరికైన ఏమైన సమస్యలు ఉంటే మీ ఎమ్మె ల్యే,నా దృష్టికి తీసుక రావాలన్నారు. ఇక్కడ ఒక సెంటిమెంటు ఉంది శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుపొందితే ఆ పార్టీ అధికారం చేపడుతుందన్నారు.శింగనమల నియోజక వర్గం 2024లో జరుగు ఎన్నికల్లో అదిక మెజారిటితో గెలుపొంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి కానుకగా అందిస్తామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగ అర్హులైన వారందరికి అందించడం జరుగుతుందన్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రజలే స్వచ్ఛందంగ ముందుకు వచ్చి అందిన సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తున్నారు. శింగనమల నియో జకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించా మన్నారు.ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న శింగ నమల చెరువు లోకలైజేషన్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చలువతో లోకలైజేషన్ చేశామ న్నారు.ఇలా అనేక సమస్యలను పరిష్కరించా మన్నారు.

ఈ కార్యక్రమానికి శింగనమల నియో జకవర్గం 6 మండలాలనుండి ఎంపిపిలు, జడ్పి టీసీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎసిబి వలలో బుక్కరాయసముద్రం సిఐ రాము

## ఏసీబీ కస్టడీలో సిఐ రాము,రైటర్ కరీమ్


సిఐ రాము

**బుక్కరాయసముద్రం డిసెంబరు 11 ప్రభాతవార్త:** బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిఐ రాము,రైటర్ కరీమ్, మల్లి కార్జునరెడ్డి తో 25వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధి కారులకు పట్టుపడినట్లు అవినీతి నిరోధకశాఖ డీఎస్పి శివనారాయణస్వామి తెలిపారు.ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ సమీపంలో ఉన్న విజయభారతి డిఈడి (ప్రవేట్) కాలేజ్ బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన కొండారెడ్డి కి చెందినది.ఈ కాలేజ్ మల్లికార్జునరెడ్డి కి లీజుకు ఇవ్వడం జరిగింది కాలేజ్ 2026 సంవత్సరం వరకు డాక్యుమెంట్ రాసు కున్నారు.ఈ క్రమంలో కొండారెడ్డి కి సంబంధించిన కాలేజ్ తోపాటు ఇతర ఆస్తులను మల్లికార్జునరెడ్డి కొండారెడ్డి సంతకం ఫోర్జరీచేసి ఆస్తులను కాజేస్తున్నారని కొండారెడ్డి 16-5-2022న పోలీసుస్టేషన్ లో ఫిర్యాదుచేసినారు మల్లికార్జునరెడ్డి పై చీటింగ్‌కేసు నమోదుచేసి క్రైమ్ నంబర్ 145 నమోదుచేసింది.బిల్డింగ్ ఓనర్ కొండారెడ్డి కి సంబంధించిన బ్యాంకు అకౌంట్ పుస్తకాలు దొంగలించి 8 లక్షలరూపాయలు బ్యాంకు నుండి డ్రాచేశారని మల్లికార్జునరెడ్డి ఇదే పోలీసుస్టేషన్‌ల్లో పిర్యాదు చేశారు.ఇరువురి కేసులు పోలీసుస్టేషన నమోదుచేసి విచారణ చేస్తున్నారు.ఈ క్రమంలో మల్లికార్జునరెడ్డి,వారి భార్య సంబంధించిన వారిని పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు పంపారు.కొద్దిరోజుల తరువాత మల్లికార్జునరెడ్డి సంబందించిన వారికి హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అనంతరం స్టేషన్ బెయిల్ కూడ తీసుకో వాలని కోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో స్టేషన్ బెయిల్ కొరకు 75 వేలరూపాయలు ఒప్పందం కుదుర్చుకొని 50వేల రూపాయలు ఇచ్చారు.మిగిలిన 25వేల రూపాయల కొరకు సిఐ రాము ఒత్తిడిచేశారు.ఇది భరించలేక మల్లికార్జునరెడ్డి అవినీతి నిరోధకశాఖను సంప్రదించారు.వారు కేసు నమోదుచేసుకొని ఫిర్యాదు మేరకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు సిఐ రాము,ఆయనకు సహకరించిన రైటర్ కరీమ్‌ను అరెస్టుచేసి కర్నూల్ ఏసీబీ కోర్టుకు తరలించారు.

# కాణిపాకంలో భక్తుల రద్దీ



**కాణిపాకం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆలయంలో సాధారణంగా వారాంతపు రోజులు శని, ఆదివారాల్లో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ వుంటుంది. ఈమేరకు కార్తీకమాసం చివరి ఆదివారం కావడంతోపాటు సంకట హర గణపతివ్రతం కావడంతో ఆల య దర్శనార్థం వివిధ ప్రాంతాలనుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు స్వామివారికి మొక్కుబడులు తీర్చుకునేందుకు కాణిపాకం ఆలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. దీనితో ఉదయం నుండి రాత్రి వరకు భక్తజన సందోహంతో కాణిపాకం ఆలయం కిక్కిరిసింది. ఆలయం లోపల క్యూలైన్స్లు, సర్వదర్శనం కంపార్ట్‌మెంట్ పూర్తిగా నిండిపోవడంతో బయట క్యూలైన్లలో వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. రద్దీ కారణంగా స్వామి దర్శనంకోసం సుమారు మూడు నుండి నాలుగు గంటల పాటు క్యూలైన్లో భక్తులు వేచివుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వాహనాలతో ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# పోరాట పటిమ జగన్‌ది! కుట్రలు కుతంత్రాలు చంద్రబాబువి!


ఎమ్మెల్యే పెద్దారెడ్డి, యువనాయకుడు హర్షవర్ధన్‌రెడ్డిలతో చర్చిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**తాడిపత్రి, ప్రభాతవార్త:** సాధారణంగా పోరాట పటి మనేది వైఎస్ జగన్‌లాంటి నాయకునికి ఉంటుం దని, కుట్రలు,కుతంత్రాలు చంద్రబాబులాంటి ప్రతినాయకునికి ఉంటాయని గనులు, పర్యావరణ శాఖా మంత్రి, వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన నియో జకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన పార్టీ కేడర్‌కు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతపురం జిల్లా అంతటా పార్టీ పరిస్థితి ఒక ఎత్తైతే, తాడిపత్రిలో ప్రత్యేక పరిస్థితులు నెలకొ న్నాయని అన్నారు. నియోజకవర్గ కార్యకర్తలకు, ప్రజలకు ఇక్కడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నిత్యం అందుబాటులో ఉండే నాయకుడని, ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితులు ఆయన నా దృష్టికి తెస్తుంటారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. 2019 నాటి పోరాట పటిమని 2024 ఎన్నికల్లో కూడా ఇక్కడి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నా రు. తాడిపత్రి నియోజకవర్గ వైసీపీకి పెద్దారెడ్డే సరైనోడని ఆయన వ్యాఖ్యానించారు. 175కు 175 సీట్లు సాధించాలంటే ప్రతి కార్యకర్త, నాయ కుడు కృషి చేయాల్సిందేనని, మరోసారి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎంతైనా ఉందని ఆయన విశదీకరించారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ

**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

పథకాలను గడప గడపకు తీసుకొని పోయిన ఘనత వైఎస్ జగన్‌దేనని, ఇలాంటి సందర్భంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో గెలుపు ఎందుకు సాధ్యం కాదని ఆయన తెలిపారు. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఆయన ఇంటింటికి పోయి ప్రాధేయపడినా ఆ మున్సిపాలిటీని మన పార్టీ సొంతం చేసుకోగ లిగిందని, అక్కడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మన పార్టీయే విజయం సాధించగలిగిందని కార్యకర్తలు, నాయకుల్లో మంత్రి విజయోత్సాహం నింపే ప్రయత్నం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టినా తన మద్దతు పూర్తిగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కూడా పెద్దారెడ్డిని గెలిపించి తమ సత్తా చాటాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. తాడిపత్రిలో జరిగే ఎన్నికల పోటీ రామ, రావణ యుద్ధాన్ని పోలి ఉంటుందని, ఇందులో రావణుడి లాంటి జేసీ ప్రభాకర్‌రెడ్డికి ఈ సారి కూడా పరాభవం తప్పదని నిరూపించడానికి నియోజక వర్గ ప్రజలు ఆతృతగా ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరి షత్ చైర్మన్ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పెద్ద పీట: సంప్రదాయాలకు ప్రాధాన్యత

## వన మహోత్సవంలో అంజూరు శ్రీనివాసులు


క్షేత్ర పరిరక్షణ సమితి ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న శ్రీనివాసులును సత్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోలేదని యువ నాయకుడడు శాసన సభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ప్రణాళికా బదద్ధంగా అభి వృద్ధి చోటు చేసుకుంటుందని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.ఆదివారం ఇక్కడి భరద్వాజ తీర్థంలో శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి సారధ్యంలో వనభోజన మహోత్సవం ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.సమావేశానికి క్షేత్ర సమితి అట్ల పురుషోత్తం గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళ హస్తి పేరు ప్రతిష్టలు దేవాలయంతో ప్రపంచ దేశాల్లో గణతికెక్కిం దన్నారు.ఇక్కడ దేవస్థానంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్తలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయం అన్నారు. అందులో క్షేత్ర పరిరక్షణ సమితి ఒకటని ఇందులో ఆదినుంచి తాను సభ్యుడుగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు.ఇక శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా నియమించబడటం తన పూర్వ జన్మ సుకృతమన్నారు.దేవస్థానం అభివృద్ధికి సంప్రదాయాల ఆచరణకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. తమకు సలహాలివ్వటంలో క్షేత్ర సమితి ఎప్పటికప్పుడు జాగృత పరుస్తున్నారని తెలిపారు.ఇక్కడకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సదుపాయాలు కల్పించుటకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తికి చెందిన సింగరాజు ప్రకాశంశాస్త్రి సారధ్యంలో ఏర్పరచుకున్న సంస్థ క్షేత్ర పరిరక్షణ సమితి అన్నారు.పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు అత్యధిక ప్రాధన్యత ఇస్తున్నామన్నారు. దదేవస్థానం నిర్వహించు సంప్రదాయ కార్యక్రమాల్లో ఏ లోపాలు ఉన్నా,వచ్చిన భక్తులకు అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు.అయితే ఇక్కడ జరిగే లోపాలను సీనియర్‌అయిన సింగరాజు నిఖ్ఖచ్చితంగా తమ దృష్టికి తీసుకురావాలని చైర్మెన్ పిలుపు నిచ్చారు.క్షేత్ర సమితి సూచించిన మేరకు ఇక్కడకు వచ్చే భక్తులకు పలు భాషల్లో సేవలు, సదుపాయాలకు సంబందించిన సూచిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేసామని తెలిపారు.ఇక స్థానికుల దర్శనాలకు సంబంధించి ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించామన్నారు. దేవస్థానంకు అనుబంధమైన ఆలయాల జీర్ణోద్ధారణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఆలయం ఆదాయాలతో పాటు ఆచార వ్యవహారాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు.ఇక సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ అనుబంధ ఆలయాలన్నింటికి కుంభాభిషేకం జరిపించామని శ్రీనివాసులు వివరించారు. భక్తులకు సుదర్శనంతో పాటు సత్వర దర్శనానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకు మాస్టర్‌ప్లాన్ అమలుకు వత్తిడితెస్తున్నామని శ్రీనివాసులు వివరించారు. స్థానికులు ఏ సమయంలో అయినా ఆధార్‌కార్డు తీసుకొని దర్శనం చేసుకోవచ్చునని కూడా నిర్ణయం తీసుకున్నట్లు శ్రీనివాసులు సభలో ప్రకటించారు.ఈ కార్యక్రమాలకు సమితి అధ్యక్షుడు అట్ల పురుషోత్తం గౌడ్ అధ్యక్షత వహించగా లోబావిలో వెలసిన భరద్వాజేశ్వరునికి విశేష పూజలను సింగరాజు ప్రకాశం శాస్త్రి సూచన మేరకు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో సంస్థ సభ్యులు బూడిదవాకం వెంకయ్య, కుసుమ గణేష్, పి.రమేష్, నాగరాజశెట్టి, ఉదయగిరి మోహన్,చంద్రశేఖర్, పరమేశ్వరయ్య, రమణయ్య, జక్కాల దుర్గా ప్రసాద్,శ్రీరాములు, గుర్నాధం, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ,సామాజిక సేవల కోసం లా చాంబర్ ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయసేవల కోసం నందిగామలో న్యాయవాది బర్రె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లా చాంబర్‌ను ఏర్పాటు చేసారు.ఈ చాంబర్ ద్వారా న్యాయ,సామాజిక సేవలను అందిస్తారు,కొదాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎన్.శ్యామసుందర్, స్థానిక బార్‌అసోషియేషన్ అధ్యకుడు కన్నెకంటి జీవరత్నం ప్రారంభించారు.ఎన్టీఆర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జల్లి అనిల్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే ప్రశాంత పాలన సాధ్యం



**ఏలూరు జిల్లాలో తగ్గుముఖం పట్టిన నేరాలు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు మొదటి ప్రాధాన్యత**

**కోడిపందాల నివారణకు పటిష్ట చర్యలు**

**'ప్రభాతవార్త' ఇంటర్వ్యూలో ఎస్పీ శర్మ వెల్లడి**

**ప్రభాతవార్త-ఏలూరు:** ఎక్కడైనా..ఎప్పుడైనా ప్రశాంత వాతావరణంలో పరిపాలన సాగాలన్నా.. శాంతి భద్రతలు పరిరక్షించాలన్నా ప్రజల సహ కారం ఎంతో అవసరం..అదే సమయంలో అధికా రులు కూడా ప్రజలకు అందుబాటులో వుంటూ నిర్ణీత సమయంలో సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు మర్యాద పూర్వకంగా నడు చుకుంటే సగం సమస్య పరిష్కారమైనట్లే.. అటువంటి సంస్కృతి ఏలూరు జిల్లాలో నడిచే విధంగా అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నాం..రోడ్డు ప్రమాదాల నివారణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం..ఒక్క ప్రాణం పోవడం అంటే ఆ బాధితుడి కుటుంబం పెద్దదిక్కును కోల్పోయినట్లే..ఆ బాధ మాటల్లో వర్ణించలేము..అందుకనే రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక రకాలుగా చర్యలు తీసుకుని నివారణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం ప్రమాదాల నివారణపై ప్రతీ గ్రామంలో అవగా హన కలిగేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు..పోలీసులు చేసే ప్రయత్నానికి ప్రజలు కూడా తమ సంపూర్ణ సహకారం అందించాలి..అలాగే రాబోయే సంక్రాంతి పండుగలను దృష్టిలో వుంచుకుని కోడిపందాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ చెప్పారు. ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రభా తవార్త ప్రతినిధి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, సిబ్బంది సంక్షేమం, ప్రమాదాల నివారణ, కేసుల పురోగతి, నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ శర్మ వివరించారు. ఏలూరు జిల్లాలో గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయన్నారు. ప్రధానంగా జాతీయ రహదారులు విస్తరణ జరుగుతుండటం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని కూడా నియంత్రించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని ఎస్పీ చెప్పారు. విజయవాడ నుండి ఏలూరు వచ్చే జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో పాటు ఏలూరు కలపర్రు చెక్‌పోస్ట్ వద్ద నుండి గుండుగొలను వరకు జాతీయ రహదారికి ఇరువైపులా విస్తరణ పనులు జరుగుతుండటం వంటి వాటి కారణంగా రాత్రి వేళలో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఆ ప్రమాదాలను నివారించడానికి జాతీయ రహదారి విస్తరించి వున్న పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్‌స్పాట్‌లు గుర్తించడంతో పాటు రేడియం స్టిక్కర్ కలిగిన ప్రమాద హెచ్చరిక బోర్డులు, క్రాస్ లైన్ బోర్డర్లు, ఇతరత్రా వాటి ద్వారా ప్రమాదాన్ని గుర్తించే విధంగా అనేక చర్యలు తీసుకున్నా మన్నారు. రాత్రి వేళలో హైవే పెట్రోలింగ్ నిరం తరం కొనసాగుతుందన్నారు. రాత్రి సమయాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఉపేక్షించవద్దని అధికారులను ఆదేశించడం జరిగిందని, పదే పదే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వచ్చే కేసుల్లో వ్యక్తులకు జైలు శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుని తద్వారా మార్పునకు కృషి చేస్తున్నామన్నారు. మైనర్ల మిస్సింగ్ కేసులను ఒక ఛాలెంజింగా తీసుకుని ఛేదిస్తున్నామని, ఇందులో భాగంగానే కైకలూరు సర్కిల్ పరిధిలో మిస్ అయిన ఒక మైనర్ బాలికను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముంబయిలో కనుగొని ఒక ప్రత్యేక బృందం ద్వారా జిల్లాకు తీసుకువచ్చి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింద న్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ నిర్మూ లనకు ఒక ప్రత్యేక బృందం పనిచేస్తుందని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదును 2 నెలల పరిధిలోనే ఛార్జిషీటు వేసి న్యాయస్థానంలో హాజ రుపరిచేలా అధికారులను ఆదేశించడం జరిగిం దన్నారు.జిల్లాలో కోడిపందాల నివారణకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు శర్మ చెప్పారు. ఇప్పటికే జిల్లాలో కోడి కత్తులు తయారు చేసే కర్మాగారాలపై దాడులు నిర్వహించడంతో పాటు కోడికత్తులు తయారు చేసే వ్యక్తులను బైండోవర్లు చేసుకుంటున్నామన్నారు. కోడిపందాల సమాచారం అందుకున్న వెంటనే స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు ఆయా ప్రాంతాలను చేరుకుని చర్యలు తీసుకుంటు న్నారన్నారు.జిల్లాలో కోడి పందాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో సిబ్బంది సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా సిబ్బంది పిల్లలకు విద్యా రుణాలు అందిస్తుండటంతో పాటు ఎస్‌బిఐలో సహకార రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేశామన్నారు. కోవిడ్‌లో మృతి చెందిన ప్రతీ ఒక్క పోలీసులకు ప్రభుత్వం నుండి అందే రాయితీలను ఆయా కుటుంబ సభ్యులకు అందించామన్నారు. అలాగే వైద్యపరంగా అన్ని చర్యలు తీసుకున్నా మని, క్లాస్-4 ఉద్యోగులకు సైతం రాయితీలు అందజేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఇటీవలె క్లాస్-4 ఉద్యోగుల పిల్లలకు బొంబాయిలోని బిట్స్‌బిలానిలో ఐఐటిలో సీటు లభించిందని, మరొకరికి వైద్య కళాశాలలో సీటు లభించిందన్నారు. ఈ విధంగా సిబ్బంది సంక్షే మానికి సైతం ప్రత్యేక చొరవ చూపుతున్నా మన్నారు. భవిష్యత్‌లో కూడా ఏలూరు జిల్లాలో శాంతి భద్రతలకు పెద్దపీట వేస్తూ అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొం దించి అమలు చేస్తామని ఎస్పీరాహుల్‌దేవ్ శర్మ స్పష్టం చేశారు.

# అల్లూరి జిల్లా సచివాలయాల్లో పనిచేయని ఆధార్ కేంద్రాలు

## ఆగస్టు నాటికి అందరికీ కొత్త ఆధార్ అప్‌గ్రేడ్ లక్ష్యం నేరవేరేనా..



**రాజవొమ్మంగి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ప్రతీ మనిషి పుట్టుక నుండి మరణం వరకూ ఆధార్‌తో జీవనం ముడిపడి ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 73 సచివాలయాల్లో ఆదార్ సెంటర్లు పనిచేయడం లేదని జిల్లా సచివాలయ కోఆర్డినేటర్ సునీల్‌ను ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా వెల్లడించారు. 2010సం నుండి 2016 సం. మధ్యలో ఆదార్ పొందినవారు అప్పుడు ఏవి ధమైన ఆధారాలు లేకుండా పొందటం జరిగింది. కాని ఇప్పుడు ప్రూప్ ఆప్ ఐడెంటీ, ప్రూప్ ఆప్ అడ్రస్ అనే రెండు పద్దతుల్లో ఆదారాలతో మరలా ఆధార్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఓటరు కార్డు, బ్యాంక్ పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు ఏమీలేకపోతే పంచాయతీ సెక్రటరీ ధ్రువీ కరణతో నూతనంగా ఆధార్ పొందాలి. ఇలా ప్రక్రి య జరుగకపోవడం వలన అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్‌లో 1లక్షా 70 వేలు ఆధార్ కార్డులు ఉపయోగపడని స్థాయికి చేరాయని సమా చారం. ఇప్పుడు చదువుతున్న విద్యార్ధులు, కొత్తగా ఆదార్ పొందినవారు మాత్రమే కొత్తగా ఆధార్ చేయించుకోవాల్సిన అవసరం లేదు. సచివాల యాల్లో ఆధార్ సెంటర్లు పనిచేయడానికి ఎల్.1 స్థాయి నుండి ఎల్..2 కోడ్ మార్పు డిల్లీలో గల యూనిక్ ఐడెంటిపికేషన్ ఆప్ ఇండియా వారి నుండి మార్పు జరిగి వస్తే సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు పనిచేసే అవకాశం లేదు. ఇప్పటికే రైతుబరోసా చాలా మంది పొందటానికి ఆధార్ అప్‌డేషన్ కు గడువు ఇచ్చారు. సచివాలయాల్లో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లు వేలిముద్రలతో ఆధార్ కొనసాగేది. ఇప్పుడు మరలా మార్పు డిల్లీ స్థాయి చేసి రావాలి. డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ అవ సరం. ప్రస్తుతం రంపచోడవరం డివిజన్‌లో కమిషనర్ ఆప్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి అను మతితో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పర్యవేక్షణలో ఆధార్ సెంటర్లు పనిచేస్తున్నాయి. వైరామవరం మండలం కోట, మారేడుమిల్లి, రంప చోడవరం, రాజవొమ్మంగి, గంగవరం మండల విద్యాశాఖ కార్యాలయాల్లో ఆధార్ సెంటర్లు కొన సాగుతున్నాయని రంపచోడవరం డివిజన్ కోఆర్డి నేటర్ డేవిడ్ అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఆధార్ చేస్తున్నామని వివరించారు. రోజుకు 30 మంది మాత్రమే డాక్యుమెంట్లుతో తమ సిబ్బంది ఆధార్ చేస్తున్నారన్నారు. డాక్యు మెంట్లతో ఆధార్ అప్‌డేట్ వలన ఒక్కసారి కం ప్యూటర్ ఆగిపోతుందని డేవిడ్ అన్నారు. సచివాల యాల్లో ఆధార్ సెంటర్లు వినియోగంలోకి రావాలి. అప్పుడు సచివాలయాలకు రాలేని కొండల్లో ఉన్న మారుమూల ప్రాంతాలకు వెళ్ళి ఐటిడిఏ వారు నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాల సిబ్బంది వెళ్ళి ఆధార్ అప్‌డెట్ చేస్తే వచ్చే ఏడాది అగష్టు నాటికి లక్ష్యం పూర్తి అవుతుందని డేవిడ్ ఫోన్‌లో అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. సచివాలయాల్లో ఆధార్ సెంటర్ల శాంకేతిక సమస్య వస్తే ఆన్‌లైన్‌లో మాత్రమే సలహాలను ఇస్తున్నారని, స్వయంగా వచ్చి సమస్యను పరిష్కరించే ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఢిల్లీ స్థాయిలో లెవిల్ 2 సచివాలయాల ఆధార్ మార్పుకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజ నులు కోరుతున్నారు.

# ఎపి ప్రజా రోగ్య వైద్య ఉద్యోగుల సర్వజన మహాసభ

**విజయవాడ, డిసెంబరు 11, ప్రభాతవార్త :** ఆం ధ్రప్రదేశ్ ప్రజా రోగ్య వైద్య ఉద్యోగుల రి.నెం. 3194, 29వ సర్వజన మహాసభను ఆదివారం నిర్వహించడం జరిగినది. ఏపిజిఈఎ కార్యాల యంలో శనివారం జరిగిన రాష్ట్ర వైద్య ఉద్యోగుల ఎన్నికలు నామినినేషన్ ప్రక్రియలో భాగంగా 32 పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చి నందున రాష్ట్ర అధ్యక్షులుగా జి.ఆస్కార్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె బాబా సాహెబ్ (అనంతపురం)తో పాటు 36 మంది 2 సం॥ల పదవీ కాలపరిమితి గల ఎన్నిక ఏకగ్రీవంగా జరి గినట్లు ఎన్నికల అధికారి జి.నాగసాయి కోఆ పరేటివ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ తెలి పారు. ఎన్నికల అనంతరం జరిగిన సర్వ జన మహాసభలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న జి.సం జీవరెడ్డి, కెఆర్ సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధ్యక్షులు బి.వెం కటేశ్వరరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస కుమార్ ప్రసంగిస్తూ అసంబద్ధం, అశాస్త్రీయ పద్ధతిని వ్యతిరేకిద్దామని, క్షేత్రస్థాయి సిబ్బందికి బయో మెట్రిక్ హాజరు విధానం సరిపడదని ఎఫ్ఆర్ఎస్ విధానం ద్వారా మూడు పూటలా హాజరు వేయా లని పేర్కొన్నారు.

ఆరోగ్య సేవలను మొబైల్ యాప్,కంప్యూటర్ యంత్రాల ద్వారా యాంత్రికం చేసిన ప్రభుత్వ అమానవీయ విధానాన్ని వ్యతి రేకిస్తూ, చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న కాం ట్రాక్టు సిబ్బందిని తక్షణమే రెగ్యులర్ చేయాలని, జీవో నెం.143ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వ్యవస్థను అస్థిరపరచే కేడర్ సంబంధ సర్దుబాటును తీవ్రంగా వ్యతిరేకించాలని, వైద్య ఆరోగ్య సిబ్బందిపై అవగాహన లేని ఇతర శాఖల పెత్తనాన్ని వ్యతికించాలని అన్నారు.

కరోనా మహిళా వారియర్ ఏఎన్ఎమ్ / ఎంఎ హెచ్ఎ(ఎఫ్) వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌ల సర్దుబా టులో కౌన్సిలింగ్‌లో జరిగిన అన్యాయాలను సరిచేసి, తక్షణమే ఎంపిహెచ్ఎస్(ఎఫ్)లుగా పదోన్నతులు కల్పించాలని తదితర డిమాండ్‌లు చేయడం జరిగింది.

# ఎన్నికల హామీలను మరిచారా సిఎం గారు?

## నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు: సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబరు 11 ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని మరచారా జగన్‌రెడ్డీ అంటూ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నర్సింగరావు ప్రశ్నించారు.నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని,ఉద్యోగ,కార్మికులకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.సిఐటియు తిరుపతి జిల్లా ప్రథమ మహాసభ వేడుకగా ఆదివారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాయలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రామతులసి కళ్యాణమండపం వరకు ఎర్రజెండాలు చేతబట్టి కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రారంభమయిన మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నది కార్మికులేనని అన్నారు.సర్వసంపదను సృష్టించేది కార్మిక వర్గమేనని,అలాంటి వారి పట్ల నిర్బంధకాండను కొనసాగిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు.లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి సమ్మె చేయకూడదు..సంఘం పెట్టకూడదంటూ



మహాసభ ప్రారంభం సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న మాజీ అధ్యక్షుడు పి.మోహన్,తదితరులు

కార్మిక వర్గాన్ని అణచివేసేందుకు సకల విధాలా ప్రయత్నించడం దుర్మార్గమన్నారు.నల్లచట్టాలను తీసుకొచ్చి రైతులపై ఆంక్షలు మోపితే ఏం జరిగిందో మరచిపోవద్దని కేంద్రాన్ని హెచ్చరించారు.సరళీకరణ విధానాల పేరుతో ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తోందని మండిపడ్డారు.200 ఏళ్ల చరిత్ర గల రైల్వేను ప్రైవేట్ పరం చేయడం,విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు సిద్ధమవడమే దీనికి నిదర్శనమన్నారు.ప్రభుత్వాలు మారుతున్నా కార్మికుల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.మోడీ అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 400 ఉంటే..దానిని 1200 రూ॥కు పెంచారన్నారు. ఇలాంటి తరుణంలో ఐక్యపోరాటాలు అవసరమని, ఉద్యోగ, కార్మిక,రైతు, యువత, విద్యార్థులు,ప్రజలు, మహిళలు ఆ దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ మాట్లాడుతూ 90 శాతం మంది కార్మికులకు నేటికీ పిఎఫ్,ఇఎస్ఐ లాంటి సౌకర్యాలు అందలేదని,అయితే ఇటు ప్రభుత్వం,అటు లేబర్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం బాదాకరమన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం కడు శోచనీయమన్నారు. సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మూడున్నరేళ్లు పూర్తయినా సిఎం జగన్ ఇంతవరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.టిటిడి చైర్మన్‌గా ఉన్న ఆయన బాబాయి వైవి.సుబ్బారెడ్డి ఇప్పటికి పదిఇసార్లు ఉన్న కార్మికులనందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి,తీరా కార్పొరేషన్‌లో విలీనం చేస్తుండటం దారుణమన్నారు.ఈ మహాసభ సమావేశంలో సిఐటియు నేత కెఎస్ఎస్.ప్రసాద్,జిల్లా కోశాధికారి జి.బాలసుబ్రహ్మణ్యం, అంగేరి పుల్లయ్య,వందవాసి నాగరాజు, ఆర్.లక్ష్మి,టి.సుబ్రహ్మణ్యం,బాలాజీ,మునిరాజు, ఆర్. వెంకటేష్, రమేష్, రాజేశ్వరి, జి.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




జగ్గయ్యపేట పట్టణంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

# ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు జీతాలెక్కడ?

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబరు 11, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి పరిపాలనలో అన్ని చోట్ల లోపాలేనని, కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని పరిస్థితులకు రాష్ట్రాన్ని దిగజార్చారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విమరి ్శంచారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని డాంగేనగర్‌లో ఆదివారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ప్రజాసమస్యలపై రచ్చబండ ప్రదర్శనలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వటం చేతకాని పాలకులు, తాము జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఎవరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిని టార్గెట్‌చేస్తూ మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రిటైర్ అయిన వారు పెన్షన్లు రాక కుటుంబ పోషణకు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రం విడిపోయి ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా సరే ఉద్యోగులకు సమయానికి జీతాలు అందించటం జరిగిందన్నారు. ఉదో ్యగులపట్ల నాటి తమ ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో మెలుగుతూ వారి సంక్షేమానికి పెద్దపీట వేయటం జరిగిందని, పక్క రాష్ట్రాలతోపాటుగా పిఆర్‌సి అమలు చేసిందని వివరించారు. కాగా ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మైనేని రాధాకృష్ణ, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, గునుగు భాస్కరరావు, కెవిఎస్ఎన్ రెడ్డి, ఎం శ్రీనివాసరావు, కీసర నాగిరెడ్డి, షేక్ నాగుల్‌మీరా, వెనిగండ్ల పండు, మేడికొండ రాజబాబు, గుడిసే నాగేశ్వరరావు, దంతాల శ్రీను, బైపి ప్రసాదు, మైక్రోసాఫ్ట్ అస్లాం, జిఎస్‌కె తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

### 30 రోజుల్లో.. ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ చార్జిషీట్

### ఏపీలో ఐటీ అభివృద్ధి సున్నా!

### విశాఖ నగర పరిధిలో రెండు టోల్ గేట్లు ఎందుకు ?

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** దేశంలోనే ఆదాయార్జనలో 9వ స్థానం, అతిపెద్ద నగరాల్లో 3వ స్థానంలో ఉన్న విశాఖనగరం అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. ఆదివారం బీచ్ రోడ్డులోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కమీషన్ల కక్కుర్తికి రాష్ట్ర ప్రగతి బలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఐటి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. విశాఖ అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం తీరు తదితర అంశాలపై 30 రోజుల్లో వైజాగ్ చార్జ్‌షీట్ విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. విశాఖ అభివృద్ధే అజెండాగా బీజేపీ ముందుకెల్తుందన్నారు. కొత్త కంపెనీలు రావడం అట్టుంచి ఉన్న కంపెనీలు ప్రభుత్వ తీరుకు భయపడి పారిపోతున్నాయన్నారు. ముఖ్యంగా విశాఖ ఐటి అభివృద్ధికి వీలుగా మౌలిక సదుపాయాలు లేక పోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోందన్నారు. విశాఖ ఐటి సేజ్‌లో ఉన్న మూడు ఐటి హిల్స్ అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. విశాఖ - నెల్లూరు జిల్లాల మధ్యలగల ప్రాంతంలో సుమారు 5 లక్షల మంది ఐటి ఉద్యోగులు వర్క్ ఎట్ హోం ప్రాతిపదికన పని చేస్తున్నారని, వీరు గాక లక్షల మంది యువత బెంగుళూరు కేంద్రంగా ఐటి కంపెనీల్లో పని చేస్తున్నారని వివరించారు. ఉద్యోగుల సౌకర్యార్థం ఇన్ఫోసిస్ వంటి సంస్థలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహించడానికి ముందుకు వచ్చాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రం కాదన్నారు. ఉన్న కంపెనీలు ఇక్కడ నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. రాయలసీమ జిల్లాల్లోని శ్రీ సిటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఏవిధంగా అభివృద్ధి చెందిందో అంతకంటే విశాఖ ఐటి రంగంలో అభివృద్ధి చెందాల్సి ఉన్నా అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడం కారణంగా తిరోగమనంలో ఉందన్నారు. పారిశ్రామిక కంపెనీల్లా ఐటి కంపెనీల నుంచి ముడుపులు రాని కారణంగానే విశాఖలో ఐటి అభివృద్ధికి ప్రభుత్వం మోకాలడ్డుతోందన్నారు. మిలినియం టవర్స్ గత కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీగా ఉంచారని ఆరోపించారు. ఐటి టవర్స్‌పై కూడా ప్రభుత్వం కన్నేసి కొన్నింటిని స్వాధీనం చేసుకోవడానికి యత్నించిందని ఆరోపించారు. ఆంధ్రా యూనివర్సిటీలో ఎస్‌డిపిఐ కంపెనీ ఏర్పాటు కోసం గత కొన్ని నెలలుగా సంప్రదింపులు జరుపుతున్నా ప్రభుత్వం నుంచి ఆదిశగా సహకారం లభించడం లేదన్నారు. విశాఖలో ఎస్‌డిపిఐ కార్యకలాపాలు నిర్వహణ కోసం 15వేల గజాలు, లేదా 30 చదరపు అడుగుల భవనాలు అవసరం అన్నారు. ఆర్ఐఎన్ఎల్ కోసం కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటా రెండు కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడం కారణంగా నిధులు వెనక్కు వెళ్ళిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ నగర పరిధిలో అగనంపూడి, ఆనందపురంల వద్ద జాతీయ రహదారిలో రెండు టోల్ గేట్లు ఉండడం నిబంధనలకు విరుద్ధమని దీనిపై తాను ఎన్‌హెచ్ఐఏ అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. విశాఖలో ప్రధాన సమస్యలపై తాను దృష్టి సారించానని ఇప్పటికే తాను పార్లమెంటులో పోర్టు కాలుష్యం, ఈఎస్ఐ ఆస్పత్రి సమస్యలపై ప్రస్తావించానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై భారతీయ జనతాపార్టీ దృష్టి సారించిందన్నారు. గత నెలలో ప్రధాని విశాఖ పర్యటనతో విశాఖ రైల్వేజోన్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. విశాఖ విమానాశ్రయంలో విమానాల రాకపోకలపై నేవీ అధికారులతో వస్తున్న ఇబ్బందులపై త్వరలో నేవీ అడ్మిరల్‌తో చర్చలు జరుపుతానని స్పష్టం చేశారు. విశాఖకు త్వరలో ముఖ్యమైన ప్రాజెక్టులు రానున్నాయని జీవీఎల్ చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. విష్ణుకుమార్‌రాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



ఆదివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న జివిఎల్ నరసింహారావు


# పేదలకు వైద్యం

బయోలాజీ, ఫోరెన్సిక్ మెడికల్ విభాగంలో వైదు ్యలకు ఇంటర్వ్యూలు జరుగుతాయి.ఈ నెల 16న జరిగే ఇంటర్వ్యూల్లో అనస్టీషియా, గైనకాలజీ, ఈఎన్‌టి, పాథాలజీ డాక్టర్‌లను ఎంపిక చేస్తారు.19వ తేదిన ఆర్థోపెడిక్, ఫీడియాట్రిక్స్, ఆప్తాల్మాజీ,రేడియాలజీ డాక్టర్లను ఇంటర్వ్యూలు ద్వారా ఎంపిక చేస్తారు.మొత్తం వాకిన్ ఇంటర్వ్యూ ద్వారా 250 మంది వైద్యులను ఎంపిక చేస్తారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు.రాష్ట్రంలో 1.42 కోట్ల కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు,నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటరుల్లో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున ్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదువేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారరా ష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలతో కలిపి మొత్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణరు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్దం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలన్నారుస.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద ్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు,నెట్‌వర్క ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు. ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు. సహజ ప్రసవమైనా,సిజెరియనైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు. నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు.అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు.వైద్యరంగంలో ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితంగా జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి మూడు అవార్డులు లభించాయని తెలిపారు.విలేజీ క్లినిక్‌లు గ్రామాల్లో ప్రతి రెండు వేల జనభా ఒక్కటి ఏర్పాటు అవుతున్నాయన్నారు.వీటి వలన ప్రతి కుటుంబానికి ఇంటికిదగ్గరలో వైద్యశాలలు అందుబాటులో ఉంటాయన్నారు.విలేజీక్లినిక్‌లో 14 రకాల వైద్యపరీక్షలు,26 వరకు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు.రాష్ట్రంలోని కర్నూ ల్‌లో రూ. 125కోట్లతో కర్నూలులో రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం పూర్తయిందని తెలిపారు. దీంట్లో తొలిదశలో రూ.53.60కోట్లుతో పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.30కోట్ల వ్యయంతో హైఎండ్ డ్యూయల్ ఎనర్జీయాక్సిలరేటర్‌ను ఏర్పాటు చేసామన్నారు. త్వరలోనే ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

# భవానీ దీక్ష విరమణలకు ప్రత్యేక ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం భవానీ దీక్షలను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 19 వరకు నిర్వహించబడే అమ్మవారి భవానీ దీక్షా విరమణ మహోత్సవాల సందర్బంగా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశమున్నందున భక్తులకు కల్పించుచున్న ఏర్పాట్లను తెలిపారు. ఆ క్రమంలో 15న ఉదయం 6 గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంబించబడుతుందని, 6.30 గంటలకు హోమగుండములు అగ్ని ప్రతిష్టాపన, తదుపరి ప్రతిరోజు ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దర్శనం కల్పించబడుతుందన్నారు. 19న ఉద యం 10 గంటలకు మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియచేశారు. గత సంవత్సరం కంటే భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వినాయకుడి గుడి నుండి ప్రారంభమయ్యే క్యూలైన్ల ద్వారా ఘాట్ రోడ్డు మీదుగా దేవస్థానమునకు చేరుకొని, అమ్మవారిని దర్శించుకొని, శివాలయం మెట్ల మార్గం ద్వారా క్రిందకు చేరుకొని, హోమగుండం ఎదురుగా ఏర్పాటు చేసివున్న ఇరుముడి పాయింట్లు వద్ద భక్తులు ఇరుముడులు సమర్పించవచ్చని తెలిపారు. భక్తుల సౌకర్యార్ధం రూ.100, 300, 500ల టికెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రూ.500 టికెట్ కలిగిన భక్తులకు వీఎంసి హోల్డింగ్ ఏరియా, మోడల్ గెస్ట్ హౌస్ నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ఓం టర్నింగ్ వద్ద రూ.500ల ప్రత్యేక క్యూలైన్ ద్వారా దర్శనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున ప్యాకెట్ల రూపకముగా అన్నదానం జరపబడుతుందని ప్రసాదముల కొరకు కనకదుర్గా నగర్ నందు 10 కౌంటర్లు, బస్టాండ్ నందు-1, రైల్వే స్టేషన్‌లో-1, కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, సుమారు 20 లక్షల లడ్డు తయారు చేస్తున్నట్లు మరియు సుమారు 15 లక్షల వాటర్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు చేపడతున్నామని, దేవస్థానం నందు నిర్వహించే ప్రత్యక్ష ఆర్జిత సేవలు అన్నియు భక్తుల సౌకర్యార్థం పరోక్షముగా వారి గోత్ర నామాలతో నిర్వహించబడుతుందని భవానీ భక్తుల సౌకర్యార్థం 3 ప్రదేశాల్లో సీతమ్మవారి పాదాలు, భవానీ ఘాట్, పున్నమిఘాట్‌లలో 3 షిఫ్ట్‌లలో మొత్తం 800 పైగా నాయీ బ్రాహ్మణులు అందుబాటులో ఉంచుతామన్నారు. సీతమ్మవారి పాదాలు, భవానీఘాట్, పున్నమి ఘాటల యందు స్నానమునకు షవర్స్ (జల్లుస్నానం) ఏర్పాటు చేయనున్నామని, భక్తులు విడిచిన దుస్తులు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన స్టాల్స్ నందు ఉంచవలసినదిగా కోరారు. పాదరక్షలు మరియు లగేజీ ఉంచుటు వీఎంసి వారి ద్వారా ఉచితముగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. డిఎంహెచ్‌వో వారి ఆధ్వర్యంలో 20 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత 200 సిసి కెమెరాలతో పాటు మరో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కలెక్టర్ కార్యాలయం, కంట్రోల్ రూమ్, మోడల్ గెస్ట్ హౌస్‌ల నుండి నిరంతర పర్యవేక్షణ జరుగుతుందన్నారు. రెడ్ క్రాస్ మరియు భవానీ భక్తుల సేవలు అన్నదానం మరియు ఇతర ప్రదేశముల యందు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ ఏర్పాట్లు 13 రాత్రికల్లా పూర్తి చేస్తామని ఆలయ ఇవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, ఈఇ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, అసిస్టెంట్ ఇవో పి.సుధారాణి, ఎన్ రమేష్, బి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.





ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఇవో భ్రమరాంబ, ఆలయంలో సూర్యోపాసన నిర్వహిస్తున్న ఆలయ అర్చక స్వాములు

# జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని అనుకూల వర్గాలకు దోచిపెట్టారు

## మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** జన్మభూమి కమిటీల పేరుతో ప్రజాధనాన్ని తన అనుకూలవర్గాలకు దోచిపెట్టిన ఘనత మాజీ ముఖ ్యమంత్రి చంద్రబాబుదేనని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దోచు కున్న వాళ్ళే దోచుకుంటూ ఒకే ఇంట్లో వివిధ పేర్లుతో రేషన్‌కార్డులు.పెన్షన్‌లు,ఇతర రాయతీలు పొందారన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికి వర్తింపచేస్తున్నారన్నారు.గ్రామీణ వ్యవస్థలో ఇంటి ముంగిటకే సంక్షేమం అందివచ్చేందుకు సచివాలయ పరిధిలో గ్రామ వాలంటీరులను అందుబాటులోకి తెచ్చామన్నారు.ప్రతి 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్లు ఉన్నారన్నారు.వారికి కూడా రాజకీయాలు అంటగట్టి ఏడుస్తున్నాడన్నారు.వచ్చే ఎన్నికలు చివరివంటూ చంద్రబాబు ప్రజల దగ్గర మొసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. అయినా స్పందన లేక పోవడంతో దుఃఖంతో అల్లాడిపోతున్నాడన్నారు. ప్రభుత్వం రాజకీయాలకతీతంగా సంక్షేమాన్ని అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం గురించి గ్రామవాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు వివరించడం, ఎవ్వరైనా పెన్షన్,ఇతర లబ్దిదారులుంటే దాదాపు ప్రతి నెల1వ తేదిన అందిస్తున్నారన్నారు.వారిలో రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల అభిమానులున్నారన్నారు.వారికి తెలిసిందల్లా ప్రభుత్వ సంక్షేమాన్ని లబ్దిదారులకు అందించడమన్నారు. ఎవ్వరికైన అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే సదరు లబ్దిదారులకు వాటిని అందించడానికి కృషి చేస్తారన్నారు.జన్మభూమి కమిటీల పేరుతో రాజకీయాలు చేసిన చంద్రబాబు పచ్చ కామెర్లు వాడికి లోకమంతా పచ్చగా కన్పించినట్లు వ్యవహరిస్తున్నాడన్నారు.గ్రామ వాలంటీర్లును రాజకీయ వారసులుగా ప్రకటిస్తూ,తన అనుకూల మాధ్యమాల్లో విషప్రచారం చేస్తున్నాడన్నారు.చంద్రబాబు అమాయకుల ఊసురు ఎందుకు పోసుకుంటావు, వాలంటీర్లులో నీ పార్టీ అభిమానులున్నారు.చూస్కో అన్నారు. తమ పార్టీ వాలంటీర్లును ప్రభుత్వ పనులకే వినియోగిస్తుందన్నారు.చంద్రబాబు పాపం ఇప్పుడు వాలంటీర్లు మీద పడి గగ్గో ్గలు పెడుతున్నారన్నారు.వాలంటీర్లు తప్పు చేస్తే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయవచు ్చనన్నారు.తప్పు చేసిన వారిని ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.పోలవం ప్రాజెక్ట ఆలస్యానికి చంద్రబాబే కీలక కారకుడన్నారు. వాలంటరీ వ్యవస్థపై కుహనా రాజకీయాలు చేయాలనుకుంటే చంద్రబాబు అతిగతి లేకుండా పోతాడన్నారు.



# సిమ్లాలో పాలు అమ్మిన వ్యక్తే ఇప్పుడు హిమాచల్ ముఖ్యమంత్రి!

**సిమ్లా, డిసెంబరు11:** హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈ రోజు ప్రమాణస్వీకారం చేయబోతున్న సుఖ్వందర్ సింగ్ సుఖు నేపథ్యం సాధారణ కుటుంబమే! ఆయన తండ్రి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పనిచేసేవారు. పదిహేడేళ్ల వయసులో సాధారణ కార్యకర్తగా సుఖ్విందర్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుంచి ముఖ్యమంత్రి దాకా ఎదిగిన సుఖ్విందర్ చదువుకునే రోజుల్లో పాలు అమ్మారు. ఛోటా సిమ్లాలో ఓ పాల బూత్‌ను నిర్వహించారు. 1964 మార్చి 27న పుట్టిన సుఖ్వందర్ సింగ్ సుఖు హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ నుంచి ఎంఎ, ఎల్ఎల్‌బి పూర్తిచేశారు. విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐలో చురుకుగా వ్యవహరించారు. సిమ్లా మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండుసార్లు కౌన్సిలర్‌గా కూడా సుఖ్విందర్ సేవలందించారు. అంచెలంచెలుగా ఎదిగారు. తర్వాత యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు. హామీర్‌పూర్‌లోని నాదౌన్ నుంచి 2003లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవలి ఎన్నికల్లో అయిదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008లో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, 2013 నుంచి 2019దాకా హెచ్‌పిసిసి చీఫ్‌గా ఉన్నారు. ప్రస్తుతం పార్టీ ప్రచార కమిటీ చైర్మన్గఆ ఉన్న సుఖ్వందర్‌ను కాంగ్రెస్ అధిష్టానం హిమాచల్ ప్రదేశ్‌కు 15వ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది.



# రెపోరేట్లు పెంచుతున్న బ్యాంకులు

## ఖాతాదారులకు ఇచ్చే రుణాలపై పెరగనున్న వడ్డీరేట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** రెపోరేట్ల పెంపుతో బ్యాంకులు ఖాతాదారులకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లు పెంచుతున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ హెచ్‌డిఎఫ్‌సి, ప్రభుత్వ రంగం బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ రేట్లను పెంచాయి. అయితే తాజాగా మరో ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా ఎంసిఎల్ ఆర్ రేటును 30 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. నవంబర్ నెలలో బిఒబి ఎంసిఎల్‌ఆర్ రేటును పెంచింది. అప్పుడు రేట్ల పెంపు 15 బేసిస్ పాయింట్లుగా ఉంది. ఈ రుణ రేటు పెంపు నిర్ణయం డిసెంబర్ 12 నుంచి అమల్లోకి రానుంది. బ్యాంక్ ఎంసిఎల్‌ఆర్ రేటు పెరగడం వల్ల హౌసింగ్, పర్సనల్ లోన్, వెహికల్ లోన్, ఎంఎస్ఇలోన్స్ వంటివి భారం కానున్నాయి. ఇప్పటికే లోన్ తీసుకున్న వారు రీసెట్ డేట్ నుంచి అధిక వడ్డీ చెల్లించుకోవాల్సి వస్తుంది. దీంతో బ్యాంకులకు కట్టే నెలవారి ఇఎంఐ పెరుగుతుంది. ఇక బిఒబి యేడాది ఎంసిఎల్ఆర్ రేటు 25 బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 8.3 శాతానికి చేరింది. మూడు నెలల ఎంసిఎల్ఆర్ రేటు 7.75 శాతం నుంచి 8.05 శాతానికి చేరింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 7.25 శాతం నుంచి 7.5 శాతానికి ఎగసింది. ఆరునెలల ఎంసిఎల్ఆర్ 7.9 శాతం నుంచి 8.15 శాతానికి పెరిగింది.




# పదేళ్ల తర్వాత మళ్లీ టెస్ట్‌సిరీస్‌లోకి ఉనద్కత్




**న్యూఢిల్లీ:** జయదేవ్ ఉనద్కత్ ఈపేరు చివరిసారిగా 2010లో దక్షిణాఫ్రికాతో టెస్ట్‌మ్యాచ్ ఆడిన సందర్భంగా గుర్తుండిపోతాడు. ఈక్రికెటర్‌కు మళ్లీ ఇన్నాళ్ల తర్వాత లాంగ్ ఫార్మాట్‌లో ఆడే అవకాశం లభించింది. 12 ఏళ్ల క్రితం సెంచూరియన్‌లో ఏకైక టెస్ట్‌మ్యాచ్ ఆడిన జయదేవ్‌ను బంగ్లాదేశ్‌తోటెస్ట్‌సిరీస్ కోసం షమీకి రీప్లేస్‌మెంట్‌గా బిసిసిఐ ఎంపికచేసింది. ఇటీవల ముగిసిన విజయ్ హజారే ట్రోఫీలో సౌరాష్ట్రను గెలిపించిన జయదేవ్ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసృష్టించాడు. వన్డే సిరీస్ ప్రారంబానికి ముందు షమీ గాయపడటంతో టెస్ట్ సిరీస్‌కు సైతం ఆతడు అందుబాటులో లేడు. దీనితో షమీకి బదులుగా లెఫ్ట్ ఆర్మ్ పేసర్ జయదేవ్ ఉనద్కత్‌ను బిసిసిఐ ఎంపికచేసింది. సౌరాష్ట్రకు విజయ్ హజారే ట్రోఫీని అందించిన ఉనద్కత్‌కు సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులో చోటు లభించింది. ఒకవేళ బంగ్లాదేశ్‌తో టెస్టుసిరీస్‌లో జయదేవ్ ఉనద్కత్ బరిలోకి దిగితే రెండు టెస్టులమధ్య సుదీర్ఘ విరామం ఉన్న భారతక్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈరికార్డు పార్థీవ్‌పటేల్‌పేరిట ఉంది. 2008 ఆగస్టులో టెస్ట్‌మ్యాచ్ ఆడిన పార్థీవ్ ఎనిమిదేళ్ల 107 రోజులబ్రేక్ తర్వాత 2016లో ఇంగ్లండ్‌పై మొహాలి వేదికగా టెస్టుమ్యాచ్ ఆడాడు. ఈ మధ్యకాలంలో భారత జట్టు 83 టెస్టులు ఆడింది. భారత్ బంగ్లాదేశ్‌మధ్య తొలి టెస్ట్ ఈనెల 14న ప్రారంభం అవుతుంది. రోహిత్ గాయం కారణంగా దూరం కావడంతో కెఎల్‌రాహుల్‌కెప్టెన్సీలో టీమిండియా బరిలోకి దిగనుంది. రెండో టెస్ట్ ఈనెల 22న ప్రారంభం అవుతుంది. రోహిత్ గాయంకారణంతో బంగ్లాదేశ్ ఏతో జరిగిన రెండుమ్యాచ్‌ల సిరీస్‌లో ఇండియా ఎజట్టుకు నాయకత్వం వహించిన అభిమన్యు ఈశ్వరన్‌ను బ్యాకప్‌గా బంగ్లాదేశ్‌లోనే ఉండాలని మేనేజ్‌మెంట్ సూచించింది. తొలిటెస్టుకు కెఎల్‌రాహుల్‌కెప్టెన్, శుభమన్‌గిల్, అభిమన్యు ఈశ్వరన్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్; రిషబ్‌పంత్, కెఎస్ భరత్ సౌరభ్‌కుమార్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్, మహ్మద్‌సిరాజ్; ఉమేష్‌యాదవ్‌లు ఉంటారనిఅంచనా.

# మెస్సీ దోరణిపై ఫిఫా విచారణ?



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో అసాధారణప్రదర్శనతో తన జట్టునుసెమీఫైనల్‌చేర్చిన అర్జంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ చిక్కుల్లోపడ్డాడు. నెదర్లాండ్స్‌తో క్వార్టర్‌ఫైనల్ విక్టరీ తర్వాత మెస్సీ ఆతని ఆటగాళ్లుచేసిన అతి వివాదంగామారింది. మెస్సీ టీమ్‌ప్రవర్తనకారణంగా క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌లో పూర్తిగా ఘర్షణ వాతావరణం తలపించింది. పెనాల్టీని సద్వినియోగంచేసి అర్జంటీనాను 2:0తో ఆధిక్యంలోకి నలిపిన మెస్సీ నెదర్లాండ్స్ డగౌట్ ముందు ఆగి ఆ జట్టు కోచ్ లూయిస్ వాన్‌గాల్‌ను వెక్కిరించాడు. మ్యాచ్ తర్వాతకూడా ఆతడు గాల్‌తో ఘర్షణకు దిగాడు. మీడియా సమావేశంలో నెదర్లాండ్స్ ఆటగాడిని దూషించాడు. మెస్సీనేకాదు ఆతని సహచరులు కూడా చాలామంది మ్యాచ్‌సందర్భంగా సహనం కోల్పోయారు. 88వ నిమిషంలో లియోనార్డో పరేదెస్ బంతిని నెదర్లాండ్స్ డగౌట్‌లోకి తన్నడంతో ఆజట్టు బెంచ్‌మైదానంలోకి దూసుకొచ్చింది. తర్వాత తోపులాటజరిగింది. మ్యాచ్ రిఫరీ ఆంటోనియో మాత్యూ ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి ఏకంగా 17 ఎల్లోకార్డులుచూపించారు. ఇదిప్రపంచకప్‌లోనే రికార్డు. మెస్సీ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఫిఫాక్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది. ఫిఫా నియమనిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రత్యర్థిజట్టు పట్ల అసభ్యంగాప్రవర్తిస్తూ ఆటగాళ్లను దూషించినకారణంగామెస్సీపై ఓమ్యాచ్ ఆడకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే అర్జంటీనా కెప్టెన్ క్రోయేషియాతోజరిగే కీలక సెమీఫైనల్‌కు దూరం అవుతాడు. మెస్సీదూరం అయితే అర్జంటీనా బలహీనపడుతుంది. క్వార్టర్‌ఫైనల్స్ ఘటనపై ఫిఫా విచారణచేపట్టింది. 12, 16 అధికరణాలకింద ఆటగాళ్లక్రమశిక్షణ నిబంధనలు ఉల్లంఘించారా అనేకోణంలో దర్యాప్తుజరుపుతోంది. ఇక అర్జంటీనా టీమ్‌తీరుపై నెదర్లాండ్స్ ఫిర్యాదుచేసిందని ఫిఫా ఒక ప్రకటనలో తెలిపింది. అయితేమ్యాచ్‌రిఫరీల తీరుపై మెస్సీ ఆగ్రహం వ్యక్తంచేసాడు. తనపై చర్యలవిషయమై మెస్సీ స్పందిస్తూ ఆవిషయం ఫిఫా చూసుకుంటుందని అన్నాడు. విశ్వవిజేతగా నిలవాలని ఆరాటపడుతున్న మెస్సీ ఇప్పటివరకూ ఒక్క కప్‌కూడా గెలవలేదు. ఈ సారి ఆకలనెరవేరాలని తపనపడుతున్నాడు.

# ముగిసిన ఇండియన్ రేసింగ్ లీగ్


### విజేతగా కొచ్చి టీమ్.. రన్నరప్‌గా హైదరాబాద్



**హైదరాబాద్, డిసెంబరు 11,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎన్నో అవాంతరాలు నడుమ ప్రారంభమైన ఇండియన్ రేసింగ్ లీగ్ ప్రశాంతంగా ముగిసింది.. కొచ్చి టీమ్ టైటిల్ విజేతగా నిలిచింది. గట్టిపోటీ ఇచ్చిన హైదరాబాద్ జట్టు రెండోస్థానం దక్కింది. పోటీల్లో దేశంలోని వివిధ నగరాలకు చెందిన రేసర్‌లతో పాటు విదేశీయులుగా పాల్గొనగా417.5 పాయింట్లతో కొచ్చి మొదటిస్థానం. 385పాయింట్లతో హైదరాబాద్ రెండోస్థానంలో నిలిచాయి. 282 పాయింట్లతో గోవా మూడోస్థానం, 279 పాయింట్లతో చెన్నై నాలుగు, 147.5 పాయింట్లతో బెంగళూరు ఐదు, 141 పాయింట్లతో ఢిల్లీటీం ఆరుస్థానాల్లో నిలిచాయి. సాగర్ చుట్టూ మొత్తం 2.7కిలోమీటర్ల ట్రాక్ ఉండగా ..ఏడు ప్రాంతాల్లో ప్రేక్షకుల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేశారు. చివరిరోజు ఆదివారం కావడంతో పోటీలను వీక్షించేందుకు సందర్శకులు తరలివచ్చారు. సినీనటులు రామ్‌చరణ్, నాగచైతన్య తదితరులు రేసింగ్‌ను వీక్షించారు.

# హ్యాపీ మ్యారేజ్‌డే డియర్ విరుష్క!

**ముంబయి:** అంతులేని ప్రయాణంలో ఐదేళ్లకాలం. నువ్వు దొరకడం నిజంగా నా అదృష్టం. నామనసంతా నువ్వే. నీపై నాప్రేమ అజరామరం అంటూ టీమిండియాస్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన భార్య అనుష్కశర్మపై ప్రేమను చాటుకున్నాడు. జీవితంలో తనకు దక్కిన గొప్ప బహుమతిగా అనుష్కను అభివర్ణించాడు. మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ బాలి వుడ్ హీరోయిన్ అనుష్కశర్మ నేడు పెళ్లిరోజు జరుపుకున్నారు. ఈ జంట వివాహ బంధానికి ఐదేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సతీమణికి విషెస్‌చెపుతూ కోహ్లీ ఇన్‌స్టాలో ఇద్దరిఫోటోను పంచుకున్నాడు. విరుష్కజంటకు సోషల్‌మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ స్టార్‌జోడీకి సంబంధించినఫోటోలు పోస్టుచేస్తూ మీజంట ఎప్పటికీ ఇలాగే సంతోషంగా ఉండాలని విషెస్‌చెపుతున్నారు. ఇకఅనుష్కకూడా భర్త కోహ్లీతో ఉన్న ఫోటోలు పంచుకుంటూ తనదైన శైలిలో విషెస్ తెలిపారు. ఇందుకు కోహ్లీ స్పందిస్తూ మైలవ్ అంటూ బదులిచ్చాడు. ఈక్రమంలో విరుష్క జంటపేరు సోషల్‌మీడియాలోట్రెండ్ అవుతోంది. 2013లో ఒక యాడ్‌లో విరాట్‌కోహ్లీ అనుష్కశర్మలు కలిసి నటించారు. ఈక్రమంలో ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆ తర్వాతప్రేమలో పడ్డ విరుష్కజోడీ 2017 డిసెంబరు 11న ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో ఒక్కటయ్యారు. ఈ జంటకు ఒక కుమార్తె ఆమెకు వామిక అని పేరుపెట్టారు. ప్రస్తుతం కోహ్లీ బంగ్లాదేశ్‌టూర్‌లో ఉండగా అనుష్కశర్మ చక్దా ఎక్స్‌ప్రెస్ సినిమాతో బిజీగా ఉంది.



# ఫ్రాన్స్‌కు విక్టరీ అందించిన ఓలివర్ గిరౌడ్!

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో డిఫెండింగ్ ఛాంపియన్‌ఫ్రాన్స్ సెమీఫైనల్‌కు దూసుకువెళ్లింది. క్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ 2:1తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. హాట్‌ఫేవరేట్‌గా దిగిన ఇంగ్లండ్‌ను సెమీస్‌చేరకుండానే మాజీ ఛాంపియన్ ఇంటిదారిపట్టించింది. ఫ్రాన్స్ స్టార్ ఒలివర్ గిరౌడ్ కొట్టి గోల్ ఫ్రాన్స్ విజయానికి కీలకం అయింది. 78వ నిమిషంలో ఆంటోని గ్రిజ్‌మన్ నుంచి క్రాస్ అందుకున్న ఒలివర్ గిరౌడ్ అద్భుతరీతిలో గోల్‌కొట్టి ఫ్రాన్స్ ఆధిక్యాన్ని డబుల్‌చేసాడు. మరో గోల్ ఆరిలియన్ చోవమిని 17వ నిమిషంలో అందించగా ఇంగ్లండ్ తరపున 54వ నిమిషంలో హరికేన్ ఏకైకగోల్‌నమోదుచేసాడు. ఆట ప్రారంభంనుంచి రెండుజట్లు హోరాహోరీ తలపడ్డాయి. 17వ నిమిషంలో ఆంటోని గ్రిజ్‌మెన్ నుంచి పాస్ అందుకున్న ఆరెలియన్ చౌమెనీ అద్భుతంగా గోల్‌కొట్టిఫ్రాన్స్ శిబిరంలో సంతోషం నింపాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ గోల్‌కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. బంతినిపూర్తిగా తమ పట్టులో ఉంచుకున్నా ఫ్రాన్స్ డిఫెన్స్ సమర్థవంతంగా ఆడింది. దాంతో ఫస్టాఫ్ 1:0తో ముగిసింది. సెకండాఫ్‌ప్రారంభం అయిన వెంటనే ఇంగ్లండ్ గోల్‌చేసింది. 54వ నిమిషంలో లభించిన పెనాల్టీని హరికేన్‌గోల్‌గా మార్చాడు. దాంతో స్కోర్లు 1:1సమంగా మారాయి. మరోగోల్‌కోసం రెండుజట్లు పోటాపోటీగా ఆడాడయి. కానీ 78వ నిమిషంలో ఒలిర్‌గోల్‌కొట్టి ఫ్రాన్స్ హీరోగా వచ్చేఆడు. ఆగోల్స్‌తో 2:1 ఆధిక్యంతో ఫ్రాన్స్‌గెలిచింది. 84వ నిమిషం వద్ద ఇంగ్లండ్‌కు మరో పెనాల్టీ అవకాశం వచ్చినా తొలిపెనాల్టీని గోల్‌గా మార్చి, హ్యారీకేన్ రెండో సారి విఫలం అయ్యాడు.



# ఔట్ కాకపోతే మూడోసెంచరీ కూడా చేసేవాణ్ణి: ఇషాన్ కిషన్

**ఢాకా:** బంగ్లాతోజరిగిన మూడో వన్డేలో టీమిండియా యువ ఓపెనర్ ఇషాన్‌కిషన్ చెలరేగిన సంగతి తెలిసిందే. వన్డేక్రికెట్‌చరిత్రలోనే అత్యంత వేగంగా డబుల్‌సెంచరీ బాదాడు. అయితే ఔట్ కాకపోయి ఉంటే తాను కచ్చితంగా ట్రిపుల్‌సెంచరీ నమోదుచేసేవాడినని అన్నాడు. ఈ ఫార్మాట్‌లో తొలి త్రిశతకం చేసే ఛాన్స్‌మిస్ అయినందుకు కాస్త అసంతృప్తింగా ఉందన్నాడు. తన కెరీర్‌లో పదవ వన్డేమ్యాచ్ ఆడిన ఇషాన్ మూడో వన్డేలో అద్భుతంగా రాణించాడు. కేవలం 126 బంతుల్లోనే ద్విశతకం సాధించి ఇప్పటివరకూక్రిస్‌గేల్‌పేరిట ఉన్న రికార్డును తుడిచేసాడు. ఈ మ్యాచ్‌లో 210 పరుగులుచేసిన కిషన్ ఇన్నింగ్స్ 36వ ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. ఇన్నింగ్స్‌బ్రేక్‌మధ్యలోమీడియా ఛానల్‌తోమాట్లాడుతూ ఇంకా 15 ఓవర్లు మిగిలి ఉండగానే ఔట్ అయ్యాను. లేదంటే కచ్చితంగా 300 చేసేవాడినని అన్నాడు. బారత్ తరనపున ద్విశతకం బాదిన నాలుగో బ్యాటర్ ఇషాన్‌కిషన్‌కావడం విశేసం. ఇప్పటివరకూ రోహిత్‌వర్మ మూడుసార్లు డబుల్‌సెంచరీ సాధించగా వీరేంద్రసెహ్వాగ్ సచిన్ తెండూల్కర్ ఈజాబితాలోముందున్నారు. దీనిపై ఇషాన్‌మాట్లాడుతూ అంతటి లెజెండ్స్‌మధ్య నాపేరు గర్వంగా ఉందని బ్యాటింగ్‌చేసేందుకు పిచ్ ఎంతో సహకరించిందని చెప్పాడు.

# వాహనబీమాలో ప్రీమియం కవరేజి వ్యవధి పెంపు

### కేంద్ర రవాణా శాఖ పరిధిలో ప్రతిపాదనలు

**ముంబై, డిసెంబర్ 11:** మోటార్ ఇన్సూరెన్స్ చట్టాల్లో సరికొత్త మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీని ప్రకారం కార్ల యజమానుల




కు ప్రతి సంవత్సరం తమ కారు ఇన్సూరెన్స్ రెన్యూవల్ చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఎందుకంటే ఈ క్రమంలో కొన్ని సార్లు సమయానికి రెన్యూవల్ చేసుకోవడం మరచిపోవడం, యేడాది తర్వాత బీమా చేసుకోవడం మానేయటం చేస్తుంటారు. అయితే ఈ పరిస్థితిని మార్చేందుకు కొత్త ప్లాన్ ముందుకు వచ్చింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఐఆర్‌డిఎఐ వాహనాల ఇన్సూరెన్స్ కవరేజీ వ్యవధిని ఒక సంవత్సరం నుంచి పెంచే ప్రతిపాదనతో ముందుకొచ్చింది. ఈ స్కీమ్ ఆమోదం పొంది, అమల్లోకి వస్తే కార్ల యజమానులు ఒకేసారి మూడేళ్ల కవరేజ్ పాలసీలను, ద్విచక్ర వాహనదారులు ఏకంగా 5 యేళ్ల కవరేజ్ పాలసీలను దీర్ఘకాలం కోసం కొనుక్కోవచ్చు. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా థర్డ్-పార్టీ, సొంత-డ్యామేజ్ కవరేజీ రెండింటినీ కవర్ చేసే దీర్ఘకాలిక మోటారు ఇన్సూరెన్స్ ప్లాన్‌లను ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కార్లకు మూడేళ్ల ఇన్సూరెన్స్ ప్లాన్, ద్విచక్ర వాహనాలకు ఐదేళ్ల ఇన్సూరెన్స్‌ప్లాన్‌తో పాటు మోటార్ థర్డ్ పార్టీ లయబిలిటీ ఇన్సూరెన్స్‌ను ఆఫర్ చేయాలని డ్రాఫ్ట్‌ను ప్రతిపాదించింది. తాజా స్కీమ్స్ ప్రకారం పాలసీ కవరేజ్ మొత్తం కాలానికి ప్రీమియం కొనుగోలు సమయంలో సేకరించబడుతుంది అంటే వాహనదారులు ఈ స్కీమ్ కింద ప్రతి యేటా పాలసీ సొమ్మును చెల్లించ నక్కర్లేదు. పాలసీ కొనుగోలు సమయంలోనే సదరు కాలానికి పూర్తిగా చెల్లించాల్సిన మొత్తాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు వసూలు చేస్తాయి. దీనివల్ల ప్రతియేటా రెన్యూవల్ టెన్షన్ తగ్గడంతో పాటు పాలసీ చెల్లింపు మొత్తం కూడా తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రీమీయం లెక్కింపు, క్లెయిమ్ చెల్లింపులకు సంబంధించిన పూర్తి వివరాలను, ఫార్ములాలను ఐఆర్‌డిఎఐ తన ముసాయిదాలో ముందుగానే పేర్కొన్నట్లు సమాచారం. అయితే స్కీమ్‌పై డిసెంబర్ 22లోపు తమ అభిప్రాయాలను తెలియచేయాలని అన్ని పబ్లిక్ ఇన్సూరెన్స్‌లతో సహా వాటాదారులను ఐఆర్‌డిఎఐ ఆదేశించింది. వారి సూచనలను పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్లేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ యోచిస్తోంది.

# 99% క్షీణించిన ఆర్‌కామ్ షేర్లు!

**ముంబై, డిసెంబరు 11:** భారత టెలికం రంగంలో ఒకప్పుడు రిలయన్స్ కమ్యూనికేషన్స్ కంపెనీ సంచలనాలను సృష్టించింది. ఖరీదైన టెలికంసేవలను ప్రజలకు అందుబాటు ధరల్లోకి తెచ్చిన తొలి స్వదేశీ కంపెనీగా చరిత్రలో నిలిచిపోయింది. కానీ కంపెనీకి గడ్డుకాలం మొదలుకావడంతో ఇదంతా మాయమైపోయింది. 2008 జనవరిలో ఆర్‌కాం ఒక్కో షేర్ ధర రూ.820 వద్ద ఉంది. కానీ ఇప్పుడు స్టాక్ మార్కెట్లో దీని ధర రూ.2.10కి పడిపోవడం ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. స్టాక్ ధర దాదాపుగా 99శాతం క్షీణించడం ఇన్వెస్టర్లను పేదవారిగా మార్చేసింది. కంపెనీ షేర్లు దీర్ఘకాలంలో హోల్డ్ చేసిన వారు భారీ సంపద క్షీణతను చూడాల్సి వచ్చింది. 2006లో కంపెనీలో ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో రూ.లక్ష విలువైనవాటాలను కొనుగోలు చేస్తే, ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పెట్టుబడి విలువ రూ.700కి పడిపోయింది. ఇది నిజంగా చాలా దారుణం అని చెప్పుకోవాలి. అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ కంపెనీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాలా ప్రక్రియ కొనసాగుతోంది. భారత టెలికం రంగంలోని దిగ్గజాల జాబితాలో కంపెనీ కూడా ఒకటి. అయితే టెలికం రంగంలో భారీ టారిఫ్ యుద్ధం ప్రారంభమైన తర్వాత, ఆర్‌కాం భారీ నష్టాలను చవిచూడడం ప్రారంభించింది. ఈ పోటీని తన అన్న ముఖేష్ అంబానీ స్వయంగా జియోని ప్రవేశపెట్టి ప్రారంభించారు. జియో ఉచితకాల్స్, చౌక డేటా దాదాపు ఆర్‌కామ్‌ను నాశనం చేసి, భారీ అప్పుల ఊబిలో కూరుకు పోయి కోలుకోలేని స్థితికి కారణమైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ లిమిటెడ్ విక్రయ ప్రక్రియలోని ఈ-వేలం నిర్వహణకు సంబంధించిన నియమాలు, విధానాలను రుణదాతలు ఖరారు చేశారు. ఈ నెల 19న ప్రారంభమవుతున్న ఈప్రక్రియలో వేలం బేస్ ప్రైస్ రూ.5,300 కోట్లుగా నిర్ణయించడం జరిగింది. అయితే ఈ కంపెనీని సొంతం చేసుకుందుకు ఇప్పటికే చాలా దేశీయ దిగ్గజాలు ఆసక్తి చూపుతూ ముందంజలో నిలిచాయి.



# నర్మదా జెలటైన్స్ 1000% డివిడెండ్




**ముంబై, డిసెంబరు 11:** నర్మదా జెలటైన్స్ తాజాగా కంపెనీ బోర్డు తన ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుపై రూ.100 స్పెషల్ డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రకటన చేసిన తర్వాత గత వారం రోజులుగా స్టాక్ పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో షేర్లు 80శాతం పెరిగింది. గత 5 ట్రేడింగ్ సెషన్లలో నర్మదా జిలాటిన్స్ షేర్లు అప్పర్ సర్క్యూట్ తాకుతూ దాదాపుగా 53 శాతం పెరిగింది. నర్మదా జెలటైన్స్ షేర్లు గత 7 ట్రేడింగ్ సెషన్లలో పెరగడం ఇన్వెస్టర్లకు మంచి రాబడులను తెచ్చిపెట్టింది. డివిడెండ్ ప్రకటన తర్వాత ఈ షేర్లు జోరందుకున్నాయి. కంపెనీ ఇటీవల జరిగిన బోర్డ్ సమావేశంలో ఒక్కో షేరుపై 1000శాతం డివిడెండ్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రత్యేక మధ్యంతర డివిడెండ్ పొందటానికి కంపెనీ డిసెంబర్ 19ని రికార్డు తేదీగా నిర్ణయించింది. ఈ సవరణకు ముందు రికార్డు తేదీ డిసెంబర్ 15గా ఉంది. డివిడెండ్ డిక్లరేషన్ తేదీ నుంచి 30 రోజుల్లోపు కంపెనీ దాదాపు చెల్లిస్తుంది. ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ నుంచి డివిడెండ్ ఆదాయాన్ని పొందాలంటే కంపెనీ ప్రకటించిన రికార్డు తేదీ నాటికి వారి డీమాట్ ఖాతాలో షేర్లను కలిగి ఉండాలి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.46.38 కోట్లుగా నమోదైంది. ఈ క్రమంలో నికర లాభం రూ.2.84 కోట్లుగా ఉంది. ఇవి అంతకు ముందు త్రైమాసికం కంటే ఎక్కువ




కాగా ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ.257 కోట్లుగా ఉంది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ 1961లో స్థాపించబడింది.

# గ్లోబల్ మార్కెట్‌లో 3.64 లక్షల కొత్త కొలువులు!

**ముంబై, డిసెంబరు 11:** గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్స్ (జిసిసిఎస్)రానున్న 12 నెలల్లో దాదాపు 3.64 లక్షల మంది ఉద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు ఎన్ఎల్‌బి సర్వీసెస్ ఇండియా క్యాప్టివేటింగ్ నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం జిసిసి సెక్టార్ 35.9 బిలియన్ డాలర్ల వద్ద కొనసాగుతోంది. 2026 నాటికి 60 నుంచి 85 బిలియన్ డాలర్లకు వృద్ధి సాధించాలనే లక్ష్యంతో తమ కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను పెంచుకునే యోచనలో ఉంది. కీలక గ్లోబల్ మార్కెట్‌లలో సర్వీస్ డిమాండ్ 34శాతం పెరగడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. సబ్‌సెక్టార్ పరంగా ఐటి సాఫ్ట్‌వేర్ అండ్ కన్సల్టింగ్ 33శాతం, బిఎఫ్ఎస్ఐ 21శాతం, ఇంటర్నెట్ అండ్ టెలికం 16శాతం ఉద్యోగాలు పెరగనున్నాయి. దేశంలో కొత్త ఉద్యోగాలు సృష్టించే నగరాల్లో బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. గ్లోబల్ జిసిసిల కార్యకలాపాల్లో భారత్ దాదాపు 45 శాతం వాటా కలిగి ఉంది. భవిష్యత్‌లో ఈ వాటా మరింత పెరగొచ్చని ఎన్ఎల్‌బి సర్వీసెస్ సిఇఒ సచిన్ అలుగ్ తెలిపారు.



ఈ రంగం నుంచి 2023లో 10.8 శాతం వృద్ధి నమోదు చేస్తుందన్నారు. ఈ క్రమంలో భారత్‌లో ట్యాలెంట్ ఉన్న వ్యక్తులకు డిమాండ్ పెరుగుతుందని అలుగ్ చెప్పారు. అపాక్ రిక్రూట్‌మెంట్ అండ్ బిజినెస్ లీడర్, ఎన్ఎల్‌బి సర్వీసెస్ సర్వే ప్రకారం, ప్రస్తుతం అభివృద్ధి బాటలో దూసుకుపోతున్న జిసిసి కంపెనీల్లో డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, డేటా ఇంజినీరింగ్, స్టాటిస్టికల్ అనాలిసిస్, మెషిన్ లెర్నింగ్ నైపుణ్యాలకు అత్యధిక డిమాండ్ ఉంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, పుణెలకు చెందిన దాదాపు 211 జిసిసి కంపెనీల్లో సర్వే చేసి ఈ విషయాన్ని వెల్లడించారు. సర్వే చేసిన కంపెనీల్లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్(బిఎఫ్ఎస్ఐ), హెల్త్ కేర్ అండ్ ఫార్మాక్యూటికల్, ఇంటర్‌నెట్ అండ్ టెలికమ్, ఐటి సాఫ్ట్‌వేర్ అండ్ కన్సల్టెంగ్, మానుఫ్యాక్చరింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, రిటైల్ రంగాలకు చెందిన కంపెనీలున్నాయి.

# షార్ట్ వీడియో రంగంలోకి అంబానీ

### 'జియోప్లాట్‌ఫామ్' పేరు ఖరారు

**ముంబై, డిసెంబర్ 11:** చైనీస్ పాపులర్ యాప్ టిక్ టాక్‌ను భారత ప్రభుత్వం బ్యాన్ చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా అనేక దేశీయ సంస్థలు అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు ముందుకొచ్చాయకి. అయితే భారత సంపన్నుడు ముఖేష్ అంబానీ ఈ రంగంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగానే దేశంలో షార్ట్ వీడియో సెగ్మెంట్‌లో కొత్త సేవను ప్రారంభించనున్నట్లు జియో ప్లాట్‌ఫారమ్‌లు కొన్ని నెలల క్రితం ప్రకటించింది. జియో వీడియో క్రియేటర్ల కోసం ప్లాట్‌ఫామ్ పేరుతో సరికొత్త షార్ట్ వీడియో యాప్‌ను మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఇది మార్కెట్లో ఇప్పటికే ఉన్న ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లతో పాటు మరిన్ని కంపెనీలకు పోటీదారుగా నిలువనుంది. రిలయన్స్ జియో ఆరంభం నుంచి ప్రస్థానాన్ని గమనిస్తే కంపెనీ మార్కెట్లోని ఇతర కంపెనీలను తన సేవల ద్వారా ఎలా కనుమరుగయ్యేలా చేసిందో మనందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యాపారంలో కూడా అదే ఫార్ములాలను వినియోగించి వాటిని వెనక్కి నెడుతుందా అనే విషయం వేచి చూడాల్సిందేనిన మార్కెట్ వర్గాలు అంటున్నాయి. ప్లాట్‌ఫామ్ పేరుతో అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో జనవరి 2023లో సేవలను ప్రారంభించనుంది. దీనిని ప్రారంభించేందుకు కంపెనీ ఇప్పటికే ప్రముఖ గాయకులు, సంగీతకారులు, నటులు, హాస్యనటులు, డాన్సర్స్‌తో పాటు ఫ్యాషన్ డిజైనర్లను దాటి ప్లాట్‌ఫారమ్‌కు కనెక్ట్ చేసేందుకు అవసరమైన ఒప్పందాలను కుదుర్చుకుంది.

# అమెరికాను వెంటాడుతున్న మాంద్యం రిస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 11:** ఆర్థిక మాంద్యం భయం సామాన్యులనే కాదు సంపన్నులను కూడా వెంటాడుతోంది. అప్పుడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా దీనిపై తన భయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించడం వ్యాపారవర్గాల్లో నెలకొన్న భయాలకు అద్దంపడుతోంది. మాంద్యం ఇప్పటికే అమెరికా, యూరప్‌తో పాటు మరికొన్ని దేశాలను ఆవరించింది. దీంతో అమెరికా దిగ్గజ కంపెనీల్లో ఆర్థిక కల్లోలం తారా స్థాయిలకు చేరుకోవడంతో చాలా కంపెనీ ఉద్యోగులను పీకేస్తూ వారి వ్యాపార ప్రణాళికలను మార్చుకుంటున్నాయి. అలా చాలా కంపెనీలు కొన్ని వ్యాపారాలను ఇప్పటికే మూసివేశాయి. అయితే ఇవి మరింత తీవ్రతరం అవుతాయా అనే అనుమానాలు చాలా మందిని ఆందోళనలకు గురిచేస్తున్నాయి. అమెరికాలో టోకు ద్రవ్యోల్బణంపై తాజా గణాంకాలు వెలువడ్డాయి. వీటి ప్రకారం గత నవంబర్‌లో టోకు ద్రవ్యోల్బణం 7.4శాతానికి తగ్గింది. టోకు ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా ఐదో నెల కావడం కొంత ఊరటను ఇచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. కానీ ఇప్పుడు సమస్య అమెరికన్ సెంట్రల్ బ్యాంకు రానున్న వారంలో ఏం నిర్ణయం తీసుకుంటుంది అన్నదే. దీనిపై ఇన్వెస్టర్ల నుంచి అమెరికన్ వ్యాపారవేత్తలు,




సామాన్యులు, నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఈ యేడాది మార్చిలో అమెరికాలో టోకు ద్రవ్యోల్బణం గరిష్టంగా 11.7 శాతానికి చేరుకుంది. కానీ ఆ తర్వాత ఫెడ్ గట్టి చర్యల వల్ల క్రమంగా 5 నెలలుగా ఇది తగ్గుతూ వచ్చింది. అయితే ఈ సమయంలో వడ్డీరేట్లను తగ్గిస్తే మళ్లీ ద్రవ్యోల్బణం అదుపు తప్పవచ్చని కొందరు భావిస్తున్నారు. అందుకే ఈ సమావేశంలో కూడా ఫెడ్ ద్రవ్యోల్బణ నియంత్రణ చర్యల్లో భాగంగా వడ్డీరేట్ల పెంపుకు మొగ్గు చూపుతుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇటు భారత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రేట్లను పెంచినప్పటికీ, ఆ వేగాన్ని నెమ్మదించచేసింది. ఫెడ్ కూడా ఇదే ఫార్ములాను ఫాలో అయ్యే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో నెలవారీ ప్రాతిపదికన అమెరికా నిర్మాత ధర సూచిక అక్టోబర్‌తో పోలిస్తే నవంబర్‌లో 0.3శాతం పెరిగింది. ఈ సూచి పెరగడం ఇది వరుసగా మూడో నెల కొనసాగింది. ఈ సూచిక వినియోగదారులకు చేరే ముందు ఉత్పత్తి ధర గురించి చెబుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14